
ఆంధ్రసచిత్రవార

పత్రిక



29-1-65


30 పైసలు



చార్ మినార్ —సి. వి. ఎస్. శర్మ

24 జనవరి
వెుదలు
ఆంధ్రపత్రిక
దినపత్రిక
విజయవాడనుంచి
కూడా
వెలువడుతుంది

ఆధునిక క్రొత్త టూత్ పేస్టు




హెక్సాక్లోరోఫిన్ చేర్చినది

దంతాల ఆరోగ్యాన్ని ఎల్లప్పుడూ కాపాడుటకు అవసరమైనది ఎపిక్. హెక్సాక్లోరోఫిన్ కలసిన ఎపిక్ టూత్ పేస్టు యొక్క నురుగ బక్టీరియా క్రిములను నాశనముచేసి పళ్లను తెల్లగా శుభ్రపరుచును. రోజంతా నోరు సువాసనగాను చల్లగాను వుంచుటకు ఎపిక్ టూత్ పేస్టు ఉపయోగించండి.

తెల్లని
ఎపిక్ టూత్ పేస్టు
పళ్లను తెల్లపర్చి
నోటి దుర్వాసన
పోగొట్టును

ఓరియంట్ ఫార్మ ప్రైవేటు లిమిటెడ్, మద్రాసు 43

ajanta OP.E/64-2-A-TG



వెండితెర నవల వెల 1 రూపాయి. ప్రతులకు-ప్రజారంజని, బెంగుళూరు-25.



ఉత్తమ చికిత్స

ఏకారణముల చేతనైనా దాంపత్య సౌఖ్యం అనుభవించ లేని వారు వెంటనే 15 పైసల స్టాంపుతో మమ్మలను సంప్రదించండి :

డా. ఎ. పూర్ణచంద్రరావు,
N.D.F.N.F-U. (Ceylon R.A M.P.
సెక్సు స్పెషలిస్టు,
పూర్ణాపిక్చర్సువద్ద, గాంధినగరం, విజయవాడ3

సలహా

కోల్పోయిన ఆనందం, బలం, శక్తిని తిరిగి యిచ్చేందుకు ఆహ్లాదకరమైనది. నరాల బలంకు పైపూతకు వాడే తైలం. 1 సీసా రు 11-50 స్పెషల్ రకం అర్జంటు గుణంకు రు 27/- ఎడ్వాన్సు పంపుతూ జవాబుకు కవరు పంపాలి.

డాక్టర్ రత్నం సన్స్,
Sex Specialists (Estd 1904)
అజంపురామార్కెట్‌వద్ద, మలక్‌పేట బిల్డింగ్స్
హైద్రాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

అతిమూత్ర రోగులందరికి ఉచిత సలహా

మూత్రము ద్వారా చక్కెర వెలువడుట "మెల్లిటస్" అతిమూత్రవ్యాధి. (Diabetes Mellitus) చక్కెరలేకుండ తరచుగా మూత్ర విసర్జన జరుగుట "ఇన్‌సిపిడస్" అతిమూత్రవ్యాధి (Diabetes Insipidus) అన బడును. అమిత ఆకలి, దాహము, శరీర మంతా పోట్లు, బరువు తగ్గిపోవుట ఈ వ్యాధి యొక్క ముఖ్య చిహ్నములు. ఇవిగాక, చర్మవ్యాధులు. దురద. మూత్రకోశము, కాలేయము బలహీనమగుట మున్నగునవి కూడ పొడమావచ్చును. వీటికి వెంటనే తగుచర్య తీసికొనకున్నచో దృష్టిమాంద్యము. నిద్రలేమి, కీళ్లవాతము, మానసిక శారీరక శ్రమలయందు అయిష్టత మున్నగువాటికి దారి తీయ వచ్చును. ఇటువంటి లక్షణములతో బాధపడుచున్న రోగులు. ఇన్‌జెక్షన్లు, కఠిన పత్యములు, ఉపవాసము లు లేకుండ తమ వ్యాధిని నివారణ చేసుకొనుటకు తగిన ఉచిత వైద్యసలహా కొరకు మాకు వ్రాయవచ్చును. మించిపోకముందే మాకు వ్రాయండి.

VENUS LABORATORIES (A. M.)
P. O. Box No. 587 Calcutta-1.

పాదాలలో ఆనెలు

పాదాలలో ఆనెలు, కండలుపెరిగి, వ్రేళ్లుపొతుకుపోయి పాదములు నేలపై బెట్టలేక రాళ్లుతగిలిన త్రుళ్లిపడు వారు పైపూతగావాడిన వ్రేళ్లతోసహామాయంచేయ గలసంజీవి. వెల పోస్టుఖర్చులతో రు.5-50న.పై.

కోకోకశము చిత్రపటములు గలది.	రు. 1-50
దాంపత్య రహస్యములు ...	రు. 3-00
తెలుగు హిందీ స్వయంశిక్ష	రు. 4-50
తెలుగు-ఆంగ్ల భాషాబోధిని	రు. 5-00

పోస్టు ఖర్చులు ప్రత్యేకము.

ప్రభ అండ్ కో.
3, మలయ పెరుమాళ్ వీధి, మద్రాసు-1.

ఉచితము ! ఉచితము !!

తెల్లమచ్చలు

మా ప్రఖ్యాతివహించిన 'డాగ్‌సాఫా' ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగ పోగొట్టుటలో 1925 సం॥ నుండి ప్రఖ్యాతి వహించి యున్నది. మూడురోజులు వాడినంతనే మచ్చలు తెలుపుదనం అంతరించి కొన్ని రోజుల్లోనే పూర్తిగా బాగుచేయు శక్తిగలదు ఉచితంగ ఒక పాకెట్ మందుఇవ్వబడును వెకలుచూచి మోసపోకండి.

Ashoka Treatment Centre,
P. O. Katri Sarai (Gaya)



ఉత్తరాలు

ఎవరెవరు

ఈ శీర్షిక మాకు చాలా నచ్చింది. దీనిలో నటులు, నటీమణులు, దర్శకులు, సంగీత దర్శకులు, ఛాయాగ్రాహకులు మొదలగువారి పరిచయము చాలా బాగుంది. అట్లే గాయని, గాయకులు, (ప్లేబ్యాక్—సింగర్స్) ను కూడా పరిచయము చేసి ఉంటె బాగుండేది. ఇప్పటికైనా పత్రికలో వారిని పరిచయము చేస్తారని ఆశిస్తున్నాను.

ఉమ, (బళ్ళారి)

సంక్రాంతి సంచిక

సంక్రాంతి సంచికలో ప్రచురించిన కొత్త శీర్షిక "వెల్లువెత్తినా మార్పులు తప్పవు— గణపతి" ఎన్నో ఎంతో ఆకర్షించింది. ఇంకా ఇటువంటి శీర్షికలు ప్రవేశపెట్టగలరని తలచెదను. శర్వాణిగారి "అపస్వరం" సీరియల్ బాగా ఉంది. ముఖ్యంగా పసుపులేటి రమణారావుగారి "ఎవిమానసులు" కధ సంతోష పరచింది. రచయితకు నా అభినందనలు.

కె. జనార్దన (మాల్యాద్రిగిరి)

* * *

సంక్రాంతి సంచిక శోభాయమానంగానే ఉంది కాని చిత్రలహరిలోని "ఎవరెవరు?" జాబితాలో ప్రఖ్యాత దర్శకుడు శ్రీ ప్రత్యగాత్మను చేర్పక పోవటం ఆశ్చర్యంగా లేదూ ?

వై. శ్రీనివాస్ (అనంతపురం)

సినిమా నటి పరిచయం

దక్షిణాది ప్రాంతాలలో పేరు ప్రఖ్యాతులు గడించిన ప్రముఖ సినీరాణి, ప్రజల హృదయాలలో ముఖ్య స్థానాన్ని సంపాదించిన కుసుమకోమలి. చిన్న చుక్కలాగ, సినీ జగతిలో చేరి అచిరకాలంలోనే చంద్ర కాంతితో మెరిసిపోయే దివ్యజ్యోతి. నా అభిమాన నటి అయిన బి. సరోజాదేవి ఇంటర్వ్యూ మా ఆంధ్ర మిత్ర వార పత్రికలో చదివి ఎంతో ఆనందించాను. రవగుల్లా తిన్నట్లుగా ఉన్నదంటే నమ్మాలి. మరి, ఆమె సవినీత హృదయాన్ని గుర్తించి అభినందించాను. మీరు మా పాఠకులకు ఈ గులాబీని పరిచయం చేసినందుకు మీకు ఒక "షేక్‌హ్యాండ్" యిచ్చేస్తున్నాను. తీసుకుంటారా ? ఒక్క విషయం! మీరు ఆ సరోజాతో కలిసి కొన్ని మాటలు చెప్పాలి. అది, సరోజ పెళ్లి చేసుకోక ముందుగా, నాకు ఆహ్వానం పంపుతే వచ్చి పెళ్లి ముచ్చట చూడాలని ఉందని. ప్రశంసార్హనీయం చూపిన ఆదూరి వీలా గుంట్ వ్రాస్తానని మరియు బి. సరోజా చిరకాలం కూడ చక్కగా చందమామలాగునే ఉండిపోవాలని యింత ముచ్చటగొలిపే ఇంటర్వ్యూని శ్రద్ధతో మాకు అందించేసందుకు సంక్రాంతి కానుకగా నా సహోదాను సలాములు.

పిహెచ జయచిదామోదరి (అర్సపూర్)

కథ

"చిక్కు సమస్యలు" కథ నన్ను చాలా ఆకర్షించింది. రచయిత శ్రీ కె. ఎల్. కాంతారావుగారికి నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 29—1—'65
క్రోధినామ సం॥ పౌష్య మాస బ॥ ద్వాదశి
సంపుటము : 57 సంచిక . 22
స్థాపితము:
1908
*
ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్
*
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*

ఒక సంవత్సరం చందా వివరాలు

ఇండియా రూ. 15.60. ఇతర దేశాలు ఓడమీద (Sea Mail) రూ. 28.60. విమానం ద్వారా (Air Mail) బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు రూ. 120.00. అమెరికా రూ. 176.80. ఆస్ట్రేలియా రూ. 148.20.

విడిప్రతి	30 పై.
సంవత్సర చందా	15.60 పై.
6 మాసాల చందా	7.80 పై.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1



'గోల్డ్‌కంట్రోల్'ను సాకుగా చెప్పక్కర్లేదు. నా దగ్గరున్న పెళ్ళినాటి బంగారం అంతా కరిగించి పెట్టించానంటే మనకు చాలా మంచిది, బజారుకి వెళ్ళకుండానే ఎంతో బంగారం సంపాదించుకున్నట్టవుతుంది.

మనలో మాట

15-1-'65 తర్వాత మా కార్యాలయానికి అందిన కథల విషయంలో కొత్తపద్ధతి అవలంబించతలచామని పోయినవారమే వ్రాశాము. కథ ప్రచురణకి స్వీకరించబడినదీ లేనిదీ ఒక కార్డు ద్వారా తెలుపుతాము. స్వీకరించబడని కథల వ్రాతప్రతులు తిప్పిపంపడం విషయంలో మాత్రం పాత నిబంధనలు ఉంటాయి! అంటే, తగినన్ని తపాలాబిళ్ళలు, లేక అవి అతికించిన చిరునామా కల కవరు జతపరచిన వ్రాతప్రతులే తిప్పిపంపడం జరుగుతుంది. ఏ సందర్భంలోనూ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. వ్రాతప్రతులు తిప్పిపంపటానికి అన్నివిధాలా ప్రయత్నిస్తాము కాని ఆ విషయమై ఎటువంటి బాధ్యతనీ స్వీకరించలేము...

* * *

"వేల్పులకైనా మార్పులు తప్పవు" శీర్షికలో శ్రీ మహేష్ శివుడిమీద వ్రాసిన వ్యాసాన్ని మూడు భాగాలుగా విభజించవలసివచ్చింది. ఇది మతసంబంధమయిన శీర్షిక కాబట్టి ఇందులో ఎటువంటి ప్రచారానికీ అవకాశం ఇచ్చే ఉద్దేశం మాకు లేదని తిరిగి చెబుతున్నాము...

* * *

'క్లియోపాత్రా' చిత్రనిర్మాణం సాఫీగా జరగకపోవటంతో, అప్పుడు ఎలిజబెత్ టేలర్ సంసారం కూడా సరిగ్గా నడవకపోవటంతో సినిమా వార్తలను అధికంగా ఇచ్చే పత్రికలలో మిస్ టేలర్‌ని గురించి చాలా వార్తలు వెలువడ్డాయి; అందుకనే కాబోలు, బ్రిటిష్ పత్రిక, 'గార్డియన్'లో "మార్లిన్ మన్రో అమెరికాకి నేషనల్ సెక్స్ సింబల్ అయితే ఎలిజబెత్ టేలర్ నేషనల్ జోక్ అనా"లని విమర్శించాడు ఒక విలేఖరి...

విషయానుక్రమణిక

ముఖచిత్రం: 'క్లియోపాత్రా'లో ఎలిజబెత్ టేలర్


పేదవారి మీంద దయ చూపండి
రాష్ట్రానికి కేంద్రం సాయం కావాలి
ఫలితం వేచి చూడాలి.
కాంగ్రెసుచరిత్రలో మరొక మలుపు
భువనేశ్వర్
దుర్గాపూర్
కాంగ్రెసు
అణుబాంబుల ఆవశ్యకత
అదనుకోసం ...?
కేరళ ఎన్నికలు



దుర్గాపూర్‌లో కాంగ్రెసు పెద్దతలలన్నీ మళ్లీ కలిశాయి. కాని, ఆ పెద్దల అభిప్రాయాలన్నీ కలిశాయో లేదో! ఈ చిత్రంలో కామరాజ్, లాల్‌బహదూర్ శాస్త్రి, ప్రభృతులను చూడవచ్చును.

న్యూఢిల్లీనుంచి 'శ్రీకృష్ణ' సమీక్ష

దుర్గాపూర్ నేర్పిన గుణపాఠం...!

ఈ వారం విశేషం దుర్గాపూర్ కాంగ్రెసు సమావేశమే. గాంధీ నిర్మించిన, పండిట్ నెహ్రూ పెంపొందించిన ఈ మహాసంస్థ చెడిపోవడం చూసి ఆ నాయకుల ఆత్మలు సంతోషిస్తున్నాయా?

జగ్జీవనరాం వ్యతిరేక చర్యలు

[illegible] 1946 [illegible] 1964 [illegible]

కాలం ఈయనకి [illegible] శాస్త్రి [illegible] ప్రభుత్వం [illegible] ప్రోత్సహించిందని శ్రీ జగజీవన్‌రాం ఆరోపిస్తున్నారు. దేశంలో అరాజకం ఏర్పడటానికి కారణం ప్రభుత్వం [illegible] కారణంట. తాము కాబినెట్‌లో ఉంటే [illegible] ఉంటుందనుకోండి .....

దుర్గాపూర్ సమావేశంలో [illegible] శ్రీ శాస్త్రికి [illegible] ఉండాలి. [illegible] కాంగ్రెసుకు [illegible] ఉండాలి.

[illegible] 18 సంవత్సరాలుగా.

శ్రీ జగజీవన్‌రాం [illegible] కాంగ్రెసు [illegible] ఉన్నారే? దేశంలో [illegible] ఇంకా ఎక్కువ [illegible] శ్రీ జగజీవన్‌రాం [illegible] ఇది [illegible] ప్రభుత్వం [illegible] కదా!

ప్రణాళికా స్వరూపంపై తర్జనభర్జనలు

[illegible] శ్రీ కామరాజ్ [illegible] శ్రీ వియోగి [illegible]

రానున్న ఎన్నికలు: కామరాజ్ ముందుచూపు

భారతదేశం [illegible] దానితోనే అంటే మూడవ ప్రణాళికతోనే, ప్రారంభం అయింది. అందుచే, "ఇంకా పెద్ద ప్రణాళిక, ఇంకనుంచి ప్రణాళిక" అనే పాట ప్రారంభించారు.

1962 లో [illegible] ప్రణాళికను తగ్గించమని కొందరు సలహా ఇచ్చారు. శ్రీయుతులు మెహతా, నందాలు ఈ సలహాని తోసివేశారు. ఈ సంగతిని శ్రీ కృష్ణమాచారి కాని, శ్రీ జగజీవన్‌రాం కాని చెప్పరు. అప్పుడు శ్రీ నందాయే కదా ప్లానింగ్ కమిషన్‌కి ఉపాధ్యక్షులు? మూడవ ప్రణాళిక [illegible] వారికి తెలియదా?

అర్థికశాస్త్రం తెలియని మాజీ అర్థికమంత్రి

శ్రీ మొరార్జీ దేశాయ్‌కి అర్థశాస్త్రం గురించి ఏమీ తెలియదు. శ్రీ నందా చెప్పినదానికి వెంటనే మూడవ ప్రణాళిక ఎలా ఉండాలో వివరిస్తూ అందరు మంత్రులకూ ఒక్కొక్క 'సర్క్యులర్'ను పంపాడు. ఉత్పత్తి 7 శాతం ఉంటే తప్ప అది తక్కువ అయిపోతాయనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. 1971 కి ఇండియా ఉత్పత్తి సంఖ్యలు తయారు చేశాడు.

ఇంతలో ప్రతి మంత్రి 1971 లో భారత దేశంలో వివిధ వస్తువుల 'అవసరాలు' అంచనా వేసేందుకని కొన్ని సంఘాలను నియమించారు. (పోషణ, బియ్యం, [illegible] వస్తువులు) ఈ సంఘాలు విడివిడిగా [illegible], వాని వాని అంచనాలు [illegible] అంచనాలను మించిపోయాయి.

ఇదిలా ఉండగా. మూడవ ప్రణాళికలోనే గాడి తప్పటం జరిగింది. [illegible] ఇంకా పెద్ద ప్రణాళికలు [illegible] ఆయనకే అంటగడతారు. ఇంకా [illegible] ప్రణాళికా సంఘం [illegible] చేసింది......ఎన్నికల [illegible] శ్రీ కామరాజు పండిత నెహ్రూ [illegible]? శ్రీ [illegible] ఎన్నికలలోనుంచుంటే [illegible] కూడా [illegible] అందుకనే శ్రీ కామరాజు [illegible] అంత [illegible] దొరకటం అన్నిటికన్నా ముఖ్యం అన్న సంగతి మిగతా నాయకులకి సురక్షిత [illegible].

శ్రీ శాస్త్రి ఈ అవకాశం [illegible] తన సాంప్రదాయ [illegible] అవకాశం [illegible]?

[illegible] ప్రణాళికలో [illegible] నిర్ణయించారు. శ్రీ [illegible] ఈ మంత్రులని [illegible]



శ్రీమతి విజయలక్ష్మీ పండిట్, శ్రీమతి ఇందిరాగాంధీ—దుర్గాపూర్ కాంగ్రెసు సభలో.

[illegible] శ్రీ నెహ్రూ కూడా అంతే. [illegible] ప్రజలు [illegible] ఇదే కారణం అనుకున్నారు. [illegible] ప్రజలు [illegible] అందుకనే శ్రీ మొరార్జీ ప్రతిపాదన అప్పటికి ఆమోదించారు. అప్పటినుంచి [illegible] ధరలు [illegible] చేస్తున్నాయి. ధరలు పెరిగిపోతున్నాయి.


మూడవ ప్రణాళిక సంగతి [illegible]. ఇది పండిత నెహ్రూ గారి అధ్యక్షత క్రింద నిర్ణ[illegible]. ఈయన [illegible] ప్లానింగ్ కమిషన్ అధ్యక్షుడి (ప్రధాన మంత్రి) [illegible] సంపాదించుకుని [illegible].

ప్రణాళికను 'పెంచాలని' [illegible] ఉన్నాయి. అప్పటికే కేంద్ర [illegible] ఉంది! అని [illegible] శ్రీ కృష్ణమాచారి (టి. టి. కె.) మూడవ ప్రణాళికను 21—22000 కోట్ల రూపాయలతో అనుకున్నారు. అప్పటికే [illegible] 500 కోట్ల రూపాయల [illegible] అవసరం. [illegible] శ్రీ [illegible] కేంద్ర ఆర్థిక మంత్రి [illegible] కేవలం కేంద్ర ప్రభుత్వ [illegible]. [illegible] ప్రణాళికలకే [illegible].

రానున్న ఎన్నికలకు నాంది ప్రస్తావనలు

శ్రీ కామరాజు [illegible] ఎన్నికల [illegible] అయ్యింది. [illegible] ప్రస్తుత దేశం శ్రీ [illegible] ఉంది. [illegible] [illegible].

మంత్రివర్గాన్ని పునర్నిర్మించి లేదు. ఏ విషయంలోనూ గట్టిగా ప్రవర్తించటం లేదు. దుర్గాపూర్‌లో ఆయనకొక [illegible] అవకాశం ఇచ్చింది. వెంటనే మంత్రివర్గంలో మార్పులు తీసుకురావాలి, ముందేమి రానున్నదో చూడాలి! ★



సాధారణంగా నాటకాలకు ఒద్దిక జరుగుతున్న చోటు సందడిగావుంటుంది. ఆరోజు మరీ సందడిగా వుంది.

ఒక కంచంలోతిని ఒకమంచంలో పవ్వళించే వాళ్ళు, బొందులు వేరైనా ప్రాణాలొక్కటే ననదగినవాళ్ళు, అయిన సుందరమూ, శంకరమూ చేతులుకూర్చుకుని హాల్లో ప్రవేశించేసరికి వాళ్ళకు కనిపించిన దృశ్యమిది:

అక్కడ సమావేశమైన పదిపదిహేనుగురు నటులు ఒకరికంటే ఒకరు దగ్గరగా మాట్లాడ్డానికి ప్రయత్నిస్తున్నారు. వాళ్ళల్లోవాళ్ళు ప్రసంగానికి దిగినట్లయితే అదేమంత చెప్పకోదగ్గ సంగతి కాదుగాని, వచ్చిన చిక్కేమిటంటే అందరూ ఒకరితోనే మాట్లాడ్డానికి ప్రయత్నిస్తూ, ఆ ప్రయత్నంలో క్రిందుమీదులై పోతున్నారు.

అందరిచేత అలా వేగిస్తూ, తనుమాత్రం నిదానంగాకూర్చున్నఆఅమ్మాయికి పాలికేశ్వంటామో వుందవో చెప్పడం కష్టం. కోలముఖాన్ని మోకాళ్ళ కానించుకుని, చెప్పలేనవి సుగిమేఘంలాంటి లోప వాటితో ఎట్టయెదుటి సంరంభాన్ని తిలకిస్తూ అమె నిర్మలంగా కూర్చుంది.

“రావోయ్ సుందరం! ఈమె ప్రభావతి. మన నాటకంలో హీరోయినన్నమాట! అహోయ్ ప్రభా! ఇదివరకే చెప్పాంగా, ఈయనే సుందరం!” అన్నాడు ఓమూల కుర్చీపైన కూర్చుని హార్మోనియంపైన సాధనచేస్తున్న జయరాం

“హలో” అంటూ తలపైకెత్తి ‘నమస్కారమండి’ అంటూ భరతనాట్యభంగిమలా చేతులు జోడించి హీరోయిన్ ప్రభావతి సుందరం కేసి ప్రసన్న దృక్కుల్ని బరపింది.

ఆ చూపుతో సుందరానికి నిలువుగా బంగారు మలామా వేసినంత సంబరంకలిగింది. ఆ ఆనందంలో అతడు శంకరాన్ని అమెకు పరిచయంచేయడం కూడా మరచిపోయాడు.

“మీరేం చేస్తుంటారండీ ?” ప్రభావతి ప్రశ్నించింది.

“ఏబ్బే, చేయడానికేముంది? నాన్నగారు ఇంజనీరింగు చదవమంటారు అమ్మ మెడికల్ కోర్సుకు వెళ్ళమంటుంది. నాకేమో నాటకాలంటే [illegible]”

సుందరం చెప్పుకుపోతున్నాడు. శంకరానికి ఒళ్ళు మండుకపోతుంది— వీడి గొప్పలున్నూ వీడున్నూ, నాన్నగారు ఇంజనీరింగు చదవమన్నాడట! లేదంటే ఇంజనక్లీనరు పనికి అప్లికేషను పెట్టుకొన్నాడేమో! బంతి దొరికిందోలేదో వెనకాముందు చూడకుండా కోసేస్తున్నాడు... వారిజాక్షులందు బొంక వచ్చునన్న శుక్రనీతి విముఖుడుగాడు శంకరం. కాని అవకాశము, కాకపోతే అవకాశాన్ని అందరికి పంచిపెట్టడం న్యాయం. అలాకాకుండా ఒక్కడే దోచుకోడం అన్యాయం.

“సైలెన్స్ప్లీజ్. ఇంక రిహార్సల్ ప్రారంభిద్దాం” అన్నాడు జయరాం.

ముళ్ళపైన కూర్చున్నట్లున్న శంకరానికి కాస్త రిలీఫ్కలిగింది. రెండో సీనులో తనపోర్షనువస్తుంది. అప్పుడు చూపించాలి తనతడాఖా.

అడ్వొకేటు నరసింగరావుగారి ఆఫీసుగది. కాలం: సాయంకాలం అయిదుగంటలు. గుమాస్తా సుధాకరం (సుందరం) ఏదో వ్రాసుకుంటున్నాడు. ప్రవేశం అడ్వొకేటుగారి అమ్మాయి నిర్మల (ప్రభావతి): “ఎంతసేపూ ఆలా యంత్రంలా వ్రాస్తూ కూర్చోక పోతేకాసేపు హాయిగా మాట్లాడరాదా!” అంటుంది నిర్మల. “ఏం మాటలున్నాయి” అంటాడు మౌనంగా సుధాకరం! నిర్మలముఖం ముడుచుకుని కూర్చుంటుంది. సుధాకరం అనునయించడానికి పూనుకుంటాడు. నిర్మల సుధాకరాన్ని స్త్రీహృదయం అర్థం చేసుకోలేని అవివేకివని తూలనాడుతుంది. సుధాకరం కిటికీలోంచి వెలుపలికి చూస్తూ ‘నీకూనాకూ మధ్య దాటరాని అగాధముంది నిర్మలా’’ అంటాడు. ఉడుకుమోత్తనంలో నిర్మల అయిదేళ్ళ పసిపాప అయిపోతుంది. తెగువచూపించవలసింది పోయి ఆడదానిలా లేని సందేహంతో వేగిపోతున్నావని సుధాకరాన్ని దుయ్యబడుతుంది. ఎలాగైతేనేం పదినిమిషాల తర్జన భర్జన తర్వాత ఇద్దరికీ రాజీ కుదురుతుంది. అంతలో షికారుకు వెళ్ళిన నరసింగ రావు గారు తిరిగొస్తారు. వస్తూ వస్తూ “అమ్మాయ్ నిర్మలా! ఒక శుభవార్త. మీబావ అమెరికా నుంచి తిరిగొస్తున్నారు” అంటారు— తెర.

రెండోరంగం. స్థలం: అదేమేడలో హాలు. నిర్మల కుర్చీలో కూర్చుని వారపత్రిక చదువుకుంటుంది. హుటాహుటిగా ప్రవేశిస్తాడు వీరేశం (శంకరం). ప్రవేశించిన వీరేశానికి ప్రారంభంలోనే పల్నాటి చేంతాడంత డైలాగుంది.

వీరేశం: హాల్లో మైడియర్ నిర్మలా! చెబితే నువ్వునమ్మవుగాని, ఈ మూడేండ్లుగా నాశరీరం మాత్రమే అక్కడుంది. పంచప్రాణాలు యిక్కడే వుండిపోయాయి. నీకోసం పారావారాలు లంఘించి, గిరీంద్రాలుదాటి, రుమేనియా, బల్గేరియా, అరేబియా మున్నగు దేశంబుల నధిగమించి గంటకు ఆరువందలమైళ్ళ వేగంతో పరుగెత్తివచ్చాను.

నిర్మల: స్పుత్నిక్కో తోకకు మల్లే— అని ఓ ఉపమానం కలుపుకోగూడదా బావా!

నటులు గొల్లున నవ్వేశారు. అందరితోబాటు ప్రభావతి గూడా నవ్వింది.

శంకరం తిక్క తప్పి పోయాడు, కొండంత

తిలాపాపం

[illegible] బిగుసుకుపోయాడు.

“మీరు కానివ్వండి లైట్ గారూ!” హెచ్చరించాడు జయరాం.

“ఆకాశంలో ఊపిరాడవద్దటండీ?” చిరునవ్వు మిళితం చేసి ఛలోక్తి విసిరింది ప్రభావతి.

నటులిద్దరి మరీ దగ్గరగా నవ్వేశారు. శంకరం ప్రభావతి వైపు చురచురా చూశాడు. మామూలు పోర్షను అందుకున్నాడు.

అందుకున్నాడే గానీ నటించడానికి కాళ్ళూ చేతులూ సరిగ్గా ఆడడం లేదు శంకరానికి! అక్కడక్కడా వాక్యాలకు వాక్యాలే మరచిపోతున్నాడు. మాటిమాటికీ జయరాం కలుగజేసుకో వలసి వచ్చింది.

రిహార్సల్ పూర్తి కాగానే మిత్రులిద్దరూ బయటికి వచ్చారు. ఒకటిరెండు ఫర్లాంగుల దూరం మౌనంగా నడిచారు. అంతరంగంలో సుళ్ళు తిరుగుతున్న చిరాకును కోపాన్ని ఎలా వ్యక్తంచేయాలో తోచక కాసేపు తబ్బిబ్బుపడి ఆఖరుకు నోరు తెరిచేశాడు శంకరం.

అతడు మొదట తన నటనలో వంకలు కనిపెట్టిన జయరాంని నిందించాడు. సభ్యతంటే ఏమిటో తెలియదన్ననేరం మోపి నటుల పైన తిట్ల వర్షం కురిపించాడు. చివరికతడి కోపం ప్రభావతిపైకి ప్రసరించింది. “ఏం చూసుకుని ఆవిడకంత మిడిసిపాటు! పెద్దనటేమణి అయినట్లు ఆవిడ పోజులు పెట్టడమూ ఆమాత్రానికే వీళ్ళు పరవశించిపోవడమూనా! ఛా, సంస్కారమా మన్నా! ఇలాంటి సమాజాల్లో చేరడం బుద్ధి తక్కువ!”

సుందరం తెల్లబోయాడు. ఉన్నట్టుండి తన మిత్రుణ్ణి ఏదైనా దయ్యం ఆవేశించిందేమోనన్నంత ఆశ్చర్యం కలిగిందతనికి! “అదేంమాటరా శంకరం! నాకు తెలిసినంతలో ఆవిడ నటన బాగానే వుంది. ముఖ్యంగా ప్రణయ ఘట్టాల్లో....”

“చాల్లేవోయ్, నువ్వే మెచ్చుకోవాలి. అదీ ఒక నటేనంటే! నాలుక పూడలాక్కొని చావాలనిపిస్తుంది నాకు! నేను ఢంకా బజాయించి చెబుతున్నాను ఈ నాటకప్రదర్శనం పైన దాన్ని పడకపోతే నాకు మారుపేరుపెట్టు..” సుందరానికి తన మిత్రుడి ధోరణేమాత్రమూ అర్థంగావడంలేదు. ఆ మాట కొస్తే అప్పుడాతనికి అర్థంచేసుకునే ఓపికాలేదు. ఏవేవో తీయటి తలపులు అతడి మనోవీధిలో సవార్లు తిరుగుతున్నాయి.

ఆరోజు నాటక ప్రదర్శనమనగా తెల్లవారి నప్పటినుంచీ శంకరానికి మనసు మనసులో లేదు. ప్రొద్దు ఎక్కినా ఎక్కినా నాటకంలో ఏదో అనుకోని అవాంతరంవల్ల రసాభాసజరిగి, ప్రదర్శనం అపహాస్యం పాలైపోగలదని ఎవరో తనతో మరి మరీ చెబుతున్నట్టు అతడు భ్రమించసాగాడు. కాస్త తీవ్రంగా ఆలోచించివుంటే అది భ్రమ కాదని. తన అంతరాంతరాల్లోని గాఢమైన ఆకాంక్ష మాత్రమే నని అతనికి తెలిసి వుండేది!

శంకరం ఆలోచిస్తున్నాడు — నాటకం పాడైపోవడానికి ఎక్కడ ఏ చిన్నలోపం జరిగినా చాలు. సమయానికి కరెంటురాక పోయినా, మైకు చెడిపోయినా అది వదులుకోవలసిందే! కాని అవన్నీ బాగానే వున్నప్పటికీ ఉన్నట్టుండి మబ్బులు క్రమ్మి వానకురవగూడదని పూచీ ఏమిటి? అదే సరైనశాస్తి. అసలే ఓపెన్ ఏర్ థియేటరు. ఎక్కడి వాళ్ళక్కడే దూసుకుంటూ వీళ్ళు చిక్కరించి చావాలి!


ఆరుగంటలకే మేకప్ మొదలు పెట్టారు. గ్రీన్‌రూములో కూర్చున్న శంకరానికి రికార్డు సంగీతం, కారు హారన్ల మ్రోత, మనుష్యుల కలకలం, మైకు పరీక్షిస్తున్న అలికిడి వినిపిస్తున్నాయి. అయినా అప్పటికీ నాటకానికి ఏదో ఆటంకం దాపురించ వచ్చునని ఏదో అదృశ్యశక్తి అతడికి భరవసా ఇస్తూనే ఉంది.

మేకప్ పూర్తి కాగానే శంకరం స్టేజిపైకి తొంగి చూశాడు. దీపాలు జాజ్వల్యమానంగా వెలుగుతున్నాయి. చీమ చిటుక్కుమన్నా ఆ శబ్దాన్ని మైకు రిపీటు చేస్తుంది. అతడు ఆదరా బాదరా ద్వారం దగ్గరికి పరుగెత్తి ఆకసంవైపు చూచాడు. నిర్మలాకాశంలో తారకలు ముత్యాల ప్రోవుల్లా మెరిసి పోతున్నాయి.

శంకరం నిల్చోలేక పోయాడు. అలాగని కూర్చోనూ లేకపోయాడు. ఇంక తన కొక్కటంటే ఒక్క ఉపాయం మాత్రమే మిగిలివుంది. సడిచప్పుడూ లేకుండా తను ఏ చీకటి దారిలోనైనా పడి మాయమైతే? నాటకం ఎక్కట మునుగుతుంది. కాని అలా చేస్తే తన పరువు దక్కదు. ఈ నాటకానికి ఎలాగైనా అవాంతరం కలగాలి. కాని అది తన మూలంగా కలగకూడదు. కలిగినా ఆ విషయాన్ని ఇతరులు పసిగట్టడానికి వీలుండగూడదు!

సరిగ్గా ఎనిమిది గంటలకు నాటకం ప్రారంభమైంది. మొదటి రంగం ముగిసేసరికి నాటకం పట్ల ప్రేక్షకుల్లోను సదభిప్రాయం ఏర్పాటైపోయింది. సుందరమూ, ప్రభావతీ బాహ్య ప్రపంచాన్ని విస్మరించి తమ పాత్రల్లో లీనమై పోయారు. ఆ పరిస్థితిలో శంకరానికి అలాంటి ఏకాగ్రత కుదిరేది కాదు. ఇది నాటకం. తనొక నటుడు. ఏదో మాట్లాడాలి ఏవో హావభావాల్ని ప్రదర్శించాలి అన్న విషయాన్ని మాటిమాటికీ జ్ఞప్తికి తెచ్చుకొంటూ అతడెలాగో రెండోరంగం నుంచి బయటపడ్డాడు.

శంకరం మనసు నిప్పులు త్రొక్కిన కోతే అయింది. అతడు నిల్చోలేక, కూర్చోలేక కాలు గాలిన పిల్లిలా తెరవెనుక చెడ తిరుగసాగాడు. తన నటన బాగుండినా బాగుండకపోయినా ఈ నాటకమేమో జయప్రదంగా కొనసాగిపోతుంది. నాటకానికి వచ్చిన పెద్దలు ప్రదర్శనానంతరం సుందరాన్ని, ప్రభావతిని ప్రశంసలతో ముంచివేస్తారు. అంటే ఏమున్నమాట! తనొక నటుడుగా సంపాదించిన ప్రతిష్ఠ సమస్తం, ఈనాటి రాత్రితో నట్టేట కొట్టుకపోతుందన్నమాట!



శంకరం తనను తాను నిలవరించుకోలేకపోయాడు. ఏదైనా చేయాలి. ఏదో ఒకటి చేయాలి. వీరభద్రుడిలా తనే దక్షయజ్ఞాన్ని విధ్వంసం చేయాలి.

శంకరం సైడ్ కర్టెన్ తొలగించి స్టేజిపైకి చూచాడు. అప్పటికి మూడో రంగం పూర్తయి నాలుగో రంగం జరుగుతోంది. కష్టాలు కలకాలం ఉండవని ఓదారుస్తూ కథానాయకి, అవసరాలకు వాడుకోమని తన మెడలోని నెక్లెస్ తీసి కథానాయకుడి చేతికిస్తోంది. పరిస్థితుల ప్రభావానికి లొంగిపోక చేసేది లేక కథానాయకుడు నెక్లెసు తీసి జేబులో వేసుకున్నాడు.

శంకరం బుర్రలో ఓ తటాలున ఓ తటిల్లత మెరిసింది.

*   *   *

అయిదో రంగం తర్వాత క్రిందికి ప్రాలిన తెర అరగంట సేపటికిగానీ పైకి లేచిందిగాదు. బహుశా రంగస్థలం పైన పెద్ద సెట్టు వేస్తున్నారేమో అనుకున్నారు ప్రేక్షకులు.

సెట్టు కాదు గానీ తెరవెనుక పెద్ద రట్టు జరుగుతోంది. నాలుగో రంగంలో ప్రభావతి సుందరం చేతికిచ్చిన నెక్లెసు అతడి పాంటు జేబులో కనిపించలేదు! తొందరలో దుస్తులు మారుస్తూ నగను తీసి భద్రపరచడం మరిచాడు సుందరం. పాంటు అతడెక్కడ తీసేశాడో అక్కడే పడిఉంది. దానిలో జేబుగూడా అలాగే ఉంది. లేనిదొకటే—అది జేబులోని నెక్లెసు!

సుందరం ముఖం చింతాక్రాంతమైపోయింది. జయరాం కొంతసేపు ఆశ్చర్యపడి, మరికొంతసేపు కోప్పడి, ఆ తరువాత ఎవరెవరు ఎప్పుడెప్పుడు గ్రీన్ రూమ్‌లో ప్రవేశించారో వాకబు చేయసాగాడు. నటులందరూ గ్రీన్ రూములోకి వచ్చి వచ్చి అన్నింటినీ కలియ కలిపి గగ్గోలు చేయసాగారు.

తన నెక్లెసు తన మెడలో పడితేగానీ ఇక నటించడానికి వీల్లేదన్నట్టుగా ప్రభావతి ఒక కుర్చీలో విగ్రహంలా కూర్చుండిపోయింది.

చెమటతో దొప్ప దోగుతున్న ముఖాన్ని తుడుచుకోనైనా తుడుచుకోకుండా సుందరం పరుగెత్తి వచ్చాడు.

"ఇదిగో ప్రభావతిగారూ! మీ రిప్పుడు పెద్ద మనసు పెట్టకపోతే మా శ్రమంతా వృథా అయిపోతుంది. నెక్లెసు పోయినందుకు విచారపడకండి. అదెంత వెల అయినా నే నిచ్చుకుంటాను" అన్నాడు.

"మాటలకేం వచ్చె లెండి! నా నెక్లెసు అయిదు వందల రూపాయలు. కాని యింకా నెలరోజులు కాలేదు. పోయిందని తెలిస్తే మా అమ్మ మండిపడుతుంది" అంటూ కంట నీరు పెట్టుకుంది ప్రభావతి.

ప్రభావతి కంట కన్నీరొలకడంతో సుందరం హృదయం ద్రవించిపోయింది. "ఆ అయిదు వందలకు నేను పూచీ పడుతున్నాను. ఇందుకు జయరాం గారు సాక్షి మా సమాజంలోని ప్రతి సభ్యుడూ సాక్షి!" అన్నాడు.

"ఇంకా నయం! భూదేవిని, ఆకాశవాణిని కోరుకున్నారుగారు" అంటూ ప్రభావతి పైకి లేచింది.

కానీ, అపాటికి తెరవెనుక జరిగిన ఈ అంతర్నాటకం ప్రేక్షకులకు కూడా తెలిసిపోయింది. అసలు నాటకంకన్నా ఈ అంతర్నాటకమే బాగున్నట్టు తోచడంవల్ల వాళ్ల దృష్టి నాటకంపైన లగ్నం కావడానికి వెనుకాడింది. అందుచేత నాటకం అనుకొన్నంత బాగా రక్తి కట్టడానికి వీల్లేకపోయింది!

స్వతహాగా శంకరానిది దొంగబుద్ధి గాదు. వేళా విశేషంవల్ల అలా జరిగినమాట నిజమే! శంకరం ఆ పసిమి సొత్తును ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా వదిలించుకోదలిచినాడు. నెక్లెసును ఓ కంసాలి చేతిలో పెట్టి "పీకబోయే ఆపద వచ్చిపడింది. లేకపోతే అమ్మేవాణ్ణిగాను. మదింపుచేసి ఎంత ముట్టజెప్పినా సరే! మారు మాటలేదు.." అన్నాడు.

నగను పరీక్షించి చూస్తూ కంసాలి కథలో చేవలా పకుక్కున నవ్వేశాడు.

"ఏమిటండీ! ఎందుకు నవ్వుతున్నారు?" అన్నాడు శంకరం తెల్లబోయి

"మీరు గోల్డు కవరింగు చేసే కంపెనీలలో దేనికి వ్రాసినా సరే! ఇలాంటి నగ ఒకటి పార్సెల్లో వచ్చి మీ గుమ్మంలో వ్రాలుతుంది. పోస్టలు ఛార్జిలతో సహా దాని వెల యిరవై అయిదు రూపాయలకు మించదు"

తల వ్రేలాడవేసుకుని ఇంటిదారి పట్టిన శంకరానికి ఎదురింటి గుమ్మంలో సుందరం కనిపించాడు

"కార్యవర్గ సమావేశానికి హైర్ హాజరయ్యావేం శంకరం?" సుందరం ప్రశ్నించాడు.

"అబ్బే, బొత్తిగా మరచిపోయానను కో సుందరం ఏమైనా విశేషాలా?"

"చెప్పుకోదగిన విశేషమే! ప్రభావతి నెక్లెసు అయిదువందల రూపాయలు. మన సమితిలో సభ్యులు మొత్తం పాతికమంది విభాజ్యం అయిదు వందలు విభాజకం ఇరవై అయిదు. ఫలితం ఇరవై. శేషం సున్న. ఇంత లెక్కచేయగా తేలిన చిక్కని చక్కని నీతి— తిలాపాపం, తలా పిడికెడు!" ★


"**చూ**చి కూడా నమ్మని వాళ్లని ఏమనాలో విన్నలేదాయె, నేడు కనబడిందాయె. చిన్న నలక ఏమీ కాదూ, గురుడికంటె తేజోవంతము. అరిస్టాటిలుగారికి ఈ నవ నక్షత్రములు ఏవీ కనబడక ఆయనగారు "ఆకాశము నిర్వికారము, స్థిరము, సత్యము" అని రాస్తే అదే ప్రమాణమట! కళ్లకి కనబడే ఈ వేవా అబద్ధమట. పైగా ఏమిటయ్యా మీ కళ్లనే నమ్మరూ? అంటే ఎంత లేసి కోపాలూ?.. ఆకాశాన్ని దగ్గరగా చూడగలిగితే ఎంత బాగుండును?" అనుకుంటూ గెలిలియో ఇంటికి వెళ్లాడు. వెనిసు రాజ్యంలో పేడువ నగరంలో 1604 లో ప్రొఫెసర్లకందరికీ ఉపన్యాసమిచ్చాడు గెలిలియో. ఆ సంవత్సరంలో ఒక కొత్త నక్షత్రము అగుపడింది. "అరిస్టాటిలు, 'ఆకాశం మార్పు చేర్పు లేనిది' అని ఎప్పుడో వ్రాసిపెట్టినదాన్నిబట్టి కొత్తవి ఏవీ రావుగదా ఆకాశంలోకి—మరి ఈ కొత్తది నక్షత్రమెలాగ అవుతుంది? ఇదేదో మాయ" అనుకున్నారు సంప్రదాయము ఘనీభవించిన పిడివాద ప్రొఫెసర్లు. గెలిలియో అప్పటికి ఒకమారు అరిస్టాటిలు చెప్పిన దాన్ని తప్పని చెప్పి పైసానగరంలో దాఖలా చూపించాడు. "ఇప్పుడది రెండోమారు" అని కినిసినారు ప్రొఫెసర్లు.

గెలిలియో తన బోధనలను తిరగ తోడుకోలేదు. 1609 లో నాసా రాకుమారుడికి ఎవరో సామంతుడు, నెదర్లాండు సులోచనకారుడు లిప్పర్షీ కటకములు (Lenses) తో నిర్మించిన దూరదర్శినిని కొని తీసుకొచ్చి చూపించాడట అని విన్నాడు గెలిలియో. వెంటనే సులోచనాల కటకములు రెండుకొని తానూ నిర్మించాడు ఒక దూరదర్శినిని. (సూర్యుడి వెల్తురి కటకంతో కేంద్రీకరించి కాగితాన్ని కాల్చడానికి దాని కాగితానికి ఎంత దూరాన పెట్టాలో ఆ దూరాన్ని నాభ్యంతరము (ఫోకల్ లెంగ్త్) అంటారు. రెండు కటకాల్ని వాటి నాభ్యంతరాలు కూడినంత దూరంలో ఒక గొట్టంలో బిగిస్తే అది దూరదర్శిని అవుతుంది) దానితో వెనిస్ నగర పెద్దలు దూరాన్నుడున్న వాడల్ని వింతగా చూచారట. గెలిలియో దానికన్నా శక్తివంతమైన దానిని—30 రెట్లు పెంచగలదానిని చేసి మొట్టమొదటి చంద్రుణ్ణి చూచాడు. కొండలూ లోయలూ, శిఖరాలూ మైదానాలూ కనబడ్డాయి. నక్షత్రాకాశం వైపు తిప్పితే వట్టి కంటికి అగపడని చుక్కలు దూరదర్శినితో కనపడ్డాయి. ఆరు నక్షత్రాలుగా గోచరించే కృత్తిక (ప్లియడిస్) ముప్పయ్యారుగా కనబడింది. 'పాలపుంత' అనే చార (కాశీ రామేశ్వరాల దారి) నక్షత్రాల గుంపుగా కనబడింది. గురుగ్రహముచుట్టూ తిరిగే ఉపగ్రహాలు— భూమికి చంద్రునివంటివి నాలుగు కనబడ్డాయి. వాటికి ఎనక్కిమళ్లే వక్రగతి కానరాలేదు. భూమిచుట్టూ తిరుగుతున్నాయని ఆనాటివారు ఎంచిన పెద్ద గ్రహాలకు కూడా వక్రగతి అన్నది ఉండదనీ, అవి సూర్యుడిచుట్టూ తిరుగుతున్నాయనీ తీర్మానించాడు గెలిలియో.

సూర్యుణ్ణి దూరదర్శినితో— నల్లగాజుముక్క అడ్డం పెట్టి— పరిశీలిస్తే సూర్యుడిమీద మచ్చలు కనపడ్డాయి. వాటిని రోజూ చూసి, అవి జరుగుతూ ఉండడము గుర్తించి సూర్యుడు కూడ భూమిలాగా చంద్రుడిలాగా తన చుట్టూ తాను తిరుగుతున్నట్టు నిర్ధారించాడు. శుక్రుడు కూడా చంద్రుడిలాగే కళలు పెరిగి తరిగి కనపడ్డాడు.

ఇదంతా కనిపెట్టినది 1609–1610 సంవత్సరములో. యూరప్ అంతా దూరదర్శనులతో నిండిపోయింది. అంతా ఆకాశ పరిశోధకులే ★

వైజ్ఞానిక గాథాశతి-3



డాక్టర్

విచిత్ర కథలు - 2

పేటిక సృష్టించిన ప్రళయం

ఆర్. టి. కూపర్

నిండు ప్రాణాల నెన్నిటినో నిర్దయగా బలిగొన్న, దురదృష్టానికీ, కలతలకూ కారణభూతమైన ఈజిప్షియన్ శవావశేష పేటిక కథను విన్న ఒకానొక జాతీయ దినపత్రిక సంపాదకుడైన ఫ్లెచర్ రాబిన్‌సన్ దానిని పరిశోధించాలని నిశ్చయించాడు. అతడు దానిపై వ్రాసిన తన వ్యాసాన్ని పూర్తి చేయగానే తీవ్రమైన జబ్బుకు గురై అకాల మరణం పాలయాడు.

ఇది యాదృచ్ఛిక సంఘటన కాకూడదా? అనే అభిప్రాయం మనకి కలగొచ్చు. అయితే ఆ పేటిక గత చరిత్రని బట్టి చూస్తే మన అభిప్రాయాన్ని మార్చుకోవాల్సి వస్తుంది. దానితో ఏదో విధంగా సంబంధం కలిగిన వాళ్ళు ఏడుగురు అకస్మాత్తుగా అసువులను కోల్పోయారు. రాబిన్‌సన్ ఆ జాబితాలో ఎనిమిదో వాడు.

అసలు ఈ కథకు నాంది 1869లో ఈజిప్షియన్ ఎడారిలో జరిగింది. అయిదుగురు సభ్యులు కల ఇంగ్లీషు బృంద మొకటి ఆ ప్రాంతాలకి వచ్చింది. వారి దగ్గరికి అరబ్ ఒకడు వచ్చి ఓ పవిత్రావశేషాన్ని వారికి అమ్మజూపాడు.

"నా యజమాని ముస్తఫా ఆగా దీన్ని అమ్మేయమన్నాడు" అని అరబ్ వాళ్ళకి చెప్పాడు.

అయితే ఆ ఇంగ్లీషు వాళ్ళేం తక్కువ వాళ్ళా "అసలు మీ యజమాని దీన్నెందుకు అమ్మాల్సి వచ్చింది?" అని వాళ్ళలో ఒకడు అరబ్‌ని అడిగాడు.

దానికి అరబ్ చెప్పిన సమాధానం గమనించ దగ్గదీ— ముందు రాబోయే అవాంతరాలకి సూచన లాంటిది!

"ఎందుకంటే!" నిదానంగా జవాబిచ్చాడు అరబ్ "...దీని మూలంగా మా యజమానికి దురదృష్టం తప్ప మరేమీ దక్కలేదు."

అరబ్ మాటలు విన్న ఇంగ్లీష్‌వాళ్ళు నిర్లక్ష్యంగా నవ్వారు. అది ఆ దేశ ప్రజల మూఢనమ్మకంగా భావించి దాన్నంతగా పట్టించుకోలేదు వాళ్ళు.

ఎలాగైతేనేం వాళ్ళు అరబ్ దగ్గర్నుంచి ఆ పేటికను కొన్నారు. అంతే! వెంటనే ఎదురు చూడని, అనుకోని దుస్సంఘటనలు వాళ్ళ నెదుర్కొన్నాయ్! వాళ్ళు ఆ పేటికలో తమ మకాంకి తిరిగి వెళ్ళగానే అందులో ఒకడు తుపాకీ షూటింగ్ చేద్దామనుకుని సేవకునితో తుపాకి తెమ్మనిచెప్పాడు. సేవకుడు తుపాకిని అతని చేతికిస్తూండగానే దానంతటది ప్రేలి గుండు చేతిలో నుంచి దూసుకుపోయింది. తర్వాత ఆ చేతిని అతని శరీరాన్నుంచే వేరు చేశారు.

ఈ రకమైన దుస్సంఘటనలు జరగటం దీంతోనే మొదలయింది. కొన్ని నెలల తర్వాత వారిలోని ఇంకొక సభ్యుడు దారిద్ర్య బాధతో తుపాకితో చాలించాడు. ఇక మూడో మిత్రుడు వృత్తి రీత్యా నాశనమైపోయి, ఆ దిగులుతోటే దివంగతుడయ్యాడు. ప్రమాదానికి గురై నాలుగో వాడు పోయిన వాళ్ళను కల్సుకున్నాడు.

అయిదో వ్యక్తి మాత్రం ఆ పేటిక ప్రభావాన్ని చవి చూడలేదు. అతడు తనతో పాటు దాన్ని ఇంగ్లండ్‌కి తీసకెళ్ళి తన సోదరికి చూపించాడు. చూసి ముచ్చట పడ్డ ఆమె దాన్ని తనకివ్వమని ప్రాధేయపడి అడిగింది. దాన్నామె కివ్వటాని కతడు మొదట నిరాకరించాడు, కానీ ఆమె ఇతని వాదాన్ని ఖండించి మూఢనమ్మకాలపై అతని కున్న అభిప్రాయాన్ని తేలికగా త్రోసిపారేసింది.

"తెలివితక్కువగా మాట్లాడకు" ఆమె నిర్లక్ష్యంగా అంది "ఆ పాత పెట్టె ఎవర్నేంచేస్తుంది?"

అయిష్టంగానే ఆ పేటికను ఆమెకివ్వక తప్ప లేదతనికి. అయినా దానివల్ల ఏదో కీడు మూడుతుందనే అతని భయం. తర్వాత దాన్నామెకిచ్చినందు కతడు నిజంగా బాధపడ్డాడు.

ఆ పేటిక ఆమె ఇంటికి చేరిన తర్వాత కొద్ది కాలానికే దుస్సంఘటనలు వరుసగా జరగటం మొదలు పెట్టాయి. పెద్ద పెద్ద గాయాలు తగలటం, భరించరాని ఆర్థిక నష్టాలూ అతని సోదరికి, ఆమె కుటుంబానికీ మనఃస్థిమితంలేకుండా చేశాయి. ఈ సంఘటనల తర్వాత ఆ పేటికలోని శక్తిపై ఆమెకు నమ్మకం ఏర్పడింది. ఆ పేటికలో తప్పకుండా ఏదో దుష్టశక్తి ఉండాలను కున్నది. "దీన్నెలాగైనా వదిలించుకోవాలి" అని నిర్ణయించుకుందామె "అప్పుడైనా అదృష్టం మారవచ్చు" అని వూహించింది.

దాన్ని దూరం చేసే ముందు గుర్తుకోసం ఫోటో తీయిద్దామనుకున్నది. ఫోటోగ్రాఫర్ ఆమె కోరిక ప్రకారం ఫోటో తీశాడు.

ఆ పేటిక మూతపై స్త్రీరూప మొకటి చిత్రించబడి ఉంది. చిన్నదిగానూ, గుంద్రంగానూ ఉన్న ఆమె ముఖం ఆధునిక ప్రపంచాన్ని ద్వేషిస్తున్నట్లు, అయిష్టంగా దాచుకొన్నట్లు ఉంది.

ఫోటోలో మాత్రం ఆమె ముఖం చాలా ఆకర్షణీయంగానూ, స్పష్టంగానూ ఉండి, బాలిక ముఖంలా జీవకళ ఉట్టిపడుతున్నట్లు తయారయింది.

ఈ చిత్రాన్ని చూసిన ఫోటోగ్రాఫర్ నివ్వెరపోయాడు. నేరుగా దాన్ని ఆ పేటిక స్వంతదారిణి కిచ్చాడు. ఆమె దాన్ని నిశితంగా పరికించి ఫోటోగ్రాఫర్ వైపు వాడిగా, వేడిగా, అనుమానాస్పదంగా చూసింది. తప్పకుండా అది ఫోటోగ్రాఫర్ చేసిన తమాషాయే ననుకున్నది. అతడు మాత్రం దాన్ని ఒప్పుకోలేదు,



షూటింగ్ చేయాలనుకొన్న అతడు తుపాకిని అందుకోకముందే పేలి గుండు అతని చేతినుంచి దూసుకుపోయింది!

విచిత్ర కథలు

"ఏమైతేనా ఇతరులెవరూ ఆ పేటికను గాని, శవాన్ని గాని తాకలేదు" అని నమ్మకంగా చెప్పాడు ఫొటోగ్రాఫర్.

ఫొటోగ్రాఫర్ మాటలు నిజమే అయి ఉంటాయని, లేదా తప్పుగా ఊహించి ఉంటాడని. అది తప్పకుండా ఆ పేటిక వల్ల కలిగే విచిత్రాల్లో ఒకటని ఆమె సమాధాన పడింది.

దాని మూలంగా ముందేమవుతుందో నన్న అందోళన ఆమెను బాధించింది. ఆమె అనుకున్నది నిజం కావటానికి ఎక్కువ కాలం వేచిచూడాల్సిన అవసరం లేక పోయింది. కొన్ని వారాలు తిరక్కుండానే ఫొటోగ్రాఫర్ ఘోర మరణానికి గురైనాడు.

ఆ పేటిక పీడ ఎలాగైనా వదిలించుకోవాలని ఆమె దృఢంగా నిశ్చయించుకుంది. దాన్నామె బ్రిటిష్ పురావస్తు ప్రదర్శనశాలకి బహూకరించటం, వాళ్ళు దాన్ని ఆమోదించటం జరిగాయి. ఆ అరిష్టాన్ని దూరంగా తీసుకొని పోవటానికి పురావస్తు ప్రదర్శనశాలకు సంబంధించిన వ్యక్తి ఒకతను వచ్చాడు. అతడు దాన్ని ప్రదర్శనశాలకు క్షేమంగానే చేర్చాడు కాని ఓ వారం రోజుల్లోనే అతని ప్రాణాలు అనంత విశ్వంలో లీనమయ్యాయి. ఆ పేటికను ప్రదర్శనశాలకు చేర్చటానికి సహకరించిన వాడొకనికి చెయ్యి విరగటం సంభవించింది. తర్వాత దాన్ని ఆ ప్రదర్శనశాలలోని ఈజిప్షియన్ గదిలో అమర్చగానే అక్కడ పనిచేసే ప్రదర్శనశాల సహాయకులు ఇరువురు అకారణంగా అసువులను కోల్పోయారు.

ఆ తర్వాత చెప్పుకోతగ్గ దుస్సంఘటనలేమీ ఆ పేటిక మూలంగా సంభవించలేదు.

ఆ పేటికలో భద్రపరచ బడ్డ అవశేషాలెవరివై ఉంటాయ్ ?

ఆ విషయం ఖచ్చితంగా మాకు తెలుసన్న వాళ్ళు ఎవరూ లేరు. కాని దాని మూతపై ఉన్న రకరకాల చిత్రాల ద్వారా పరిశీలకులు కొన్ని వివరాల్ని సేకరించ గలిగారు. అందులో కొన్ని చిత్రాల్లో రత్నాలు, పూలూ ఉన్నాయి. పురాతన ఈజిప్టు దేవతలూ, ఆదిమ ఈజిప్టు తెగల దైవాలైన ఒసిరిస్, అనుబిస్‌ల పూజా చిహ్నాలు మిగతావాటిలో కనిపించాయి.

ఈ వివరాల ద్వారా, ఆ పేటికలో ఒకప్పుడొక యువరాణిదో, లేక అటువంటి గొప్ప జాతికి చెందిన స్త్రీ భౌతిక కాయమో భద్రపరచబడి ఉండాలని, బహుశః అది సుమారు 3,500 సంవత్సరాల క్రిందట నివసించిన పదునెనిమిదవ వంశంలో ఒకరిదై ఉండాలని పరిశీలకులు ఊహించారు.

ఆమె ఘోరంగా మరణం పాలై ఉంటుందా ? నిరంకుశత్వంగా పాలించిందా ? అన్న ప్రశ్నలకు సమాధానాలు లేవు, కాని ఆమె నిర్దాక్షిణ్యత్వం చనిపోయిన తర్వాత కూడా అలాగే ఉన్నదనుకోడానికి అవకాశాలు కనిపిస్తున్నయ్.

ఆ పేటికను విక్రయించిన ముస్తఫా ఆగాకి దాని విషయం గట్టిగా తెలిసి ఉండాలి. అందువల్లనే అతడు తనకు దురదృష్టాన్ని తప్ప వేరేమీ కలిగించని ఆ పేటికని వదిలించుకోడానికి ప్రయాసపడి ఉంటాడు.

ముస్తఫా ఆగా వద్ద ఆ పేటిక ఉన్నప్పుడు ఎప్పుడో గతించిన ఆమె శరీరావశేషం అందులో ఉండి ఉంటుందా ? అది నిజమైతే అప్పుడది ఏ స్థితిలో ఉండి ఉంటుంది ? అది ఇతరులకు చెడును కలిగించే శక్తిని అప్పటికే కలిగి ఉన్నదా ? అన్న ప్రశ్నలకు కూడా మనకి సమాధానం స్ఫురించదు. ఈ చిక్కు సమస్యలు ఎప్పటికీ సాధించలేనివిగనే ఉండిపోవచ్చు ఏది ఏమయినా ఆ పేటికను దాని స్థానాన్నుంచి కదిలించటం దుఃఖపూరితమైన సంఘటనలకూ, విషాదాంతాలకీ దారి తీస్తుందనే విషయం చాలా మంది గట్టిగా నమ్మారు.

(ఇంకా ఉన్నాయి)

అపస్వరం

మూలం
త్రివేణి
అనువాదం
శార్వాణి

జరిగిన కథ

తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయి అనాథైన మీరను పెదనాన్న కృష్ణయ్యగారు చేరదీస్తారు. ఆడపిల్ల భారాన్ని నెత్తినేసుకోడం వల్ల భవిష్యత్తులో చిక్కులెన్నో ఏదురవుతాయని ఆయన భార్య హెచ్చరిస్తుంది. కృష్ణయ్యగారామెను మందలిస్తారు. అక్కడ పెదనాన్నగారి పిల్లలతో ఆడుకుంటూ గతాన్ని కొంతవరకూ మరచి ఆనందంగా ఉంటుంది మీర. చదువుకోనూ ఇతరవిషయాల్లోను ఎంతో చురుకుగా ఉన్న మీరకు పెదతల్లి ఆటంకం ఎదురౌతూ ఉంటుంది

3

ఆయన లోపలికి వచ్చేటప్పటికి, సుబ్బారావుగారు, ఆనాటి పత్రిక చదువుతూ కూర్చున్నాడు. చక్కగా షేవ్ చేసుకున్న ఆయన మొహం చూసి కృష్ణయ్యగారి చెయ్యి, అప్రయత్నంగా తను మాసిన గడ్డం మీదకు వెళ్ళింది.

వారి బాతాఖానీలో రాని విషయమంటూ లేదు. రాజకీయాలు, వాతావరణం, ధరల పెరుగుదల, సినిమాలు, సాహిత్యం, అన్నిటి మీదా దొర్లింది వారి సంభాషణ. గోపాలం హాస్పిటల్‌కు వెళ్ళటానికి ముస్తాబయి, వరండాలోకి వచ్చాడు. అతడి చక్కటి నిలువు, పొడుగుకు తగ్గ లావు, తెల్లటి పాంటు, షర్టు, ఆరోగ్యాన్ని వెదజిమ్మే దేహకాంతి, వీటిని చూసి సుబ్బారావుగారు ఆశ్చర్యపోయారు. గోపాలం, సన్నగా ఈల వేసుకుంటూ సైకిలును వరండాలో నుండి తీసుకొని, బయటికి వెళ్ళాడు. జేబులో నుండి గాగుల్స్ తీసుకొని పెట్టుకున్నాడు. కోటు ఒక చెయ్యి మాత్రం తొడుక్కొని, సైకిల్ తొక్కుతూ వెళ్ళిపోయాడు.

"మీ అబ్బాయికదండీ. ఎంతవాడయ్యాడిపుడే!"

"అవునండీ. మా పెద్దబ్బాయి. గోపాలం"

"యం. బి. బి. యస్ పాసయ్యాడుకదూ?"

"అవును"

"ఎక్కడ పని చేస్తున్నాడిప్పుడు ?"

"నాలుగు నెలలుగా హవుస్ సర్జన్ చేస్తున్నాడు. తరువాత బొంబాయి వెడతానంటున్నాడు. ఇంకా ఏదీ ఖచ్చితంగా తెలీదనుకోండి"

"అబ్బాయికి పెళ్ళెప్పుడు చేస్తారు ?"

"ముందు ఉద్యోగ విషయం ఏదీ తేలాక కదా పెళ్ళిసంగతి."

"సాయంత్రం అబ్బాయిని మా ఇంటికోసారి పంపండి నేను మాట్లాడి చూస్తాను. బొంబాయిలో ఓ పని కాళీ ఉన్నట్టుంది. నేను రెకమెండ్ చేస్తాను. అదృష్టం ఉంటే ఆ పని మీ అబ్బాయికే దొరకవచ్చు"

కృష్ణయ్యగారు చకితులయ్యారు. తమంతట తామే పని ఇప్పిస్తామంటున్న సుబ్బారావుగారి ఆంతర్యం, సరళ హృదయం గల కృష్ణయ్యగారు, గ్రహించలేక పోయారు. ఏం చెప్పాలో తోచక...

"అలాగేనండీ. అబ్బాయిని సాయంత్రం పంపుతాను." అన్నారు.

"ఇంకో విషయం అడగాలని మరచిపోయాను. మీ అబ్బాయి జాతకం ఓసారి ఇస్తారా ?

"ఆ.... అబ్బాయి ... ఇపుడే పెళ్ళి చేసుకోనంటున్నాడు." కృష్ణయ్యగారు తడబడుతూ సమాధాన మిచ్చారు.

"అందరు కుర్రాళ్ళు పెళ్ళికి ముందు, అలాగే అంటూ ఉంటారు. మా రాధ కూడ పెళ్ళొద్దనే అంటూ ఉంది. ముందు జాతకం ఇవ్వండి. జాతకానుకూలమైతే మీరు పెద్ద మనసు చేసి మా అమ్మాయిని, మీ అబ్బాయికి తెచ్చుకోవాలి..."

ఇక కృష్ణయ్యగారు బదులు చెప్పలేక, లేచి వంట గదిలోకి వెళ్ళి.

"కమలా, అబ్బాయి జాతకం ఓసారివ్వు" అన్నారు.

కమలమ్మగారు మామూలుగానే

"అబ్బాయికేం తొందర. ముందు మీర పెళ్ళి కానివ్వండి" అన్నారు.

"ష్ ... జాతకం అడుగుతున్న దెవరో తెలుసా? డాక్టర్ సుబ్బారావుగారు. అబ్బాయికి బొంబాయిలో ఉద్యోగ మిప్పిస్తామంటున్నారు. అక్కడ డాక్టర్లందరూ తెలుసట.... ఆయనకు...."

డాక్టర్ సుబ్బారావుగారి పేరు చెప్పగానే కమలమ్మగారు మాట్లాడకుండా లేచి జాతకం తెచ్చి ఇచ్చారు. అంత కలిగిన వారు, పిల్లనిస్తామని రావటం, ఆమెకు, గర్వకారణమే అయింది.

జాతకం, చేతికి రాగానే సుబ్బారావుగారు లేచి నుంచొని "ఇక నేను వస్తానండి. సాయంత్రం అబ్బాయిని పంపుతారు గదూ, లేదా నేనే వచ్చి..."

"అబ్బె ... తప్పక పంపిస్తాను. మీరేం శ్రమ తీసుకోకండి"

"సరయితే, వస్తాను. నమస్కారం" అని వాకింగ్ స్టిక్ ఊపుకుంటూ వెళ్ళిపోయారు. డా. సుబ్బారావుగారు.

సాయంత్రం ఇంటికి వచ్చిన గోపాలం ఈ సంగతులన్ని విని, కోపంతో అంతెత్తున [illegible]

"నే నిప్పుడే పెళ్ళి చేసుకోను. ఆయన కూతురూ అక్కర్లా, ఆయనిప్పించే ఉద్యోగమూ అక్కర్లా" అని ఎగిరాడు.

కృష్ణయ్యగారు అంతా విని,

"అబ్బాయి, నా మాట విను. నిన్ను పంపిస్తానని సుబ్బారావుగారికి మాటిచ్చాను. నా మాట నిలబెట్టడానికి వాళ్ళ ఇంటికోసారి వెళ్ళిరా. అంతే తరువాత నీ ఇష్ట ప్రకారమే కానీయ్."

"నాకు చెప్పకుండా ఎందుకు మాటివ్వాలి ?" అని గొణుక్కుంటూ తన గదిలోకి వెళ్ళాడు. గోపాలం.

పావుగంట తరువాత వంగ మొక్కలకు నీళ్ళు పోస్తున్న మీర దగ్గరి కొచ్చాడు, గోపాలం.

"మీరా...."

"ఏమిటన్నయ్యా ?"

"నాన్న సుబ్బారావు గారింటికి వెళ్ళిరమ్మంటున్నారు...."

మీర కొంటెగా నవ్వుతూ.

"నీ ముస్తాబు చూస్తే తెలిసిందా సంగతి" అంది.

"అలాటిదేముందమ్మా నా డ్రస్సులో....?"

"అబ్బె.... ఏమీ లేదూ.. మరి.... ఈ టెలిన్ కోటు, సిల్కు జేబురుమాలు, ... సెంటు.... ఎందుకంటావ్. ఇదంతా చాలదని, అత్తవాళ్ళలా పౌడరు కూడా రాసుకున్నావ్ .."

"అహా.... .... చాలు. అదికాదమ్మా వాళ్ళమ్మాయిని నువ్వెప్పుడైనా చూశావా ?"

"ఓ— చూడకేం ? నర్మదా నేను ఒకే క్లాసు"

"నర్మద కాదు. వాళ్ళక్క సంగతి నే నడుగుతున్నది."

"ఓహో.... రాధా ! చూశాను"

గోపాల్ కుతూహలంతో అడిగాడు.

"ఎలా ఉంటుంది చూడ్డానికి ?"

మీర మొహంలో నిరాశ స్పష్టంగా కనపడింది

"ప్చ్.... లాభంలే దన్నయ్యా"

"ఏం నర్మదలా పళ్ళెత్తుగా ఉన్నాయా ?"

"నర్మద, రాధ ముందు ఎంతో నయమనుకో, నీ భార్య ఎలా ఉండాలనుకుంటున్నావో చెప్పు. చెబుతాను."

"సీతలా ఉంటే చాలు"

"అయ్యో.. సీతెక్కడ. ఆమెక్కడ ? రాధ చాలా నల్లగా పూతనలా ఉంటుందన్నయ్యా పేరు మాత్రం ముద్దుగా ఉంటుంది 'రాధ' అని. నర్మదను దంతవక్ర అన్నావా ? ఇక రాధ శిశుపాలు డనుకో...."

గోపాలం కోపంతో దోసిట్లో నీళ్ళు తీసి మీర మీద చిమ్మి వెళ్ళిపోయాడు.

సుబ్బారావుగారి ఇంటి ముందు నిలిచి "సార్"! అన్నాడు.

"ఎవరు" అన్న కోమల కంఠంతో బాటు, గాజుల గలగలలు వినిపించాయి. సుమారు పదహేడు, పద్దెనిమిది ఏళ్ళ పిల్ల తలుపు తెరిచింది.

ఆమె కట్టుకున్న, లేతాకు పచ్చరంగు చీర, పసుపురంగు జాకెట్టు, పాలుతెడ, జడలో నవ్వు

అన్నా ఇరగాలేమీ, రవ్వల్లో ఉయ్యా లూగుతున్న జూకాలు, లేత పచ్చ రంగు గాజుల చేతులకు తొడుక్కున్న వెల్‌వెట్ చెప్పులు, కళ్ళ కాటుక, అన్నీ "నీ కోసం— నేను" అన్నట్టనిపిం చింది. బెదిరిన కళ్ళనూ, మెరుపులాటి పిల్లనూ చూసి గోపాలం అధీరుడయ్యాడు.

"సుబ్బారావుగారున్నారా ?"

"లేరు ఇపుడే వస్తారు కూర్చోండి" అంటూ కుర్చీవేపు చూపింది. గోపాలం కూర్చున్నాడు.

"అందాకా చదువుతూండండి"

రాధ 'ఫిల్మ్ ఇండియా' ఇచ్చింది. గోపాలం ధైర్యం తెచ్చుకొని, తలెత్తి సూటిగా ఆమె మొహంలోకి చూశాడు. ఫిల్మిండియాలోని అంద గత్తెల కన్నా, సజీవంగా నుంచున్న లావణ్యవతి అందం అతడిని ముగ్ధపరిచింది.

"కాలేజీలో చదువుతున్నారా ?"

"ఊ ..."

"ఏ క్లాసు ?"

"సీనియర్ ఇంటర్"

"ఆప్షనల్స్ ఏం తీసుకున్నారు ?"

"సి. పి. యం"

"నిల్చొనే ఉండి పోయారు కూర్చోండి"

అపస్వరం

రాధ సిగ్గుపడుతూనే, తలుపువేపోసారి చూసి, కుర్చీ మీద కూర్చుంది.

"పరీక్షకు బాగా చదువుతున్నారా ?"

"ఎక్కువగా లేదు... ఏదో మామూలుగానే అంతే"

"సుబ్బారావుగారు, మీకేమవుతారు ?"

రాధ సన్నగా నవ్వి, "మా నాన్న" అంది. గోపా లం మొహం నిరాశతో పల్లబడింది.

"అలాగా.... నేను.... వారమ్మాయనుకున్నా"

"అమ్మాయా ? బయటికి వెళ్ళింది. ఇపుడే వస్తుంది."

"క్షమించండి.. గోపాల్.." అంటూ లోపలికి అడుగు పెట్టారు, సుబ్బారావుగారు రాధ మెర పులా మాయమయింది. గోపాలం కంగారుగా చూశాడు.

"నేను రావటం ఆలస్యమయింది. ఏమీ అనుకో కండి. మా అమ్మాయి మాట్లాడిందా మీతో ? కాని తగని సిగ్గు రాధకు...."

పల్లబడిన గోపాలం వదనంలో మళ్ళీ కాంతి వచ్చింది. అనుకోకుండానే అడిగాడు "ఆ అమ్మా యేనా, రాధ ?"


"అవును. మా పెద్దమ్మాయి. రాధా, కాఫీ తీసుకు రామ్మా"

రాధ ట్రేలో రెండు కప్పుల కాఫీ పట్టుకొచ్చింది. తండ్రి ముందో కప్పుంచి, గోపాలం ముందు కాఫీ కప్పుంచేటప్పుడు తండ్రి చూపిస్తాడేమోనని, తల పైకెత్తకుండా కళ్ళు మాత్రం పైకెత్తి, గోపాలం వేపు చూసింది. గోపాల్ సుబ్బారావుగారు చూస్తారేమో నన్న సంకోచమే లేకుండా, తదేకంగా రాధ ముగ్ధలావణ్యాన్ని తిలకిస్తున్నాడు. రాధ తన వేపు చూడగానే, చిరునవ్వు నవ్వాడు.

"మీకు నచ్చానా నేను ?" అని ఆమె కళ్ళు మవునంగా ప్రశ్నించాయి.

"ఆ మాట చెప్పాల్సింది నువ్వే" అని గోపాలం కళ్ళు ప్రత్యుత్తర మిచ్చాయి.

తన ప్రశ్నకు జవాబు దొరకగానే, రాధ తల వంచుకుని, గంభీరంగా అక్కడి నుండి వెళ్ళి పోయింది. రాధను వెంబడిస్తున్న గోపాలం మన సుకు, తన ప్రశ్న పరంపరలతో ఇటు వేపులాగారు, సుబ్బారావుగారు ఆయన ప్రశ్నల కస్సిటికే పర



[illegible]
న్నాడు గోపాలం. గాలికి తెర కదిలిన చప్పుడైనా గబుక్కున తిరిగి చూస్తున్నాడు.

"ఇక నేను వెళ్ళొస్తానండి" అంటూ ఇంటికి బయల్దేరుతున్న గోపాలం కళ్ళు, చుట్టూ ఎవరి కోసమో వెతుకుతున్నాయి.

గోపాలం ఇంటికి వచ్చేసరికి, ఏడయింది.

కృష్ణయ్యగారు కొడుకు రాకకు ఎదురు చూస్తూ వరండాలోనే కూర్చున్నారు.

"ఏమన్నారు గోపీ, డాక్టరుగారు ?"

"ఉత్తరం రాసి రెకమెండ్ చేస్తానన్నారు నాన్నా" అంటూ తన గదిలోకి వెళ్ళాడు కోటు తీసి మంచం మీద పడవేశాడు కుర్చీలో కూర్చుని కళ్ళు మూసుకొని,

"అందమైన .. చిన్నది.
నన్ను చూసి రమ్మన్నది
మెరిసి మాయమైనది
ఎక్కడున్నదో.. . గాని"

అంటూ పాడుకుంటున్నాడు.

"సుబ్బారావుగారింట్లో ఉన్నది" అంటూ జవాబు చెప్పింది మీర గోపాల్ కళ్ళు తెరిచాడు. ఎదురుగా నవ్వుతూ నుంచుంది మీర.

"ఎలా ఉందన్నయ్యా రాధ ? పూతన. ."

"మీరా నిన్నేం చెయ్యాలో తెలుసా ?"

"ఏం చెయ్యాలేం ?"

"పట్టుకు తన్నాలి"

"మధ్య నేనేం చేసే నేమిటి ?"

"ఏం చేశావా ? రాధ. ఆ పేరే మధురం పేరు కన్న రాధ మరింత సుందరి ఆమె మాటలు, అతి మధురం .."

"పూరుకో అన్నయ్యా. నువ్వెవర్ని చూసి ఎవరనుకున్నావో రాధను మాత్రం కాదు."

"చూడు, మీరా ఈ మగవాళ్ళ మనసు అతి మెత్తనిది. పెళ్ళి వద్దని ఎగిరావా, నేను వెళ్ళే సరికి డాక్టరుగారు ఇంట్లో లేరు. రాధే వచ్చి తలుపు తీసింది."

"ఓ అర్థమయింది. నీ హృదయం కరగి ఆమె పాదాల వద్ద ప్రవహించింది అంతేనా ?"

"ఇంచుమించు అంతే అనుకో కాని నాకు టోపీ వేసింది మరి డాక్టరుగారు తనకు బావగా రవుతారని చెప్పింది"

"ఓ, ఇప్పుడే ప్రణయ సంభాషణ కూడా అయి పోయిందన్న మాట"

"ఇంకా చెప్పేది వినవేం డాక్టరుగారు చాలా తెలివైనవారు. నేను వెళ్ళేసరికి, ఆయన కావాలనే ఇంట్లో, లేరు. కావాలనే, రాధను పంపించారు తలుపు తియ్యటానికి అంతా తెలిసే కూడా నేను వల్లో పడ్డాను."

"అయ్యో పాపం ! నిన్ను చూస్తే జాలేస్తుం దన్నయ్యా. ఎంత కష్టమొచ్చింది, నీకు"

"కాని.... మీరా. .. రాధ ! ఏం బ్యూటీ అం టావు"

"ఉమ్మ బాబోయ్ ! రాధ బ్యూటీ వర్ణించటం మొదలెడితే నువ్వు ఆపేటట్లు లేవు నేను వెళ్ళి పోతున్నా" అంటూ బయటికి పరిగెత్తింది, మీర.

[illegible]
కబురు చేశారు సుబ్బారావుగారు. మీర ఎంతో ఉత్సాహంతో ఇల్లంతా సర్దింది. శ్రీహరి మీర వెంట తిరుగుతూ, సాయపడ్డాడు. కమలమ్మగారు, తమ కాబోయే వియ్యంకుల కోసం, జిలేబీలు, కేసరిభాత్ చేశారు.

సాయంకాలం వాలుగింటికి సుబ్బారావుగారు, కావేరమ్మగారు, రాధ, నర్మదా వచ్చారు. గోపాల్‌ను ఆకర్షించి మెప్పించిన రాధ పెద్దల మెప్పుదలను కూడా పొందటానికి అనువుగా, నీలం రంగు పట్టు చీర కట్టుకొని, తెల్లటి జాకెట్టు వేసుకుంది, ఒక్క జడ వేసుకుని, తల్లో పూలు పెట్టుకొని, నిండుగా ముస్తాబయింది

మీర అందరికి కాఫీ టిఫిన్లు అందించింది. గోపాల్ మెల్లగా మీరను పిలిచి,

"మీరా, రాధకు ఈ పెళ్ళి ఇష్టమేనా అని కనుక్కోవాలి. ఎలాగా ?"

మీర కొంటెగా, "దానికేం నేను కనుక్కొని చెబుతాలే" అంది.

"అహా.. . అది కాదు, నేనే అడుగుదామని. "

మీర నవ్వి, "అల్లాగేలే, మల్లె పందిరి దగ్గ రికండు తీసుకొస్తాను" అంది.

"రాధ ఒక్కత్తినే తీసుకురావాలి"

"నన్నూ రావద్దంటావా ?"

"నువ్వు రావచ్చులే ఇంకెవరూ లేకుండా చూడు."

మీర రాధ దగ్గర కూర్చొని, "ఇంకాస్త కేసరి భాత్ తీసుకు రానా ?" అంది.

"వద్దు మీరా, ఇదే ఎక్కువయింది."

మీర కావేరమ్మ, నర్మదల నేపు చూసింది. వాళ్ళింకా మెల్లగా తింటూ ఉండటం గమ నించి

[illegible]
అంటూ లేచింది మల్లె పందిరి పక్కనే ఉన్న పంపు దగ్గరకు దారి తీసింది. రాధ చెయ్యి కడుక్కుని జేబు రుమాలుతో చెయ్యి తుడుచుకుంటూ "మీరా ఎన్ని మొక్కలు వేశావ్ ? .." అంటూ వెనక్కి తిరిగింది. మీర పక్క నవ్వుతూ నిల్చున్నాడు, గోపాల్. రాధ సిగ్గుతో తల వంచుకుంది.

ఇద్దరూ మౌనంగా నుంచోవటం గమనించి, మీర

"అన్నయ్యా, అడగాల్సిందేదో త్వరగా అడుగు" అంటూ తొందర పెట్టింది.

"నేను మీకు నచ్చానా ?" అన్నాడు గోపాల్ రాధ బదులు చెప్పలేదు.

"త్వరగా చెప్పండి. ఎవరన్నా వస్తారిక" మీర అంది.


"ఊఁ...మరి . నేను .మీకు ." గోపాల్ బదులు చెప్పనవసరం లేకుండానే మీర "అయ్యో రామా, రాత్రి పగలూ మీదే ధ్యాస" అంది.

రాధ గోపాలం పెళ్ళి నిశ్చయించారు, పెద్దలు. ఓ శుభ ముహూర్తంలో వాళ్ళిద్దరూ భార్యా భర్త లయ్యారు.

పెళ్ళయి, నెల తిరగక ముందే గోపాలానికి బొంబాయిలో ఉద్యోగం దొరికింది. తమ రికమెండేషన్ పని చేసినందుకు, సంతోషించారు, సుబ్బారావుగారు. గోపాలం భార్యా సమేతంగా బొంబాయికి ప్రయాణమయ్యాడు.

గోపాలం దూరంగా వెళ్ళిపోవటం మీర నెంత బాధ పెడుతుందో, అతనికి కూడ బాగా తెలుసు. లోలోపల తన బాధ అణచుకొని, నవ్వుతూ తిరుగు తున్న మీర పొట్టి జడలాగి, నవ్వుతూ .

మీరా ఎక్కడున్నా మనిద్దరం స్నేహితులమే జీవిత మున్నంత మాత్రాన, [illegible]



పోనీ [illegible] ఉత్తరాలు రాస్తూ ఉండు." అని ధైర్యం చెప్పాడు. అందరిని వదలి వెళ్ళటం అతనికి కష్టంగా ఉన్నా, నవ వధు సాహచర్యం అతనిలో క్రొంగొత్త ఉల్లాసాన్ని, రేకెత్తించింది.

తానం 1

మీర ఎస్సెల్సీ పరీక్షలో రాష్ట్రానికి ప్రథమురాలుగా ఉత్తీర్ణురాలయింది. కృష్ణయ్యగారు గోపాలం పాసయిన రోజుకన్నా ఎక్కువ సంతోషపడ్డారు. కానీ, పరీక్షా ఫలితాలు తెలిసినప్పటి నుండీ, కమలమ్మగారి పోరు అధికమయింది.

"ఇక మీర చదువు ఇంతటితో కట్టిపెట్టాల్సిందే. ఏదో ఓ సంబంధం చూడండి" అంటూ వేధించుకు తినసాగారు.

"నువ్వన్నట్టే కాని. పెళ్ళి సంబంధాలు చూస్తాను. కాని మంచి సంబంధం దొరికే దాకా మీర చదువు మాత్రం ఆపను" అన్నారు కృష్ణయ్యగారు.

"వద్దండీ, నా మాట వినండి. మీర చదివి ఉద్యోగం చేయాలా, ఊళ్ళేలా ? ఈ కాలంలో ఆడ పిల్లలు చదివి చదివీ నీరస పడిపోతున్నారు. మీర నింక చదివించకండి."

కాని, కృష్ణయ్యగారు, కమలమ్మగారి మాటలు ఏ మాత్రం ఖాతరు చెయ్యలేదు.

మీర మహారాణీ కాలేజీలో చేరింది. మీర స్నేహితురాలు రాజేశ్వరీ, నర్మదా, చంపా కూడా కాలేజీలో చేరారు. ప్రాక్టికల్ క్లాసుల కోసరం, ఆడ పిల్లలు అబ్బాయిల కాలేజీకి వెళ్ళవలసి వచ్చేది. అప్పుడంతా అబ్బాయిల ప్రవర్తన, ఆడ పిల్లల గురించిన వాళ్ల విసుర్లు, మీరకు అసహ్యాన్ని కలిగించేవి. నర్మదతో కలసి, ఇంటి నుండి బయలుదేరితే, దారి పొడుగునా 'కర్లీ లాక్స్', 'రాజహంసి' అన్న మారు పేర్లు విని విని అలవాటయి పోయింది, మీరకు.

ఉంగరాల జుత్తు మీరది. చిన్నచిన్న ముంగురులు దువ్వినా నిలువక నుదిటిని ఆక్రమించుకొనేవి. జడ పొట్టిగా ఉన్నా నల్లగా లావుగా ఉండేది. ఉంగరాల జుత్తు ఆమె మోహానికి అపూర్వమయిన లావణ్యాన్ని తెచ్చిపెట్టింది.

నర్మద మీరకన్నా తెల్లగా ఉన్నా కాంతిలేని

అపస్వరం

మోహం, కళ్ళు అబ్బాయిలను ఆకర్షించేవి కావు. ఎప్పుడూ ఉత్సాహం తొణికిసలాడే మీర మోహమూ కళ్ళూ అబ్బాయిలని ఎక్కువగా ఆకర్షించేవి. మీరనే ఏడిపిస్తూ ఉండేవారు. కాని, మీర దేనినీ పట్టించుకునేది కాదు.

అన్నిటిలోను ముందంజ వేయటం, ధైర్యము, చలాకీతనం, ఇవన్నీ మీరకు పుట్టుకతో వచ్చిన విద్యలు. ఒక్క నిమిషమయినా పనే ఏ పనీ లేకుండా ఉండటమంటే విలవిల లాడి పోయేది మీర మనసు. ఆమె ఉత్సాహాన్ని చూసి కాలేజి ఉపాధ్యాయులంతా ఎంతగానో మెచ్చుకొనేవారు.

క్రీడారంగంలో తనే ముందు. ప్రతి నాటకంలోనూ ప్రధాన పాత్ర మీరదే. కాలేజీ యూనియన్ సెక్రటరీ, మీర. మీరలేనిదే ఏ పనీ కూడ సక్రమంగా జరిగేది కాదు. తన చుట్టూ స్నేహితులతో కలసి, నిమిషం తీరిక లేక కబుర్లు చెప్తూతూ అందరినీ నవ్విస్తూ, నవ్వుతూ గడిపే మీర స్నేహస్వభావం అందరినీ ఆకర్షించేది.

పదిహేను రోజుల సెలవులో గోపాల్ ఇంటికి వస్తున్నాడన్న సంగతి, ఇంట్లో అందరినీ సంతోషపరిచింది. గోపాల్ వచ్చే రోజున శ్రీపాదు, శ్రీహరులతో కలసి మీర స్టేషన్‌కు వెళ్ళింది.

రైలు ఆగగానే మీర కళ్ళు గోపాల్ కోసం వెతకసాగాయి. గోపాల్ నవ్వుతూ కిందికి దూకాడు. రాధ మెమ్మదిగా రైలు దిగింది

"కులాసాగా ఉన్నారా వదినా ?"

"ఊఁ"

"రాధా, మీరను చూశావ్ ఎంత పొడుగెదిగిందో ! మనం వెళ్ళినపుడు పరికిణీల పిల్ల చీర కట్టుకుని తయారయింది." అంటూ మీర పొట్టి జడ లాగాడు గోపాలం.

"ఆహా, చాలా పొడుగయి పోయానులే"

"లేదు, లేదు, ఇలాగే పెరిగితే, తాడి చెట్టులా తయారవుతావ్"

"ఇంట్లో దెబ్బలాడుకోవచ్చు కాని, బయలుదేరండి" అంటూ హెచ్చరించాడు, శ్రీహరి.

కృష్ణయ్యగారు, వీరి కోసం ఎదురు చూస్తూ, తలుపు దగ్గరే నుంచున్నారు మామగారిని చూసి రాధ సిగ్గుగా [illegible]

"కులాసాగా ఉన్నావా, అమ్మా ?"

"ఊఁ" అంటూ రాధ సంకోచంతో ఇంట్లోకి వెళ్ళిపోయింది.

"చిక్కిపోయ్యావురా. గోపీ" అంటూ కమలమ్మగారు ప్రేమతో కొడుకు తల నిమిరారు. ఆమెకు అందరిలో గోపాలం అంటే, అభిమానం ఎక్కువ. ఇదే మొదటిసారిగా దూరంగా ఉండి వచ్చిన కొడుకును చూసి, ఎన్నో ఏళ్ళయినట్టనిపించిందామెకు.

అన్నయ్య వచ్చిన సంతోషంలో మీర కాలేజికి వెళ్ళాలన్న మాటే మరచి, కబుర్లు చెబుతూ కూర్చుండిపోయింది. మాటల మధ్యలో గోపాల్.

"నీ కేమిటమ్మా కాలేజి కుమారివి" అంటూ ఏడిపించాడు.

"నువ్వు పెర్చిందేదన్నయ్యా ?"

"ఇంటరయ్యాక ఏం చేస్తావు మీరా ?"

"మెడికల్ కాలేజిలో చేరుతాను." ఉత్సాహంతో అంది మీర.

"ఓసి, నీ కెంత జ్ఞాపకమే. చిన్నప్పుడెప్పుడో అనుకున్నదీ ఇంకా మరచి పోలేదన్న మాట."

"అది మరువలేని ఆశన్నయ్యా" ఆ కోర్కె నా మనసులో నిలచి పోయింది నువ్వు నా మనసులో నాటిన కోరిక, వేవేళ్ళు పాతుకొని పోయింది."

"నీ కోర్కె సఫలం కాని" అంటూ ఆశీర్వదించాడు, గోపాలం.

త్వరలోనే తల్లి కాబోతున్న రాధ రెండు రోజులు అత్తవారింట్లో ఉండిడి, పుట్టింటికి వెళ్ళి పోయింది. గోపాల్ అత్తవారింట్లో కాస్సేపు, తనింట్లో కాస్సేపు గడుపుతూ కాలక్షేపం చేశాడు.

బొంబాయి నుండి మీర కోసం ఎర్రటి కొంగున్న తెల్ల జార్జెట్ చీర తెచ్చాడు. మీర చీర చూసి,

"ఎంత బావుందన్నయ్యా ! నీ సెలక్షన్ అంటే ఇక చెప్పక్కర్లా" అని మెచ్చుకునే దాకా అతనికి తృప్తి లేదు

మీర ఆ చీరకట్టుకొని హంసలా నడచివచ్చి

"ఎలా ఉందన్నయ్యా ?" అని అడిగి "నువ్వు కట్టుకుంటే ఇక చెప్పాలా ?" అనిపించుకొన్నప్పుడే ఆమెకు తృప్తి.

పదిహేను రోజులు నవ్వుతూ తుళ్ళుతూ వెళ్ళి పోయాయి సెలవులయిపోగానే, బొంబాయి వెళ్ళిపోయాడు గోపాలం. తరువాత రెండు నెలలకు రాధ మగపిల్లవాడిని కన్నది. సుబ్బారావుగారు మనవడి బారసాలకు, రావలసిందిగా అల్లుడికి ఆహ్వానం పంపారు. కాని సెలవు దొరక నందువల్ల గోపాలం రాలేక పోయాడు రాధ కోరిక ప్రకారం బిడ్డకు కిశోర్ అని పేరు పెట్టారు


ఒక శనివారం మీరకు కాలేజీకి సెలవు. మీర "హూదిన ఆసె" (పుష్ప కాంక్ష) అన్న కన్నడ నాటకంలోని నాయిక మాటలను బట్టీ పడుతోంది.

"మీరా..."

పెదనాన్న గొంతు విని లేచి కూర్చుంది మీర.

"ఏమిటి, పెదనాన్నా ?"

కృష్ణయ్యగారు చెప్పులు తొడుక్కొంటూ "బజారుకు వెళ్ళొస్తున్నా. ఓ మంచి నీళ్ళు తెచ్చి పెట్టమ్మా" అన్నారు.



మీర లేచి వెళ్ళి ఒక సంచి తెచ్చి ఇచ్చింది.

"తలుపేసుకో" అంటూ బయటికి వెళ్ళారు కృష్ణయ్యగారు. బజారులో కూరగాయలు కొని, మనవడి కోసం దోసతొ కొనుక్కొని ఇంటి దారి పట్టారు.

ఎండ మండిపోతోంది. మొహంలోని చెమటను తుడుచుకొంటూ, సందులంపు తిరిగారు, కృష్ణయ్యగారు. ఎదురుగా వస్తూన్న వ్యక్తిని చూసి, ఒక్క నిమిషం ఆగారు. అతనూ కృష్ణయ్యగారి వైపే చూస్తూ, ముందుకు వెళ్ళాడు కృష్ణయ్యగారు సందేహిస్తూనే పిలిచారు.

"మీరు.... మీరు శామణ్ణ కదూ ?"

అత నాగిపోయాడు.

"అవును .కాని .. మీ రెవరో తెలియలేదు." అన్నాడు.

"ఇదేమిటయ్యా, శామూ, అప్పుడే మరచిపోయావా ? నేను చూసినప్పుడు నువ్వింకా, చిన్న కుర్రాడివి...."

తనను ఎంతో ఆప్యాయంగా పలుకరిస్తున్న వారెవరో గుర్తురాక సిగ్గుతో శాము మొహం ఎర్రబడింది.

"మీ రెవరో...."

"నేను కృష్ణయ్యనురా. అబ్బాయ్ మీ నాన్నా నేనూ ప్రాణ స్నేహితులం. అప్పటికి నువ్వింకా చిన్న వాడివి.

వెంటనే గుర్తు వచ్చింది శాముకు.

"మీరేనా, మామయ్యా! వెంటనే పోల్చుకోలేక పోయాను"

"సరే. దానికే గాని, ఇప్పుడెక్కడున్నావ్ ? ఏం చేస్తున్నావ్ ?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు, కృష్ణయ్యగారు.

"పొలాలు, తోట చూసుకొంటూ, పల్లెలోనే ఉన్నాను, మామయ్యా"

"చాలా సంతోషం, నీ కేమిటి, పిత్రార్జితం కావలసినంత ఉందాయె ఇప్పుడు పట్నమూరు ఎందుకొచ్చావ్ ?"

"కొబ్బరి కాయలు మార్కెట్‌లో వేయించాలని వచ్చాను"

"మీ నాన్న పోయాక నేను అటువేపు రావటమే పడలేదు ఇప్పుడెక్కడ దిగావ్ ?"

"హోటల్లో దిగాను పనైపోయింది. రేపు పూరికి వెళ్ళిపోతాను"

"ఇది మరీ బాగుంది ఇంటికి రాకుండానే వెళ్ళిపోతావా ? ఒద్దేం కుదరదు పదపద. హోటలుకు వెళ్ళి, సామాను తీయించుకుని ఇంటికి వెడదాం"

శాము మొహమాటంలో, "వద్దు మామయ్యా ఈసారికి మిమ్మల్ని—ఇబ్బంది పెట్టను ఇంకోసారి వచ్చినప్పుడు, తప్పకుండా వస్తాను" అన్నాడు

"అలాంటి సాకులు చెప్పి, పెద్దవాడిని నాన్ను [illegible] మీ నాన్న నేనూ ఎంతటి స్నేహితులమో నీకు తెలుసుకదా [illegible] నా కొడుకులాంటి వాడివి [illegible]"

[సశేషం]

మహానగరంలో కారడవి 3

పాట్ బోల్టన్



ఆమె, వై. డబ్ల్యు. సి. ఏ. హాస్టల్‌లో ఎక్కువకాలం వుండలేకపోయింది

ఉద్యోగినిగా నా అనుభవాలను చదివి ఎందరో అమ్మాయిలు నాకుఉత్తరాలురాశారు వారిలోఎక్కువ మంది నేను చేసినటువంటి ఉద్యోగాలుచేసేవారే అందరూ నేను ఎదుర్కొన్నటువంటి సమస్య లని ఎదుర్కొన్నవారే

కొందరేమో, "నిజంగా జీవితంలో అన్ని కష్టా లుంటాయా? అతిశయోక్తి లేదా ?" అన్నారు.

ఒకావిడ ఇలా రాసింది— "లండన్‌లో గదులు మీరు చెప్పినంత అధికంగా ఉండవు అని నా నమ్మకం !" ఆవిడకి లండన్ అనుభవం ఏమీ లేదుట

"మీ నమ్మకంలో నిజం లేదనుకాని తక్కువ అద్దె ఇళ్ళు చెప్పలేనంత అసహ్యంగా ఉంటాయి" అని నా సమాధానం, ఆవిడకి

అసలు నేనూ, చవక గది కోసం వెతికాను వెతికి వెతికి 45 షిల్లింగులకి (30 రూపాయలు) ఒక గది సంపాదించాను గదితో బాటు బొరిగలు కూడా సంపాదించుకున్నాను ! రెండవ అంతస్తులో, పాడు పడిపోయినట్టున్న మందిరం అది

గోడ మీద కాగితం వూడి పోతోంది గదినిండా వాసన ఒక సామాను— ఒక బీరువా, చిన్న బల్ల, విరిగిన కుర్చీ, (అందులో కూచుంటే బట్టలు మాసి పోతాయి), తేమగా ఉన్న పరుపు వేసిన మంచం వెలిసిపోయిన కంబళిలు వంట గది బయట నేను కోవాలి మామూలుగా ! పనిచేసే యువతులంతా మంచి వాటాలని భరించలేరు

కొన్ని రోజుల తర్వాత మొదటి ఉద్యోగం వదులు కుని హామర్‌స్మిత్‌లో ఒక 'లాండ్రి'లో చేరాను ఇస్త్రీ, కుట్టు శాఖలో చెకింగ్ ఉద్యోగం ఇచ్చారు నా జీతం, 170 షిల్లింగులు (వారానికి) సరిగ్గా పని చేస్తే అదనంగా 10 షిల్లింగుల 6 పెన్నీల బోనస్ ఇస్తామన్నారు

ఈ జీతంలో ఆకలి బాధ [illegible]

[illegible]



పాట్ బోల్టన్ [illegible] అన్నం [illegible]

పని లిప్‌స్టిక్ దుబారా అనిపిస్తుంది

ఈ కష్టాల వల్లనే లండన్‌లో ఆడపిల్లలు దారి తప్పటం జరుగుతుంది

మారీన్ అనే అమ్మాయి ఇబ్బందులకి తట్టుకో లేక కొన్ని ఉత్తరాలు ఇచ్చే పని కూడా తీసుకుందిట, జీతం వారానికి కొన్ని షిల్లింగులే అయినా, కొన్ని వారాల తర్వాత ఆ 'ఉత్తరాల' కవర్లలో మత్తు మం దులు సరఫరా అవుతున్నట్లు తెలుసుకుందిట. బయట పెడితే పోలీసులు నిన్నే చికాకు పరుస్తారు జాగ్రత్త అన్నాడుట ఈ ఉద్యోగం ఇచ్చిన పెద్ద మనిషి ఆ తర్వాత కొద్ది కాలానికే మారీన్‌కి కూడా మత్తు మందులు పుచ్చుకునే అలవాటు ఏర్పడింది. పోలీసులు పట్టుకోనే పట్టుకున్నారు. ఇప్పుడు మారీన్ ఆస్పత్రిలో ఉంది.

ఒక కథ చెప్తాను

ఒక రోజు నా స్నేహితురాలు జోన్ ఇద్దరు ఇటాలియన్ అబ్బాయిలకి అతిథులవుదాం, మంచి భోజనం దొరుకుతుంది అన్నది చిన్నట్లు మీాల బతుకుతున్న నేను సరేనని అంగీకరించాను

నా కోసం ఆ రాత్రి ఒక కారు వచ్చింది ముగ్గురు మనుషులు కనిపించారు చీకట్లో మూడవ వ్యక్తి జోన్ అనుకుని బండి ఎక్కాను ఎక్కిన తర్వాత మగవాడని తెలుసుకున్నాను "జోన్‌ని దారిలో ఎక్కించుకుని వెడుతున్నా" మన్నారు

కాని కారు చిన్నచిన్న సందుల్లోంచి తిరిగి వెళ్ళడం గమనించిన నాకు సందేహం. [illegible] భయపడి పోయాను

ఒకడు, పేరు రాబర్ట్, నా భుజాల చుట్టూ చెయ్యి వేశాడు హడలిపోయాను ఇంతలో కారు ఒక చిన్న హోటలు ముందు ఆగింది జోన్ అక్కడే నుంచుని ఉంది "అమ్మయ్యా," అనుకున్నాను. ముగ్గురూ మమ్మల్ని చాలా ఆదరించారు. మంచి భోజనం పెట్టారు.

[illegible]



ఏ మగాడితో వున్నా, ఆ పూటకు భోజనం దొరుకుతుందనేమో సిద్ధాంతాన్ని బోల్టన్ ఆచరణలో పెడుతున్నది

కాని ఆకలి బాధ అటువంటిది. కొందరు మగవారు కేవలం సరదాగా కలిసి భోజనం చేద్దామని అమ్మాయిలని పిలవరు, కొందరు అమ్మాయిలు ఉత్త భోజనంతో ఆగరు. నాకు తెలిసిన ఇద్దరు అమ్మాయిలు ఉద్యోగాలు లేకపోయినా హాయిగా బతికేవారు. అందరూ ఇటువంటి వారేనని నేనూ అనను. లండన్‌లో యువతులని ఎదుర్కొనే ప్రమాదాలని గురించి చెప్తున్నాను.

వీరిద్దరి పేర్లూ— బెట్టీ, హెలెన్. బెట్టీ న్యూకాసిల్ నుంచి, సవతి తండ్రి బాధపడలేక లండన్‌కి పారిపోయి వచ్చింది. కొంత కాలం ఫ్యాక్టరీలో పనిచేసింది. అక్కడే కొన్ని 'యుక్తులు' నేర్చుకుంది. నేను హెలెన్‌ని మొదటిసారి కలుసుకున్నప్పుడు ఆమె వేసుకున్న కోటు చూసి ఆశ్చర్యపోయాను. అది ఖరీదయినదిగా కనిపించింది. 'ఏమిటి కథ ?' అని అడిగాను.

"చాలా సులభం! కొన్ని షాపుల్లో అరువు ఇస్తారు" అంది. "ముందుగా 4 పవున్లు ఇచ్చి 30 పవున్ల దాకా సరుకు కొనుక్కోవచ్చు!" అప్పు ఎలా పుట్టింది ? సాధారణంగా దొంగ పేర్లు ఇచ్చేదిట (పశ్చిమ దేశాలలో అరువు సులువుగానే దొరుకుతుంది. సాధారణంగా ఎగవేసిన వారి పేర్లు చుట్టుపక్కల అంగళ్ళ వారందరికీ తెలుస్తాయి కాబట్టి, ఆ తర్వాత అసలే అప్పు పుట్టదు కాబట్టి ఎగవెయ్యటానికి జంకుతారు. బెట్టీ తెలివి, దొంగ పేర్లతో, చిరునామాలతో షాపు వాళ్ళని మోసం చెయ్యటంలో ఉందన్నమాట)" ఇంత దాకా 200 పవున్ల బట్టలు పూరికే కొట్టేశాను!" అంది
"దాబుగా డ్రెస్ చేసుకుని దర్జాగా మాటాడితే చాలు"

నేనూ నా స్నేహితురాలు వెరా లండన్ అండర్ గ్రవుండ్ రైళ్ళలో పూర్తి టిక్కెట్లు కొనుక్కుని ప్రయాణం చేస్తామని చెప్పగా విని విరగబడి నవ్వింది. తనెప్పుడూ దగ్గర స్టేషన్‌కి టిక్కెట్టు కొనుక్కుని, పట్టుబడితే పొరపాటున వచ్చేశానని అవసరంగా పై స్టేషన్‌కి వెళ్ళాలని రైలు ఎక్కిన తర్వాత నిర్ణయించుకున్నానో చెప్తుందిట.

హెలెన్ ఇంట్లో పోట్లాడి పారిపోయి వచ్చేసిందిట. వీలయినంత దాకా ప్రభుత్వంవారి ఇన్స్యూరెన్సు ధర్మాల మీద జీవిస్తూ వచ్చిందిట. ప్రస్తుతం ఒక షాప్‌లో పనిచేసే అబ్బాయితో పెళ్ళి కుదుర్చుకుందిట. గాని ఇంకా ఎందరో పురుష స్నేహితులు ఉన్నారుట. వారందరికీ ఆమెకీ పెద్ద తేడా లేదుకదా ?

పక్క ఇళ్ళవాళ్ళ పాలసీసాలు కాజేస్తూ ఉంటారుట, అప్పుడప్పుడూ!

లేదా పెద్ద షాపుల్లోకి వెళ్ళి సామానులు కొట్టుకు వస్తారుట.

"మొత్తం మీద మగాళ్ళున్నంత కాలం మాకేం కొదువ ?" అంది బెట్టీ.

నా ముఖ కవళిక మారిందేమో, "లండన్‌లో బతకాలంటే వేరే మార్గం లేదనుకో! నీకే తెలుస్తుంది" అంది.

"ఇంతా కష్టపడి మాడటమే కదా ? దొరికిం దానికి సంతోషించాలి ?" ఇదీ ఆమె మతం.

లండన్‌లో నా చివరి రాత్రి నా డయురీలో ఇలా రాసుకున్నాను—

"పొద్దున భోజనం మానేశాను. మధ్యాహ్నం చిప్స్, టీతో గడిపాను. సాయంత్రం కూడా టీ, బ్రెడ్, మార్మలేడ్‌తో సాగించేశాను.

"ఈ నాలుగు వారాలూ కొత్త బట్టలు ఏవీ కొనలేదు. మేకప్ మానేశాను. పత్రికలు కొనలేదు.

"ఆకలి బాధ ఏమిటో తెలిసింది. రేపు ఈ నగరం వదిలి వెళ్ళిపోతున్నాను ఇంటికి!

"కాని నాలాగ కష్టపడుతూ, విముక్తి లేకుండా బతికే అమ్మాయిలు ఎందరో, పాపం!"

(సశేషం)

వంటలు

బ్రెడ్ తో రకాలు

సాధారణంగా బ్రెడ్ (నాన్ రొట్టె) అంటే ఇష్టపడని వారుండరు. ఒంట్లో బాగా లేనప్పుడే కాక దీన్ని మామూలుగా అందరూ ఎప్పుడైనా ఉపయోగించుకోవచ్చు. ఇది బలవర్ధకమైన ఆహారం. చక్కగా స్లయిసెస్ కోసి రోస్టు చేసి వెన్నతో తినొచ్చు. లేదా చిన్నచిన్న ముక్కలుగా తరిగి బాణట్లో కొద్దిగా నెయ్యి వేసి వీటిని దోరగా వేయించి చిటికెడు నూరిన ఉప్పు, కారం చల్లుకుని తినొచ్చు. ఇవి వేగాక కరకరలాడుతుంటాయి.

ఉప్మా

బ్రెడ్
3 స్పూన్లు చక్కెర.
1 కప్పు నీళ్ళు
కొద్దిగా జీడిపప్పు
" కిస్‌మిస్
" బాదంపప్పు
4 స్పూన్లు నెయ్యి

చేసే విధం — కప్పు చన్నీళ్ళలో చక్కెరను బాగా కలపాలి. తర్వాత బ్రెడ్ సన్నగా తరిగి చక్కెర నీళ్ళలో వేసి 10 నిముషాలు నానబెట్టాలి. ముక్కలు చిదరకుండా వాటిని చేత్తో బాగా కలియబెట్టాలి. బాణట్లో 4 స్పూన్లు నెయ్యి వేసి జీడిపప్పు, కిస్‌మిస్, బాదంపప్పు వేసి వేగాక నానబెట్టిన రొట్టెముక్కలను అందులో వేసి సన్నపు సెగన వేయించాలి. బాగా నీరు ఇగిరేవరకు వేయించి దించి దీన్ని వేడిమీద సర్వ్ చేయాలి. తీపి ఇష్టంలేనివారు ఈ క్రింది రకంగా ఉప్మా తయారుచేసుకోవచ్చు.

బ్రెడ్

టీస్పూను మినప్పప్పు.
" శనగపప్పు.
" ఆవాలు.
8 పచ్చిమిర్చి.
2 ఉల్లిపాయలు.
1 కప్పు నీళ్ళు.
కొద్దిగా కరివేపాకు.
నెయ్యి
తగినంత ఉప్పు.
1 నిమ్మకాయ

చేసే విధం — బ్రెడ్‌ను చిన్నచిన్న ముక్కలుగా తరగాలి. బాణట్లో మరింత నెయ్యివేసి రవ్వ ఉప్మాకు వేసినట్లే తిరగమూత వేసి చివరన తరిగిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి, కరివేపాకు వేసి వేగాక నీళ్ళుపోసి తగినంత ఉప్పు వేసి మూత పెట్టాలి. నీళ్ళు బాగా కళపెళ తెర్లేప్పుడు తరిగిన రొట్టెముక్కలను అందులో వేసి బాగా కలియబెట్టి మూత పెట్టాలి. ఇవి చాల త్వరగా నీళ్ళు పీల్చుతాయి కాబట్టి అడుగంటకుండా కలియబెడుతుండాలి. నీరు ఇగిరేట్లు సన్నటి సెగన ఉంచి బాగా వేగాక దించి నిమ్మరసం పిండి తర్వాత వేడిమీద దీన్ని సర్వ్‌చేస్తే మంచిది. చల్లారితే బ్రెడ్ రబ్బరులాగ సాగుతుంది కాబట్టి తినేందుకు ఇష్టపడకపోవచ్చు.

టి. పద్మావతి (నెల్లూరు) ★

అపార్థాలు - అనర్థాలు

ప్రతి గృహంలో ఏదో ఒక సమయంలో ఎందుకో ఒకందుకు కలతలు రేగడంకద్దు. ఒకొక్కప్పుడు చిన్న నిప్పుతో చిలికి చిలికి గాలివానై సంసారాలకే ముప్పు తేవడం కూడ అసహజంకాదు. రెండు చేతులూ కలియనిదే చప్పట్లు కావన్న సంగతి అందరూ ఎరిగినదే. ఎంత ఓర్పూ నేర్పూవున్న వ్యక్తయినా ఒకొక్కప్పుడు సహనం కోల్పోయి నోరుజారి నవ్వుల పాలవడం చూస్తూ ఉంటాం.

సమిష్ఠి కుటుంబాల్లో వ్యక్తులందరూ ఇంతో అంతో సర్దుకుపోగలిగినప్పుడే ఆ సంసారం వీధిని పడకుండా గుట్టుగా వెన్నెకు పోగలుగుతారు. అలాకాక అందులో ఏ ఒక్కరయినాసరే కొంచెం మోటుగా, దురుసుగా సంస్కారహీనంగా ప్రవర్తిస్తే నలుగురినోట్లో పడ్డానికి ఆలస్యం అవదు.

సాధారణంగా భార్యా భర్తలమధ్య తగువుల కంటే, అత్తాకోడళ్ళూ, తోడికోడళ్ళు ఇట్లాంటి అనుబంధాలులేని సంబంధాల మధ్య వచ్చే తగువులే ఎప్పుడూ పైవారి చెవిని పడతాయి. అత్తగారిమీద కోడలు, కోడలిమీద అత్తగారు విమర్శలు చేసుకుంటూ, పైవాళ్ళ సానుభూతికోసం పాకులాడ్డం మనలో చాలమందికి అనుభవమే కాని అలా పైవాళ్ళముందు ఇంట్లోవారిని చెడ్డచేసి చెప్పుకోవడంవల్ల తమకే చిన్నతనమని ఆ ఇద్దరిలో ఎవరూ గ్రహించకపోవడమే విచారకరం.

ఇంక కుటుంబాల్లో వ్యక్తుల మధ్య తగువు లెందుకు వస్తాయి? అంటే జవాబులు చాల తమాషాగా ఉంటాయి. ఎందుకు పోట్లాడుకున్నారని ఎవరేనా అడిగినప్పుడు కారణాలకోసం వెతుక్కోవలసి వచ్చినా ఆశ్చర్య పడక్కర్లేదు.

శ్రీవారు ఇంటికి ఆలస్యంగా వచ్చారనో, శ్రీమతి పొరిగింటి పుల్లమ్మతో మాట్లాడుతూ శ్రీవారి రాకను గమనించలేదనో మొదలైన తగవు, చివరికి వారిమధ్య పెద్ద అగాధాన్ని సృష్టించి వారి దాంపత్యానికే ముప్పు తెచ్చిందని వింటే నిజంగా నమ్మబుద్ధి కూడకాదు. కాని అసహజమని కొట్టిపారెయ్యలేరు.

మనసెంత మంచిగా ఉన్నా, ఎదురుద్దేశం లేకపోయినా మామూలుగా అన్నమాటే ఒకొక్క ప్పుడు ఘాటుగా ఎదుటివారికి భయంకరంగా విని పించి మంచిలోనే చెడ్డ తోస్తుంది అలాంటి దుర్ముహూర్తంలో "నేం చెడ్డగా అన్నానా?" అంటూ ఎదుటి వ్యక్తితో తర్కానికి దిగేబదులు ఒక్క నిముషం మనసును జోకొట్టి, ఓర్పు వహించడం ఇంటికీ వంటికీ కూడ మంచిది.

వెతుక్కుంటే కలహానికు కావలసినన్ని కారణాలు కనిపిస్తాయి. కాని వాటివల్ల లాభం కలుగుతుందన్న మాట కల్ల. మనసు కుదుట పడ్డాక "అరె అంత చిన్న విషయానికే అనవసరంగా నోరు పారేసుకున్నానే" అని ఆత్మ పరీక్ష చేసుకొని సిగ్గు పడాల్సి వస్తుందని మాత్రం చెప్పొచ్చు.

ఏ విషయమైనా సుఖ్నాగా ఉన్నప్పుడే అందుకు సంబంధించిన వ్యక్తుల గౌరవం నిలచేది ఎంత భార్యా భర్తలైనా, తల్లీ బిడ్డలైనా, అన్నదమ్ములైనా ఏదో ఒక సమయంలో తెలిసో తెలియకో ఒకరి మనసు ఇంకొకరు నొప్పించడం జరుగుతుంది. ఎదుటి వ్యక్తి, తను కానప్పుడు అన్ని విషయాల్లో ఏకీభావం కలుగుతుందని ఎలా అనుకోగలం?

మూడవ వ్యక్తి జోక్యం లేనంతవరకూ సాధారణంగా ఇద్దరిమధ్య వచ్చే అపార్థాలు అంతటితోనే ముగిసిపోతాయి. నలుగురినోట్లో పడ్డాక ఏ విషయమైనా వ్యక్తుల మధ్య పట్టుదలను పెంపొందిస్తుందేకాని తగ్గించదు. కనుక వీలైనంతవరకు ఏ విషయంలో అపార్థాలు వచ్చినా అందుకు సంబంధించిన వ్యక్తులే నేర్పుగా పరిష్కరించుకుంటే మంచిది. పంతాలకు పోవడంకన్నా, శాంతి సౌఖ్యాలు ముఖ్యం కదా!

కలతలూ, కల్లోలాలు నిలచేది కొద్దిసేపే కాని ఆ క్షణంలో ఓర్పు కోల్పోయి అనేసిన మాటలు శాశ్వతంగా నిలచిపోతాయి మనసు బాధపడ్డా, గాయపడ్డా, కాలమే మంచి ఔషధం ఒకటి రెండు రోజులు మౌనంగాఉండిపోతే సూదంటురాయిల్లా మీరే ముఖభావాన్ని మూలాలకు నెట్టి సర్దుకుపోగల బలాన్ని సంపాదిస్తారు ఎదుటి వ్యక్తి కూడ అదే స్థితికి వచ్చి ఉంటే సమస్య పరిష్కారమైనట్టే. ఎటొచ్చి అన్ని వేళల్లో ఈ అస్త్రం ఉపయోగపడేనా అన్నదే ప్రశ్న.

సంసారమన్నాక ఏవో చిన్న చిన్న ఒడుదుడుకులు రాకమానవు. కాని ఈ అపార్థాలే అనర్థాలకు దారితీయకుండా చూసుకోవడం ఎంతేనా అవసరం. అందుకు కావలసిన నేర్పూ, ఓర్పులతోపాటు పరిస్థితులను అర్థం చేసుకోగల సామర్థ్యం, అనుకూలంగా మార్చుకోగల లౌక్యం కూడ చాల ముఖ్యం.

నిత్యం మన ఇళ్ళలో తలెత్తే సమస్యలను మనం పరిష్కరించుకోవాలేకాని, అదేపనిగ ఉన్నవీ, లేనివి కల్పించుకుంటూ పైవారికి చెప్పుకుంటూ మనమీద మనమే జాలి పడుతూ, ఎదుటివారి సానుభూతికోసం ఆశ చూపడం కొద్దిగా ఆలోచిస్తే అనాగరికంగా కనిపిస్తుంది శాంతి, శాంతి అంటూ దేశాలే గోల పెడుతున్న ఈ యుగంలో మన ఇంటి శాంతిని మనమే దూరం చేసుకొని అనర్థాలు తెచ్చుకోవడం అవివేకం కాదంటారా?

సహజ స్వభావాలనుండి తప్పుకోవడమన్నది మానవమాత్రులమైన మనకి సులభసాధ్యంకాదు. అపార్థాలు, అశాంతి, కోపాలు, తాపాలు అందరికీ అనుభవమే. ఒకొక్క సమయంలో సహనం కోల్పోయి ప్రవర్తించినా అసహజంకాదు కాని, తనే సర్వస్వంగా భావించి, ఆదరించి ప్రేమించిన వ్యక్తినే చిన్న విషయంలో అపార్థం చేసుకొని అసహ్యం పెంచుకున్నామన్నప్పుడు మనసు చూసి మనమే ఆశ్చర్యపడాల్సి ఉంటుంది. చీకటి వచ్చినప్పుడే దీపాలు అవసరమైనట్టు అపార్థాలు తలెత్తించినప్పుడే ఓర్పు, సహనం అవసరపడతాయని కూడ ఎందుకు మర్చిపోతామో అర్థంకాదు.

ప్రతివారూ, పరిస్థితులకు బానిసలే కావాలని ఎవ్వరూ కలతలు తెచ్చుకోరన్నదీ సత్యమే. కాని అనుకోకుండా ఒకొక్కప్పుడు తగవొకందుకు మొదలై పరిణామా లింకొక రూపు దాలుస్తాయి. ఏ విషయమైనా శృతిమించి రాగాన పడకముందే మనం ఏమైనా చెయ్యగలిగింది ఉంటుంది. మన చేతుల్లోంచి జారిపోయాక భారం భగవంతునకే వదిలిపెట్టాలి. అటువంటి విషమ పరిస్థితి రాకుండా చూసుకోవడం కనీసం ప్రయత్నించడం బాధ్యత గల ప్రతి గృహిణి తన ధర్మంగా భావిస్తుందని తలుస్తాను

శ్రీమతి చిత్రాల దుర్గాంబ ★

వనితావాణి

రెండు సమస్యలు

"రెండు సమస్యలు" అను వ్యాసము ఎంతో సమంజసముగా ఉన్నది "ఏవస్తువుధర ఎక్కువగా ఉందో, అది ప్రజలు వాడటం మానేస్తే ధరలు వాటంతటవే తగ్గుతాయి" అని పెద్దలని చక్కని సలహా ఇచ్చారు రచయిత్రి క్రింది ఉద్యోగస్థులు పై ఉద్యోగస్థుల దయా వీక్షణములకై వారి జీవితములను 'అవినీతి' పేరిట కళంకము చేసుకొనుట అత్యంత హృదయ విదారకమైన సంగతి. అవినీతి పరాయణులగు పెద్ద ఉద్యోగస్థులకు ఈ వ్యాసము చక్కటి గుణపాఠము నేర్పగలదని ఆశించుచున్నాను.

ఎస్. రాజ్యలక్ష్మి (ఉల్లిపాలెం)

* * *

"ఎటువంటి సమస్యలైనా సామాన్య పేద కుటుంబాలలోనే అధికంగా ఎదుర్కోవలసి వస్తున్నది" అన్నది అక్షరాలా నిజం. భాగ్యవంతులైన అమ్మాయిలకున్నంత అవకాశాలు సామాన్య కుటుంబాలలో వాళ్ళకి అసాధ్యం. సామాన్య కుటుంబాలలోని ఆడపిల్లలు, సామాన్య సంతోషాలే పొందలేరు సరిగదా, వాళ్ళని ఇంకా అణగ ద్రొక్కాలని చూస్తుంటారు చుట్టూ ఉన్న అమ్మలక్కలు.

ఇన్ని సమస్యలలో కొద్ది సంతోషానికే మొకం వాచే కన్యలు, ఇంకా చాలదన్నట్లుగా తల్లి, తండ్రులు (ముఖ్యంగా తల్లి) ప్రతీ రోజూ, ప్రతిక్షణం "మధ్య తరగతి కుటుంబాలలో ఆడపిల్లగా పుట్టడం" ఎంత దౌర్భాగ్యమో జ్ఞాపకం చేస్తుంటారు.

పైకి మామూలుగా ఉన్నా అటువంటి స్థితిలో విలాసకరమైన నూహలకు వాళ్ళెంత దూరంగో ఉంటారో ఆలోచిస్తే తెలుస్తుంది అందువల్లనే నేమో జీవితం విలువలు త్వరగా గ్రహించి జాగ్రత్త వహిస్తారు.

వివరించి వ్రాసిన రచయిత్రి గారికి నా అభివందనలు తెలియ జేస్తున్నాను

కుమారి కాకర్లపూడి జయలక్ష్మి (రాజమండ్రి) ★

మీ చర్మానికి తగినది

నివియా



ఇదే మీ చర్మానికి కావలసినది

నివియా క్రీమ్‌లో "యూసెరైట్" — అద్వితీయమైన, సహజ ప్రకృతి పదార్థము వంటిది ఉన్నది. రోజూ స్నానం వల్లను, ఎండ, వాన, గాలిలో తిరుగుచుండుట వల్లను గోల్పోవునట్టి మీ చర్మమందలి చమురులను అది సమకూర్చుతుంది. నివియా మీ చర్మాన్ని, మృదువుగాను, యౌవనయుతమైన ఆరోగ్య వంతంగాను వుంచుతుంది. మీ చర్మానికి వాడదగినది. నివియా. ఇప్పుడే!

నివియా — వివిధోపయుక్తమైన క్రీమ్.

S&N




Vijaya C-248 -TEL

ఇండియాలో సోల డిస్ట్రిబ్యూటర్లు: జె. ఎల. మారిసన్, సన & జోన్స (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్.
పోస్టు బాక్సు నెం. 1746, బొంబాయి-1

ఉషావళి వచ్చింది - తిమిరావళి విచ్చింది

బి. లక్ష్మణరాజు



"తమ్ముడూ! పార్వతి తన [illegible] కివ్వదట. భిక్షించు కున్నాను. ఈ విష యంలో నాగేశ్వరంకూ, పార్వతికీ— దినమూ కొట్లాటే. ఇక నా సంగతి చెప్పవలసిన పనే లేదు. వారని కొకమారైనా, మా ఇరువురికీ బాహాబాహీ, కవాకని. ఆమె పట్టుదలేమిటో! ఎందుకో? ఎవరికీ అర్థంగాకుండా ఉంది. బహుశా! మేము బీదవాళ్ళం, భవిష్యత్తులో నా పోషిగా బ్రతుకుతావునే సందేహమేమో! ఆ మాటకొస్తే, తాను మాత్రం నీ ఆస్తి సంక్రమించకపోతే ఇంత గొప్పదయ్యేదేంటి? రెండు బస్సులు సంపాదించుకుని ఒక మేడ కట్టు కున్నంత మాత్రాన ఇంటి ఆడబిడ్డను ఇన్నే దూరం చేసుకుంటుందా? ఇంతకూ ఎవరినే దేముంది? అంతా నా కర్మ!

మాకుండానికి తండ్రి ఇచ్చినా మేనమామలు ఉన్నారుకదా! అనుకుంటే నీవు అన్నీ త్యజించిన సన్యాసి వైతివి! తమ్ముడు జాలావా! అభిమాన మున్నా అలి ముందు నాలుక లేనివాడైనాడు. ఒక వేళ ఉన్నాగబగా అరవడానికి ఆవిడను వాళ్ళ నావ మోదడానికీ తప్ప కార్యసాధనకు పనికిరాకుండా ఉంది. ఇంతకూ నీవు ఈ దీపావళికి తప్పక రావాలి పేతను ముకుందానికి ఇవ్వడమా? లేదా? అనేది తేల్చిపోవాలి. నీకెంత నిస్సంగత్వమున్నా, ఈ విష యంలో జోక్యం కల్గించుకొని, అటో ఇటో తేల్చి పోపోతివా నే చెప్పుడూ కంట తడిపెట్టుకుంటూ ఉంటాను ఆడబిడ్డ కంట తడిబెట్టడము, సన్యాసు లకు గానీ, గృహస్థులకు గానీ, ఎవరికైనా సరే! మంచిదిగాదు ఈ సంవత్సరం దీపావళికి మాత్రం నీ వెక్కడున్నా రాక తప్పదు. రావాలి. ఇట్లు,

మీ అక్కయ్య,

సుభద్ర."

గ్రామైక రాత్రంగా ఉత్తరదేశమంతా, మూడో మారు పర్యటించి తిరుపతిలోని మహంతు మఠం చేరుకున్న, చిన్మయానందానికి, రెండోనాడు ఉద యాన్నే, కపిలతీర్థానికి, స్నానానికి బయలుదేరు తుండగా, "ఈ ఉత్తరంమీదే కాబోలు! వచ్చి దాదాపు ఒక మాసం కావస్తున్నది" అంటూ ఎవరో ఒక కవరును చేత బెట్టారు.

కవరుమీది అక్షరాల వంకరం జూచి అక్కయ్య వ్రాసి ఉంటుంది గనుకొని చింపి చదువుకున్నాడు చిన్మయానందం. తర్వాత నవ్వుకున్నాడు కూడ. "అక్కయ్య నన్ను బెదిరిస్తున్నది. దీపావళికి వెళ్ళ కుంటే కంట తడి బెట్టుకుంటుందట. ఆడబిడ్డ కంటతడి సన్యాసులకూ క్షేమంకాదట! అక్కయ్యా నా కెందులకమ్మా! ఈ కుటుంబ జంజాటం! ఏమిటో ఈశ్వరమాయ! ఎంత నిర్మమకారంగా ఉన్నా, అంతరాంతరాల్లో ఏదో కదలిక రావే వస్తూ ఉంటుంది."

చదివిన ఉత్తరాన్ని మడచి చేతబట్టుకునే చిన్మయానందం కపిల తీర్థం దారి బట్టాడు.

* * *

పిడుకొండలనాని దయారసంలా, ధాతుపుష్కల మైన నీటిపూరం, మాంజిష్ఠ వర్ణంలో 'ధారా పాతంగా, కపిలతీర్థ పరిసరం నుండి మహా వినా దంతో క్రిందకు దిగజారుతూ ఉంటుంది. అది గ్రీష్మమాసం కావడంతో వర్షాలు బాగా ఆరంభ

[illegible] శ్రీ రాజాలంటే మహా ప్రీతి. చిన్మయానందం కదిలే సమయానికి ఒక కారు పెంపులు గోవిందరాజ స్వాముల శ్రీచరణాలు స్పృశించి, పాదమంగా శేష, శైలాన్ని అధిరోహించుతూ వెళ్ళి శ్రీపతి దివ్య చరణారవిందాలపై కుంభాభిషేకపూర్వకంగా మొక కరిల్లింది.

చిన్మయానందం జీర్ణ రామాలయం వరకు జల్లుల క్రిందనే నడచాడు. జల్లు వెలిసినప్పటి నుండి అతని బుర్రలో ఆలోచనాపరంపరలు పుంఖానుపుంఖంగా రావడం ప్రారంభించాయి. ఆపై అర్ధ క్రోసు మేర నడచి కపిలర్షి ఆవాసం చేరేవరకు, ఆలోచనాబలంతో, అతని శిరస్సే గాక పాదాగ్రాల వరకూ, శరీరమంతా వేడెక్కిపోయింది. కపిలఋషి ఆలయ ప్రాంగణ పార్శ్వ జలాధారా పాతంలో తలదూర్చి స్నపితుడయ్యేదాకా, అతని శరీరోష్ణోగ్రత ఉపశమించలేదు.

"పరమేశ్వరా! ముర్రివితప్త బ్రహ్మాండ వ్యక్తిమైనట్టు, నాకు ఇంటిని గురించిన అభిప్రాయ లేశము ఏది మనస్సులో బడ్డా విపరీతంగా పెరిగి కూచుంటుంది. ఏమీ తోచనీయకుండా చేస్తుంది. ఏండ్లు పదేకొద్దీ శరీరము ఒంగిపోవడము తప్ప మనస్సు మాత్రం అందుబాటులోకి రాకుండా ఉంది. బంధాన్ని నేను 'తెంచుకున్నాను' అను కుంటున్నానే గాని, అది తెగలేదు. ఎక్కడో తగు ల్కొనే ఉంది. కాకుంటే, పార్వతి తన కూతురును ముకుందానికిస్తే నా కెందుకు? ఇవ్వకుంటే నా కెందుకు? అక్కయ్య నా కెందుకు ఉత్తరం వ్రాయాలి? ఈ సమస్య నేనెలా పరిష్కరించ గలను? రెండు పుష్కరాలనుండి కాషాయ వస్త్రాలు ధరిస్తున్నాను. మెడలో రుద్రాక్ష మాలలు! చేతిలో జపమాలలు! ఎంత జపం చేసినా, ఎన్ని తీర్థాలు సేవించినా, మనస్సుల కెందులకు శాంతి లభించదు? ఎక్కడో! ఏమూలనో! ఏకాకినిగా, అనామకంగా, అనదృతంగా— చావాలను కున్నా చావనివ్వదే! ఏమిటో ఉత్తరాలు! ఏమిటో సమాధానాలు! "హా కపిలర్షీ! విఘ్నస్వరూపా! నామనస్సుకు ఔత్త్యౌషధము ప్రసాదించు ప్రభూ!"

దేవళంలో ఒక ప్రక్క చేతులు జోడించుకొని రాతివిగ్రహంలా, చలనం లేనట్లు నిల్చున్నా చిన్మయానందాన్ని పురోహితుడు "ప్రసాదం పుచ్చు కోండి. వచ్చేవారు వస్తూ ఉండాలి. పోయ్యేవారు పోతూ ఉండాలి. అలాగే నిల్చుంటే ఆగంతుక భక్త జనా ళికి అవరోధం కదా?" అనడంతో అతడు పున లోకంలో బడ్డాడు.

నారికేళఫల శకలం ప్రసాదంగా పుచ్చుకొని పర ధ్యానంగా వస్తూ ఉంటే, ఒక పోతు కోతి ఎదురు పడి ఆదాటు, చిన్మయానందం చేతిలోని టెంకాయ ముక్కను లాక్కొపోయి ఇకిలించుకుంటూ ఎదు రుంగానే కూర్చొని తిన మొదలెట్టింది. చిన్మయా నందం కపికులాని జ చి నవ్వుతూ మెట్లు దిగి మరో న్ముఖుడైనాడు. అతడు భావనారణ్యమును మెదడులో చుట్టలు చుట్టలుగా చుట్టుకుంటూనే నడచివచ్చి తన ఆవాసపు నడవలో కూలబడ్డాడు.

చిన్మయానందం మొదటి పేరు శ్రీకంఠం. చిన్నప్పుడు శ్రీకంఠానికి కంఠం మాత్రమే

[illegible] చిన్మయానందం శ్రీకంఠానికి కం[illegible] పై భాగమంతా పల్లటి మచ్చలు. అంటే ముఖమూ, నిండ గుంతలుబడ్డ పల్లటి స్ఫోటకపు మచ్చలు. మిగతా శరీరమంతా పండబారిన గోధుమవన్నె. అక్క సుభద్ర అంటే ఈతనికి ఎనలేని అభిమానమూ— ప్రేమ. తనకంటే పది సంవత్సరాలు పెద్దది కావడంతో అతనికి స్ఫోటకం పోసినప్పుడు రాత్రిం బవళ్లు మేల్కొని తమ్ముని కాపాడుకుంది. అంతే గాక అన్నదమ్ము లిరువురి చదువులకు భర్త సహ కారయ్యుతో ఆర్థికంగా ఎక్కువ సాయం చేయించింది. అందువల్ల శ్రీకంఠం అక్కగారి ఉదారత్వాన్ని ఎక్కు వగా స్మరించుకునేవాడు.

శ్రీకంఠానికి ముఖంలో మచ్చలు తప్ప మిగతా అవయవాల్లో ఏమీ వక్రంలేదు. చదువుకున్నంత కాలం అతని బుర్ర నిర్వక్రంగానే పనచేసింది. అట్లని చదువేమీ చిన్నదికాదు. తక్కువదిగాదు. బి. ఏ. లో లెక్కలు అభిమానంగా తీసికొని ప్యాస య్యాడు. మద్రాసు కళాశాలలో అధ్యాపకుల దృష్టి నాకర్షించిన వ్యుత్పన్న విద్యార్థిగానే పేరా మణి అయినాడు. ఆ కళాశాల తనకేగాక తన తమ్మునికిన్నీ విద్యాదానం ప్రసాదించింది. తాను బి. ఏ. రెండవ సంవత్సరం చదివేప్పుడు వాని త్వరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ములో నుండేవాడు.

ఈ అన్నదమ్ము లిరువురు చదువుల సంగతి నిలాగున్నా అప్పటి దేశహిత కార్యకలాపాల్లో తప్పక పాల్గొనేవారు. అప్పటికి మనకింకా స్వాతంత్ర్యం రాలేదు కాబట్టి దానికొరకై ఆందోళనలూ— సత్యాగ్రహాలు, విదేశీ వస్తు బహిష్కరణోద్యమాలూ సాగుతూ ఉండేవి

శ్రీకంఠానికి మొదటినుండి అందరినుండి వేర్పరుపదగిన కొన్ని గుణా లుండేవి. యథార్థాన్ని ఎంత కటువుగా నున్నాసరే! ఇతరులకు తెలియ జేయడం, మనస్సును నిష్కల్మషంగా ఉయుట పెట్టడం— అప్పుడప్పుడు పిచక బను గోల్పోవడం ఈ గుణాలే అతన్ని ఒకసారి రిటైర్డు సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖరానికి పరిచయము జేశాయి.

ఆనాడు విదేశీ వస్త్ర బహిష్కరణకై పికె టింగు జరుగుతూ ఉండింది. కళాశాల విద్యార్థు లందరు జట్లు జట్లుగా విడిపోయి వివిధ వీధుల్లో దుకాణాలముందు నిల్చున్నారు. శ్రీకంఠం కూడ ఒక వస్త్రాలయంముందు నిల్చొని మిల్లు వస్త్రా లను కొనవద్దని వచ్చేవారిని వినయ పూర్వకంగా అవరోధిస్తున్నాడు. ఆగంతుకుల్లో ఆనాడు చంద్ర శేఖరం అతని కూతురు పార్వతి ఉన్నారు. అంద రికివలెనే శ్రీకంఠం, చంద్రశేఖరాన్ని మిల్లు వస్త్రాలు కొనవద్దని ఎంతో వినయంగా ప్రతి మాలాడు. అతడు కొనకుండ తిరిగి పోవడానికీ సమ్మతించాడుగాని పార్వతి సమ్మతించలేదు. అప్పటి కామె వయస్సు పదిహేడు సంవత్సరాల మాత్రమే. పార్వతి తన కళాశాలలోనే చదివేదని శ్రీకంఠానికి తెలుసు "అన్ని తెలిసిన మీ రిలా విదేశీ వస్త్రాలు కొవాలని పట్టుపట్టడం భావ్యంకాదు" శ్రీకంఠం పార్వతిముందు నిల్చొని చెప్పాడు.

"ఆ మంచి—చెడ్డ నాకన్నీ తెలుసు. నీ అంత

దీపావళి వచ్చింది-

[illegible] ందిం.

"మీకు జ్ఞానంలేదని ఎవరంటారు? విజ్ఞానులైనా ఎదుటవారి వాదాల్లోని సత్యాన్ని గమనిస్తారు" శ్రీకంఠం ఈ మాట అనేసరికి ప్రక్కనున్నవాళ్ళు ఫక్కుమన్నారు. ఆ నవ్వుతో పార్వతికి ఆక్రోశం పెరిగింది.

"ఔను. నేను మూర్ఖురాలనే. ఇలాంటి మూర్ఖులను అవరోధించేవారు పరమ మూర్ఖులు." పార్వతి నవ్విన విద్యార్థి బృందాన్ని జూచి అనింది.

"ఔహౌను. పరమ మూర్ఖులే" వారింకా నవ్వుతున్నారు. పార్వతి ఆగ్రహావేశాలు మరోమెట్టు పైకెక్కాయి.

"ఇంతకూ మీ రెవ్వరు మమ్మాపడానికి? మా ధర్మం మేము కాని తీర్తాము. మాకు విదేశీ వస్తువులే నచ్చాయి."

"వస్త్రాలేగాదు. వారి పాలన కూడ వచ్చిందను కుంటాను" గుంపులోనుండి ఎవడో అన్నాడు.

"ఔను. వచ్చింది. ఏం చేస్తావేమిటి?" పార్వతి పిడికిలి బిగించి ఎదురు ప్రశ్న వేసింది.

"మీరిలా ఆంగ్ల మానసిక పుత్రికల్లా ప్రవర్తిస్తుంటే ఎవరేం చేస్తారు?" శ్రీకంఠం మెల్లగానే అన్నాడు.

"ఆ మహా మీరు గాంధి మహాత్ముని భక్తులైనట్లు" పార్వతి శ్రీకంఠం ముఖాన్ని సూటిగా జూచి హేళనగా అంది.

చంద్రశేఖరానికి ఈ వాద ప్రతివాదాలు ముఖముఖీ ప్రశ్నలు నచ్చాయేమో! చిరునవ్వుతో వింటూ నిలబడ్డాడు. అతని కెందుకో స్ఫోటకాంకితమైన శ్రీకంఠం మోము నచ్చింది.

"మనతో మనకు వాదాలెందుకు? తమరిని కొనవద్దని మా ప్రార్థన" మరల శ్రీకంఠం అందుకున్నాడు.

"కొంటే ఏం చేస్తారని మా ప్రశ్న?" పార్వతి గట్టిగానే అడిగింది.

"మీలాంటి వారికి ప్రార్థనలు—పనికి రావను కుంటాను" శ్రీకంఠం కొంచం చిరాగ్గా అన్నాడు.

"అంటే?"

"ఏమీలేదు. మేమెంత ప్రార్థించినా మీరు వినడంలేదు. కొనండి చూదాము" శ్రీకంఠం గళం లోనే గాదు. కన్నుల్లో గూడ కఠినత్వ మగుపించింది. ముఖం జేవురించింది—నల్లని స్ఫోటకపు బిందువులు ఎర్రనై అంగార కణాల్లా మెరశాయి.

పరిస్థితు లవగతం చేసికొన్న చంద్రశేఖరం కూతుర్ని వారించాడు. "పద పార్వతీ! వారంతగా అవరోధిస్తూ ఉంటే మనం కొనడం సమంజసం గాదు." ఇష్టం లేకున్నా పార్వతి రిక్త హస్తాలతో తండ్రివెంట కదిలిపోయింది. "అభిమాన దెబ్బ తినిందిగదా!" యని లోలోన కుళ్ళిపోయింది.

ఈ సంఘటన జరిగిన పిదప మూడు మాసాల దాక, శ్రీకంఠం కళాశాలలో ఉల్లాసంగనే కన్పించాడు. తర్వాత అతనిలో హఠాత్తుగా మార్పు వచ్చింది. ఏ కార్యకలాపాల్లో పాల్గొనేవాడుగాదు. తానేమిటో? తన చదువేమిటో? రాను రాను అతనిలో పరిశుభ్రత కూడ లోపించింది. ఏదో ఆలోచిస్తూ ఉండేవాడు. మిత్రులందరు "ఏం శ్రీకంఠం సగానివైపోయ్యా వేమయ్యా! ఈ అప్రస్తు సన్యాసికి గారణ మేమిటో?" అని పరిహాసం జేసేవారు. అతనినుండి సమాధానం వస్తేనా?

తర్వాత కొద్దికాలానికే తాను కాషాయం పుచ్చుకొని అందరికీ దూరమయ్యాడు. శ్రీకంఠం సన్యాసం పుచ్చుకొన్నది ఎందుకైంది ఎవరికీ తెలియదు. బహుశా పార్వతికి తెలుసునేమో!

* * *

పాపం సుభద్ర దురదృష్టవంతురాలని చెప్పాలి. లేకలేక పదిహేనేండ్లకు కడుపు ఫలిస్తున్నది కదా! అని సంతపిస్తూ ఉంటే, ముకుందం గర్భంలో మూన్నెళ్ళ పిండంగా ఉన్నప్పుడే, ఆమె భర్త శంకరయ్య గుండెజబ్బుతో భూలోకబంధం తెంచుకొని పోయ్యాడు. ముకుందం భూమిమీద పడేసరికి సుభద్ర విధవగా ఉండింది. తానెంత మంచిదైనా లోకం పూరుకుంటుందా? ముకుందాన్ని అందరూ విధవ కుమారు డనేవారు. కన్నులకు గట్టినట్లు సత్యము గనపడుతున్నా "సుభద్ర కళంకిని గాదు గదా!" అని ప్రశ్నించుకొనేవారు చాటుమాటుగా కొందరు లేకలేరు.

విధి లిఖితం గాకపోయినా మూర్ఖసంఘం సుభద్ర కాపాదించిన కళంకము తుడిచివేయాలని శ్రీకంఠం పట్టుదల. కాని, అతడు మేనల్లుడు రెండేండ్ల పసి కూనగా ఉన్నప్పుడే సన్యాసి గావలసి వచ్చింది. తానెంత ముక్తసంగుడైనా శ్రీకంఠానికి అక్క సుభద్రపై మమకారమూ, జాలీ—పోలేదు. అందుకే సన్యాసిగా మారిన తర్వాత తానెక్కడుండేదీ ఎవరికీ తెల్పలేదు. సుభద్రకు మాత్రం వ్రాశాడు. "అక్కయ్యా! నేను ఎక్కడున్నా, ఎట్లున్నా బ్రతికి ఉన్నంతవరకు మనసు నీ సుఖమే కోరుకుంటుందమ్మా! నీ క్షేమ సమాచారాలు అప్పుడప్పుడూ తెల్పుతూ ఉండు" అంటూ తిరుపతిలోని మహంతు ధర్మసత్రం చిరునామా నిచ్చాడు.


సత్రపు నడవలో కూర్చొని ఆలోచించే చిన్మయానందానికి పార్వతి ముకుందుని పుట్టుపు శంకించి సీతను ఇవ్వనంటున్నదేమో!" అనే వూహ తటుక్కున మెరసింది. ఈ భావన మనస్సులో పడేసరికి అతడు వణికిపోయ్యాడు. ఆపాదమస్తకం చెమట పట్టింది. ఇదే నిజమైతే పార్వతి మా కుటుంబానికి ఎంతో ద్రోహం చేస్తున్నదనే చెప్పాలి. నామీదగల కసి చివరదాకా మా వారిపై కూడ తీర్చుకుంటున్నది. లేకుంటే అస్తమానం తమ్మునితో ఎందుకు పోట్లాడుతూ ఉంటుంది? అక్కయ్యతో బాహాబాహి, కచాకచి, ఎందు కొతూ ఉంటుంది? ఎలాగైనా ఈ దీపావళికి పెళ్ళి విషయం తేల్చుకురాక తప్పదు. అయినవారే అక్కయ్యను నిరాదరిస్తే, పరాయివారు ఆదరిస్తారా?"

ఇంటికి వెళ్ళాలనే ఒక నిశ్చయానికి వచ్చేసరికి చిన్మయానందానికి ఒంటిలో ఒక రకమైన జవసత్వాలు వచ్చాయి. చివాలున లేచి అటూ—ఇటూ పచారు చేశాడు. 'ఇరువదినాల్గు సంవత్సరాలకు తడవుగా గృహోన్ముఖుడ నవుతున్నాను. నన్నెవరైనా గుర్తిస్తారో లేదో? ఇంతకూ నన్ను ఫలానా వాడని తెలుసుకోడానికి అందరూ నానా హంగామా పడతారు. ప్రయాణానికి నేనేమి సర్దుకోవాలి? సన్యాసికి నాకే మున్నవి సర్దుకుండేవి? భగవంతుని చిద్విలాసం! ఇంతకాలానికి నాకు ఇంటిపై ధ్యాస కలిగించాడు." చిన్మయానందం స్మేరాంకురవదనుడై బయటకు నడిచాడు.

* * *

"ఏమండీ! బావగారు వచ్చారటగా! ఈదినం వారు మన యింటికి రావచ్చు. బస్సుకు చెక్కింగుకు పోవడం మానేసెయ్యండి. ఒక్కనాడైనా ఇంటిలో కాలు నిల్పకుండా సంవత్సరం పొడవునా ఒకే పని!"

నాగేశ్వరానికి రెండు బస్సు లున్నాయి. వానిని పర్యవేక్షిస్తూ ఉండడమే అతని పని. ఇంటర్ ప్యాసైన తర్వాత అతడు చదువు మానేశాడు.



[illegible] సంపారియై పోయాడు.

ఎన్నడూ తన్ను గురించి ఆర్ద్రంగా మాట్లా డని పార్వతి ఆదినము డ్యూటీకి పోవద్దని పాను భూతిగా అవరోధించడంతో నాగేశ్వరం లోలోపల పులకితుడై 'సరే' అన్నాడు.

పార్వతిబావకు మర్యాద చెయ్యడానికి అన్ని ఏర్పాట్లూ చేసింది. స్వయంగా టిఫిన్ సంసిద్ధం చేసి ఉంచింది. ఉదయం 7—30 గంటల నుండి బావకొరకు ఎదురుచూస్తూ గడుపుతున్నది.

"పాపము నావల్ల అన్ని సుఖాలకు దూరమై సన్యాసియై పోయారు. రవ్వంత కూడ స్వార్థం లేకుండా ఆస్తి తమ్ముని కప్పగించి దేశద్రిమ్మరిగా కాలం గడుపుతున్నారు. వారి ఆత్మ ఎంత ద్రవించి పోతున్నదో! చేసిన పాపానికి ప్రాయశ్చిత్తంగా జీవిత మంతా, అశాంతితో—చిరాకుతో నేను చస్తున్నాను."

ఇంతలో ఆమె ఆలోచనలను భంగపరుస్తూ సీత పరిగెత్తుకుంటూ వచ్చింది. "అమ్మా ! అత్తయ్య వస్తున్నది. వెంట బావ కూడ ఉన్నాడు." అంది.

"నీకు బావే కన్పించాడన్నమాట" పార్వతి నవ్వింది.

"నాన్నగారు కూడ వెంట నున్నారమ్మా ! ఆ సన్యాసి పెద్దనాన్నగారేనా ?"

పార్వతి హృదయంనుండి ఉత్సుకత విజృంభిం చింది. వెంటనే చూడడమా? అనేకాతరత్వమూ చేరింది. ఎదురుగా ఉండడం భావ్యం కాదనుకుంది ప్రక్కగూటిలో చినిగిన పుస్తకమేదో ఉంటే తీసికొని వంటింటిలోనికి వెళ్ళింది. పేజీలు తిరగ వేస్తూఉంటే ఆమె కన్నులు హఠాత్తుగా భారత పీఠులనే శీర్షికవద్ద ఆగిపోయ్యాయి.

"ఒరులే యవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగుదా
నొరులకు నవి సేయకునికి
బరాయణము పరమ ధర్మ పథములకెల్లన్"

ఈ పద్యం చదువడముతో పార్వతికి ఇరువది నాల్గు సంవత్సరాలనాటి అనుభూతి మెదడులో తళుక్కున మెరిసింది. తండ్రి చంద్రశేఖరం సహృదయంతో మందలించినట్లు ప్రత్యక్షమై నాడు.

"ఇంటికి వచ్చిన వారిని ఇలాగేనా పార్వతి! మర్యాద చేసేది?— నీ చర్యకు శ్రీకంఠం ఎంత మనస్సు నొచ్చుకొని ఉంటాడు? పెండ్లిచూపుల కని రమ్మని అతన్ని ముఖం ముందేనా నిందిం చేది?"

"ఎవరు రమ్మన్నారు? మీరే రమ్మని వ్రాశారు"

"వ్రాసేముందు నీకు తెల్పానుగా?"

"నేను ఈతడనుకోలేదు."

"ఎవరైనాగాని వచ్చిన వారిని మర్యాద చేయడం నేర్చుకోవాలి. నీ వన్నట్లే నిన్నూ ఆతడని ఉంటే ఇంటర్ చదువుతున్నావు. ఆమాత్రం తెలీదూ? ఎందుకైనా మంచిది 'ఒరులే యవి యొనరిం చిన' అనే పద్యం జ్ఞాపకముంచుకో."

"ఆ నీతులకేం- ఎన్నైనా చెప్పవచ్చు ఎక్కడ పడితే అక్కడే ఉంటాయి. అతడు మాత్రం వేరు మీరవచ్చునా ఏమిటి?

[illegible]

"చిన్న తమ్ముడు మేడ దర్జాగా కట్టించినాడు. వాని కండ్లకు నే నిప్పుడు గన్పించడములేదు."

"ఎందుకు కన్పించవే అక్కా" అనే మాటలు విన్పించాయి.

"ఆ శబ్దం శ్రీకంఠందే. కాదు. కాదు. బావగారిది" పార్వతి మఱ లోకంలో పడింది.

"అక్కయ్యా! సీత ఏది? ఇటు రావమ్మా! పెదనాన్నగారి పాదాలకు నమస్కరించాలి." నాగే శ్వరం కూతురును పిల్చాడు

చిన్మయానందం తలెత్తి సీతను జూచాడు. ఒక్క నిమేషం అతని ఒళ్ళంతా జలదరించింది. "అంతా ఆనాడు చంద్రశేఖరం ఇంటిలో జూచిన పార్వతే." అతని మనస్సు రెండున్నర దశాబ్దాల వెనక్కు పరుగెత్తింది. తన పాదాలకు మ్రొక్కరిల్లిన సీతను "ఇష్ట ఫల ప్రాప్తిరస్తు" అని దీవించాడే గాని స్తబ్ధుడులా నిలబడ్డాడు తమ్మునివెంట ఏలాగో మేడనెక్కిపోయి కుర్చీలో కూర్చున్నాడు నాగేశ్వరం ఎప్పుడు మేడ దిగిపోయింది గమనిం చనేలేదు. అతని మనస్సులో ఆనాటి సంఘటన మెదలుతూనే ఉంది.

తల్లి : (డాక్టర్ తో) రోజూ 9 గంటలకు మా అబ్బాయికి కడుపు నొప్పి వస్తూ వుంటుంది.

డాక్టర్. ఆదివారం కూడానా?

తల్లి : ఎందుకలా అడుగుతున్నారు?

డాక్టర్ : ఆ రోజు బడిలేదు కదా.

పి. ఉపేంద్రబోస్ (మద్రాసు)

"ఏదో భావావేశంలో తమ హస్తాన్ని తెలియ కుండ స్పృశించాను. అన్యథా భావించకండి. నా కెలాంటి దురుద్దేశమూలేదు" శ్రీకంఠం భయ ముతో అంటున్నాడు.

"ఛీ! నీ బుద్ధే కుళ్ళు బుద్ధి. ఇనాటి పిక్ టింగులోనే జూచాను. భావావేశం ఎందుకు వస్తుంది? ఏం పిచ్చిమా జూస్తున్నావా? కాఫీ ఇయ్యవచ్చింది పెండ్లికాని పిల్లని తెలీదూ?"

పార్వతి అవకాశం చిక్కించుకొని గదిరిస్తూ ఉంది

"ఉన్నమాట చెప్పమంటారా? మీ అందానికి ముగ్ధుడనై పోయాను. హృదయం మొక్కడో విహ రించింది. తెలియకుండ హస్తం పట్టుకున్నాను. ప్రేమించానని చెబుదామనుకున్నాను"

"సిగ్గు లేకపోతేసరి! ! ముఖానికి ప్రేమ కూడ. అంతా నటన. నీకేం ఎవరినైనా ప్రేమిస్తావు నిను ప్రేమించే ఆడది ఉండవద్దూ? ఆ ముఖమూ ఆ మచ్చలూ! ఇంత కురూపివే! నిన్ను హృదయ ముప్ప స్త్రీ ఎవతైనా ప్రేమిస్తుందా? బలవంతానో, గత్యంతరం లేకపోతేనో తప్ప ఎవరో అందుకు ఉన్నాననుకుంటున్నావేమో! అద్దం

[illegible] తెలుస్తోంది. కష్టాలకు గురిచేసింది చక్కని రూపంగాని, ఏ లాంటి పాడుముఖాలుగాదు. మా నాన్నగారు మరిస్సీ. ప్రపంచంలో మగవారు కరువైనట్లు పెండ్లి చూపులకు రమ్మని నీకు వ్రాశారు. అమ్మ పోయినప్పటినుంచి వారు మరీ అస్తవ్యస్తమైనారు. ఉండి ఉండి నీ స్ఫోటకపు మచ్చల ముఖం లోనే వారికి ఆకర్షణ గనిపించింది."

"ఏమిటమ్మా! కాఫీ నివ్వబోయి అతనితో కలహం పెట్టుకున్నావు?" చంద్రశేఖరం లోపలికి వచ్చాడు.

"ఎందుకైంది తెలిస్తే ఈతన్ని నీ విక్కడే కాల్చేస్తావు. చదువుకున్నాడేగాని మర్యాదలేదు."

పార్వతి తండ్రికి ఏమేమి కల్పించి చెపుతుందో అని శ్రీకంఠం భయపడ్డాడు. కాని ఏమీ చెప్ప లేదు. తర్వాత శ్రీకంఠమే ఉన్న విషయం నిష్క ల్మషంగా వెల్లడించి బయట పడ్డాడు.

అప్పటినుండే అతని మనస్సు చెదిరిపోయింది.

"నన్ను ఏ స్త్రీ ప్రేమించదు. గత్యంతరం లేకపోతేనో, బలవంతమైతేనో తప్ప." అంతే శ్రీకంఠా నికి ప్రపంచంపై విరక్తి జనించింది

* * *

"నేను బావా! పార్వతిని ఎంత సేపైంది టిఫిన్ తెచ్చి నిల్చుని కన్నెత్తి కూడ చూడ వేమిటి?" పార్వతి గద్గదకంఠంతో పల్కింది ఆమె ముండనము—ఆ రుద్రాక్ష పేరాలలు ఆ కాషి రంగు దుస్తులు చూస్తుంటే ఆమె హృదయం తరుక్కుపోయింది.

చిన్మయానందం నిద్రించిన వానికి మల్లే తలెత్తి చూచాడు "నీవా పార్వతి! రావమ్మా! కూర్చో. గుర్తించనేలేదు అక్కయ్యలేదా? టిఫిన్ నీవు తెచ్చావేంటి?"

"నేను తేగూడదా?"


చిన్మయానందం టిఫిన్ మౌనంగా తింటు న్నాడు. "ఇంత మౌన మేమిటిబావా! వూరూర ఉపన్యాసాలు దంచేస్తూ దేశాటనం చేస్తున్నా రటగా! మౌనమంతా నా దగ్గరే వచ్చిందే?" పార్వతి బావను సంభాషణలోనికి దింపింది.


"నీవంటే నాకు భయం పార్వతీ!" చిన్మయా నందం మెల్లగా తలెత్తి నవ్వాడు

"పాపిష్ఠిదాన్ని. మీ మనస్సుపై ఆనాడు దెబ్బ గొట్టాను. ఆ పాటు పికిటింగ్‌నాడు అందరిలో నా పరువు పోయిందనే కసికొద్దీ మిమ్ము నానా మాట లన్నాను. అవి మనస్సులో పెట్టుకొని మీరు సన్యాసులై పోయారు. చేసిన పాపానికి లోలోప కుమిలిపోవడంతప్ప మీతో క్షమాపణ చెపుకుందా మనుకుంటే అవకాశమే లభించలేదు. ఈనాటి కైనా నన్ను క్షమించుబావా! ఆనాడు ఆవేశంతో అన్న మాటలేగాని యథార్థాలుగావు. పార్వతి పవిట కన్నులకు ఒత్తుకుంది.

"పోనీలేవమ్మా! జరిగినదంతా మన మేలునకే. నాకూ జ్ఞానోదయమైంది. ఏ జన్మలో ఎవరికి ఏ పాపం చేశానో భగవంతుడు నాకు వికార స్వరూపం మొదట మరచిపోయినా తర్వాత జ్ఞాపకం తెచ్చుకొని ప్రసాదించాడు. నీ వన్నట్లు నా పాపిష్ఠ

36 వ పేజీ చూడండి





విలునామా" లో గీతాంజలి

వేల్పుల కైనా మార్పులు తప్పవు - 3



శివుడు

మహేష్

బ్రహ్మపురాణం

పరబ్రహ్మయగు సూర్యుడే ఋగ్వేద రూపమున బ్రహ్మయై ప్రపంచమును సృష్టించును. యజుర్వేద రూపమున విష్ణువై ప్రపంచమును పరిపాలించును. సామవేద రూపమున రుద్రుడై ప్రపంచమును సంహరించును. ప్రమథగణములచే సేవించబడుచు పార్వతీసమేతుడై పరమేశ్వరుడు కైలాసమందుండును. చతుర్దశ మనువులలో ఒకడైన రుద్రసావర్ణి రుద్రుని కుమారుడు.

పద్మపురాణం

గౌతముని తపస్సునకు మెచ్చి ఈశ్వరుడు తన జటాజూటమునందున్న గంగను ఇవ్వగా గౌతముడు ఆ గంగను తన ఆశ్రమానికి తీసికొని వెళ్ళాడు. ఆమెయే గౌతమి గోదావరి అనే పేర్లతో పిలవబడుచున్నది. మరొకసారి శివుడు భగీరథునకు ప్రసాదించిన గంగ భగీరథి అయినది. తారకాక్షుడు, కమలాక్షుడు, విద్యున్మాలి అనే ముగ్గురు రాక్షసులు తమ తపస్సువలన బ్రహ్మను మెప్పించి, బంగారము, వెండి, ఇనుములతో నిర్మింపబడిన మూడు పురములను వరముగా పొంది లోకాలను బాధింపసాగిరి. దేవతలచే ప్రార్థితుడై శివుడు, భూమిని రథముగాను, సూర్యచంద్రులను రథ చక్రములుగాను, వేదాలను గుర్రములుగాను, మేరుపర్వతమును విల్లుగాను, ఆదిశేషుని నారిగాను బ్రహ్మను సారథిగాను, విష్ణువును బాణముగాను నిర్మించి తాను రథికుడై ఆ అసురులను పురములతోపాటు నాశనము చేసెను.

ఆర్యులు భారతదేశానికి వచ్చినప్పుడు ఇక్కడ ఉన్న స్థానికులతో ఆర్యులు జరిపిన పోరాటాలే ఈ కథకు కారణమై ఉండునని కొందరి అభిప్రాయము. క్రైషస్, బ్రియస్, టిటియస్‌ల నాయకత్వం క్రింద, టిటానులు గ్రీకుదేవత అయిన జ్యూస్‌తో జరిపిన పోరాటాన్ని దీనితో పోల్చవచ్చునని మరికొందరి అభిప్రాయం. మూడు పట్టణాలు అనగా స్థూల సూక్ష్మ కారణ శరీరాలన్నీ, వాటిని యోగసాధన ద్వారా జయించి ముక్తిని పొందుటయే త్రిపురాసుర సంహారమునకు అర్థమని మహాభారత వ్యాఖ్యాత అయిన నీలకంఠుని అభిప్రాయం.

శివపురాణం

బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు పరదేవత ప్రత్యక్షమయి, బ్రహ్మను సృష్టి కార్యక్రమంలోను, విష్ణువును రక్షణలోను, శివుని సంహారములోను నియమించినది. మరియు శివునకు తన మూడవ నేత్రమును ఇచ్చి తానే దక్షపుత్రియై పుట్టి శివుని పెండ్లాడినని చెప్పినది. దేవదానవులు అమృతము కొరకు క్షీరసాగరమును మథించగా లోక భయంకరమైన హాలాహలము పుట్టినది. దానిని చూసి దేవదానవు లందరూ భయపడగా, లోక సంగ్రహణముకోసం దానిని శివుడు పానము చేసి కంఠమం దుంచుకొనెను. అందుచేతనే గరళ కంఠుడు మొదలైన పేర్లు శివునకు వచ్చినవి.

లోకము కొరకు దేవుడు తానే బాధపడుట ఉత్తమ మత లక్షణమనే అభిప్రాయం ఉన్నది. భగవంతుని కుమారుడైన క్రీస్తు లోకము కోసం శిలువ నెక్కెడనీ, అందుచేత తమ మతము సర్వోత్తమ మైనదని క్రైస్తవుల అభిప్రాయం. కాని, ఆ మతంలో, ప్రజలకోసం భగవంతుని కుమారుడు బలికాగా, ఇక్కడ సాక్షాత్తు పరమేశ్వరుడే లోకం కోసం విషపానము చేయుట గమనార్హం. ఐర్లాండు పౌరాణిక గాథల్లో బేలర్ అనే దేవతకు కూడా విధ్వంసక సామర్థ్యంగల మూడవ నేత్రం ఉన్నది.

కూర్మపురాణం

ఈశ్వరుని శుక్లమే పాదరసం అయినది. శివుడు జాంబవంతునకు ఆయుర్వేదమును ఉపదేశించి క్షీరసాగరమందు అమృతోత్పాదనము కొరకు మహౌషధులను అందు పడవేయమని ఆజ్ఞాపించెను. హాలాహల పానోదంతము కూడా ఇందులో ఉన్నవి.

వరాహపురాణం

గజాసురునిచే ప్రార్థితుడై శివుడు అతని హృదయమందు ఉండిపోయెను. అప్పుడు శివుని బయటకు తెచ్చుటకుగాను విష్ణువు మారువేషమున గజాసురుని మోసగించి అతని మృతికి కారణం అయ్యేడు. బ్రహ్మ విష్ణువులచే ప్రార్థింపబడి ఈశ్వరుడు మల్లికార్జున నామధేయముతో శ్రీశైలమందు స్వయం వ్యక్తముకాగా పార్వతీదేవి కూడా భ్రమరాంబిక అనే పేరుతో అక్కడ వెలకొన్నది.

వామనపురాణం

దేవేంద్రాదులు శివుని ప్రార్థింపగా విష్ణు రూపంలోను, విష్ణువును ప్రార్థింపగా శివరూపంలోను శివుడు ప్రత్యక్షమై వారికి హరిహరాద్వైతమును ఉపదేశించెను. గౌతముడు పరమేశ్వరుని మెప్పించి గౌతమీనదిని ప్రవహింపజేసిన కథ కూడా యిందులో ఉంది.

బ్రహ్మాండపురాణం

శివుని ఆహ్వానించకుండా దక్షుడు చేయుచున్న యజ్ఞమునకు వెళ్ళిన సతీదేవి అవమానించబడుట వీరభద్రుడు దక్షయాగమును ధ్వంసము చేయుట పార్వతీ పరిణయం, కుమారస్వామి తారకాసురుని సంహరించుట మొదలైనవి యిందు వర్ణింపబడినవి.

శివుని అగ్రదేవతా ప్రతిపత్తి సుప్రతిష్ఠితం కాని కాలంలో శివ మతానుయాయులకు, ఇతరులకు జరిగిన పోరాటాన్ని దక్షయాగం సూచిస్తున్నదని కొందరి అభిప్రాయం.

లింగపురాణం

దక్షయాగధ్వంసం, పార్వతీపరిణయం, తారకాసుర సంహారం మొదలైనవి ఇందులో కూడా వర్ణించబడినాయి. భృగువు కాశీపురమందు, విష్ణువే సర్వోత్కృష్టుడని చెప్పగా శివుడు అతనికి హరిహరాద్వైతాన్ని బోధించెను.

మత్స్యపురాణం

దక్షయాగధ్వంసం మొదలైనవి యిందు కూడా వర్ణింపబడినాయి. ఆనాడు దక్షుడు యాగంచేసిన స్థలమే నేటి ద్రాక్షారామం. పచాక్షరీ మహాత్మ్యం మొదలైనవి ఇలదులో విశేషంగా వర్ణింపబడినాయి.

పరాశక్తి, (బ్రహ్మ, విష్ణు) మహేశ్వరులను సృష్టించి వారిని సృష్టిస్థితి లయ కార్యములందు నియోగించినది. ఈశ్వరునకు సర్వ విద్యా జ్ఞానమును, త్రినేత్రమును కూడా ప్రసాదించింది.

దేవీభాగవతం

లలితాదేవి ప్రేరణచే దేవేంద్రాదులు పరమేశ్వరుని ప్రార్థించగా, ఈశ్వరుడు పంచాననుడై కామేశ్వరావతారమున వారలకు దర్శన మిచ్చెను.

బ్రహ్మవైవర్త పురాణం

పరబ్రహ్మ, బ్రహ్మ విష్ణు మహేశ్వరులను సృష్టించి వారలను సృష్టి స్థితి లయ కార్యములందు నియోగించెను.

సృష్టిచేయుటయందు సహాయము కావలెనని బ్రహ్మ, పరాశక్తిని ప్రార్థించగా రుద్రుడు ఉద్భవించెను. అతని నివాసస్థానములు, సూర్య చంద్ర హోతృప్రు దివ్యప్తేజో వాయ్వాకాశములు. వీటినే అష్టమూర్తి స్థానము లందురు.

అగ్నిపురాణం

వైశ్వానరుని తపస్సునకు మెచ్చి ఈశ్వరుడు అతనికి అగ్నిపదమును ప్రసాదించెను.

రామాయణం

భగీరథుడు శివుని మెప్పించి గంగను భూమికి తెచ్చుట దక్షయాగధ్వంసం, కామదహనం, పార్వతీ పరిణయం, కుమారజననం, అంధకాసుర సంహారం, త్రిపురాసుర సంహారం, హాలాహలపానం మొదలైనవి ఇందులో కూడా వర్ణింపబడినాయి.

మహాభారతం

శివమహాత్మ్యం, దక్షాధ్వర ధ్వంసం, త్రిపురాసుర సంహారం మొదలైన ఉపాఖ్యానాలు వివరంగా వర్ణింపబడినాయి. అర్జునుడు తన తపస్సుచే ఈశ్వరుని మెప్పించి పాశుపతాస్త్రాన్ని వరంగా పొందేడు. కృష్ణార్జునులు హిమాలయానికి వెళ్లి పరమశివుని సందర్శించినట్లుగా ద్రోణపర్వంలో చెప్పబడింది. అశ్వత్థామ శివుని మెప్పించి ఖడ్గమును వరముగా పొందినట్లు సౌప్తికపర్వంలో చెప్పబడింది. కృష్ణుడు సంతానం కోసం ఈశ్వరుని గురించి తపస్సుచేసి అనేక వరాలు పొందినట్లు అనుశాసన పర్వంలో చెప్పబడింది.

శివుడు ప్రతిమారూపంలో కంటె ఎక్కువగా లింగరూపంలో పూజింపబడుచున్నారు. శివలింగము చాలా విధాలుగా అపార్థంచేసికొనబడుతూ ఉంది. దీనిని కేవలం పురుష గుహ్యాంగంగా, చాలామంది పండితులు అభిప్రాయపడుచున్నారు. ఇందుకు వారు చెప్పే కారణాలు:

1. వేదాల్లో ప్రయోగింపబడిన శిశ్నదేవ శబ్దం.
2. లింగపదానికి గల అర్థం.
3. ఆకార సాదృశ్యం.
4. ఇతర దేశాల్లో ఆ కాలంలో పురుషాంగ పూజ అమలులో ఉన్నందున, యీ దేశంలో గల లింగ పూజ కూడా అదే.
5. తంత్ర గ్రంథాల్లో గుహ్యాంగపూజ చెప్పబడింది.

ఈ కారణాలను నిశితంగా పరిశీలించిన నాకు అంత బలంగా ఉన్నట్లు కన్పించవు. పురుషాంగ పూజే లింగపూజ అనే వాదాన్ని వ్యతిరేకించేవారు. పై కారణాలను వ్యతిరేకించే కారణాలు యివి:

(1) ఋగ్వేదంలో రెండు చోట్ల మాత్రం శిశ్నదేవ పదం ప్రయోగించబడింది. శిశ్నదేవులను (శిశ్నమే దేవుడుగా కలవారలను) తమవద్దకు రానివ్వవద్దని ఇంద్రుని ప్రార్థించుచున్నట్లు ఒక చోట చెప్పబడింది. ఇంద్రుడు శిశ్నదేవులను చంపి, వారల పట్టణమును జయించినట్లు మరొకచోట చెప్పబడినది.

వేదాలకు భాష్యం వ్రాసిన యాస్కాచార్యులు సాయనాచార్యులు, దుర్గాచార్యులు కూడా శిశ్నదేవ శబ్దమునకు కామాతురులనే అర్థాన్ని చెప్పియున్నారు. అనగా విషయసుఖమే పరమావధిగా కలవారు అని అర్థం కాని, అక్షరాలా శిశ్నాన్నే పూజ చేస్తున్నారని అర్థంకాదు.

ప్రాచీనులైన భారతీయ పండితులు పై అర్థాన్ని చెప్పగా, ఆధునికులైన మేగ్డానల్డ్ మొదలైనవారు, సరియైన కారణం ఏమి చెప్పకుండా పై అర్థాన్ని తిరస్కరించి శిశ్నదేవ శబ్దానికి పురుషాంగపూజకులనే అర్థాన్ని చెప్పుచున్నారు. ఒకవేళ ఆ కాలంలో పురుషాంగ పూజకులు ఉండినట్లయితే వైదికఋషులు వారిని యెన్నోవిధాల దూషించి ఉండేవారు కాని కేవలం రెండుసార్లు మాత్రం వారి నామస్మరణచేసి ఊరుకొనేవారు కాదు.

ప్రాచీన భారత నాగరకతకు, సుమేరియా నాగరకతకు పోలికలు ఉన్నాయి. సుమేరియా భాషలో శిశ్నపదానికి ఏడు అనే అర్థం ఉంది. అందుచేత శిశ్నదేవ పదానికి యేడుగురు దేవతలని అర్థం కలదని కొంతమంది అభిప్రాయం.

(2) లింగ పదానికి పురుష గుహ్యాంగం అనే అర్థం చాలాకాలం తరువాత వచ్చినది కాని, మొదట నుండి ఆ అర్థం లేదు. అమరకోశంలోని పురుషాంగమునకు గల పర్యాయపదాల్లో లింగ శబ్దాన్ని చేర్చ లేదు. నానార్థవర్గంలో మాత్రం లింగ శబ్దానికి గుహ్యాంగార్థం కూడా ఉన్నట్లు చెప్పబడింది. హలాయుధుని అభిధాన రత్నమాలలో లింగమునకు శిశ్నపరమైన అర్థంలేదు. లింగ పదానికి సాధన హేతువు, చిహ్నం అనే అర్థాలు ఉన్నాయి. అందుచేత సరియైన మిగిలిన ఆధారాలు లేకుండా లింగ పదానికి గల అనేక అర్థాల్లో ఒక అర్థాన్ని తీసికొని లింగపూజ, పురుషాంగపూజ అని వాదించడం సరియైనది కాదు.

(3) సింధునది నాగరిక శిథిలాల్లో నునుపైన కొంకారము కలిగిన రతిస్తంభాలు అనేకం దొరికేయి. వీటినే ఆ కాలంలో పురుషాంగాలుగా భావించి పూజించేరని కొందరి అభిప్రాయం. అప్పుడు కూడా జనులు ఎన్నో రకాలైన ఆభరణాలు విగ్రహాలను తయారుచేసేవారు. ఏనుగు, పులి, మొదలైన జంతువులను సహజంగా ఉండేటట్లు చెక్కేవారు. అటువంటప్పుడు ఆ జనులు ఈ స్తంభాలను పురుషాంగాలుగా భావించి ఉన్నట్లయితే కనీసం కొన్ని రాళ్లనయినా పోలికలు ఉండేటట్లు వివరంగా చెక్కి ఉండేవారు కాని కేవలం స్తంభాలుగా మాత్రం చెక్కి వదిలివేసేవారు కాదు.

రేణిగుంట దగ్గర ఉన్న గుడిమల్లం గ్రామంలోని శివాలయంలోని లింగం పురుషాంగాన్ని పోలి ఉంది. దానిమీద వూర్ధ్వరేతస్కుడైన శివుని విగ్రహం కూడా చెక్కబడి ఉంది. కల్లత్తూర్, కుడుమియామలై గ్రామాల్లో ఉన్న లింగాలు కూడా పురుషాంగపు పోలికలను కల్గిఉన్నాయి. కాబట్టి లింగమనగా పురుషాంగమేనని కొందరి అభిప్రాయంకాని, ఎంతో వైశాల్యం విభిన్నాభిరుచులు కలిగిన జనులు కలిగిన యిటువంటి దేశంలో రెండు మూడు ఉదాహరణలను తీసికొని మొత్తాన్ని గురించి ఒక సిద్ధాంతానికి రావడం సరియైనది కాదు. బొంబాయివద్ద ఉన్న ఎలిఫెంటా గుహల్లో నిర్మాణం శివలింగాన్ని పోలి ఉండడానికి కారణం ఏమిటి ?

(4) లింగపూజ కేవలం భారతదేశంలోనే కాకుండా మిగిలిన దేశాల్లో కూడా ఉండేది. ఈజిప్టువాసులు, గ్రీకులు, రోమనులు భారత దేశమునుండి లింగపూజను గ్రహించేరు కాని, వారికి సరియైన జ్ఞానము లేకపోవుటచేత దానిని మరొక పూజగా భావించి ఉండవచ్చును. ప్రపంచంలో కొన్నిచోట్ల పురుషాంగపూజ ఉండడం భారతదేశంలో ఉండిన లింగపూజను, అటువంటి పూజగా భావించుటకు సరియైన ఆధారముకాదు.

(5) తంత్ర గ్రంథాల్లో గుహ్యాంగపూజ చెప్పబడి ఉంది కాని తంత్ర గ్రంథాన్ని వేదాలకు తరువాత చాలాకాలానికి వ్రాయబడినాయి. కాలక్రమంలో బౌద్ధమతంలో ప్రవేశించిన వామాచారాలే హిందూమతంలోని తంత్రగ్రంథ రచనకు దారితీసి ఉండవచ్చును. అందుచేత తంత్ర గ్రంథాల్ని ఆధారంగా తీసికొని, తంత్రగ్రంథ రచనకు కొన్నివేల సంవత్సరాలకు ముందు నుంచీ ఉన్న లింగపూజను గురించి సిద్ధాంతీకరించుట సరియైనది కాదు.

బౌద్ధస్తూపాన్ని అనుకరించి లింగం నిర్మింపబడిందని కొంతమంది అభిప్రాయం. కాని, బౌద్ధమతావిర్భావానికి కొన్నివేల సంవత్సరాల ముందు నుంచి ఉన్న లింగం, బౌద్ధస్తూపాన్ని అనుకరించి నిర్మించబడినది అనడం అసంగతం కాగలదు.

యజ్ఞాల్లో ఉండే యూపస్తంభం నుంచి లింగం పుట్టినది. ఆద్యంతరహితమైన స్తంభమును గురించి వర్ణన అథర్వణవేదంలో ఉంది. ఇదే శివలింగ భావనకు దారితీసినదని మరి కొందరి అభిప్రాయము. అందుచేతనే లింగానికి స్థాణు,

55 వ పేజీ చూడండి

సంపెంగలూ సన్నజాజులూ

అవసరాల రామకృష్ణారావు



జరిగిన కథ

మంజుల వివాహకారణంగా, ఆర్థిక అవసరాల దృష్ట్యా కొడుకుని కట్నం తీసుకొని పెళ్ళి చేసుకోమంటాడు తండ్రి; మొదట నిరాకరించినా చెల్లెలిపై గల ప్రేమతో తర్వాత సరేనంటాడు కూతురి పెళ్ళి చూడాలని కుతూహలపడ్డ తండ్రి మరో ఆర్నెల్లకి తీరని కోరికతోనే కన్ను మూస్తాడు. తర్వాత మంజుల వివాహమవుతుంది. వాళ్ళ సంసారం సుఖంగా సాగిపోతుంటుంది. ఆరేళ్ళు గడిచాయి. మంజు బియాలోగా బియ్యే పట్టాతోపాటు పాలుగేళ్ళ మధురిమను కూడా పొందింది. అన్నయ్య వివాహానికై దంపతులిద్దరూ ఎమ్మే చదవటానికి పూనుకుంటారు. భర్తతో కాశీవెళ్ళి రీక్షలు బాగా రాశానన్న తృప్తితో తిరిగివస్తూ అన్నయ్య సంసారం ఆందోళనకరంగా ఉండటం గమనిస్తుంది మంజు. భర్త పరీక్ష పాసు కాలేపోయినందుకు బాధపడుతుంది మంజు వాళ్ళ సంసారంలో అపార్థాలు చెలరేగి ఎళ్ళీ సర్దుకుంటాయి

6

మళ్ళీ మామూలుగా రోజులు గడుస్తున్నాయి మధురిమను రెండో క్లాసులో చేర్పించాం. మొట్ట మొదట కొంచెం అల్లరి పెట్టినా తరువాత కాస్త శ్రద్ధగానే అది బడికి వెడుతోంది.

హఠాత్తుగా ఒక నాడు రుక్మిణమ్మ గారి నుంచి ఉత్తరం వచ్చింది. ఆ ఏడాది ఆమె ప్యాసయిందట. నేను ప్యాసయినందుకు అభినందనలు తెలుపుతూ రాసింది. నేను మళ్ళీ ఫైనలుకు అప్లై చేసి ఉంటానని— అయినా ఎందుకైనా మంచిదని నాకని ఒక ఫారమూ, ఆయనకని మరొకటి తెప్పించిందట, ఆ రెండూ అందులో పెట్టి పంపింది. ఇక పదిరోజులే ఉంది, అప్లై చెయ్యండని రాసింది పరీక్ష విషయం నేనెలా మరచిపోగలను గాని అప్లై చేయవలసిన కాల పరిమితి మాత్రం నేను నోట్ చేసుకోలేదు. అవాళ ఆవిడ ఉత్తర అప్లికేషను ఫారాలూ ఆయనకిచ్చేసు

మొదట ‘ఇలాంటి స్నేహాలు మనకి అనవసరం’ అని ఆవిడ ఉత్తరాన్ని చింపేశారు, ‘ఇక మీదట నాకు చదువు అనవసరం’ అని ఒక ఫారం చింపేశారు, ‘ఇంతకు మించి నువ్వు చదవడం అనవసరం’ అని రెండో ఫారం చింపేశారు! నేనెంత వారించినా వినలేదు.

ఆయన అక్కణ్ణుంచి వెళ్ళిపోయాక చాలాసేపు ఆలోచించి ఉత్తర మొకటి రాశాను ఎలా ఉందో ఓ మారు చదివి చూసుకున్నాను.

ప్రియమైన అన్నయ్యకు—

మంజుల మనః పూర్వక నమస్కారములు. నువ్వు వదిన, పిల్లలు కులాసాగా ఉన్నారని తలుస్తాను.

ఒక చెడ్డ విషయం ఇంకోళ్ళతో చెప్పుకోడం వల్ల మరింత చెడుతుందే గాని బాగు పడదని నువ్వే చెప్పినట్టు గుర్తు. ఆ కారణం చేతే ఇన్నాళ్ళూ ఓర్చాను. అదిగాక నీతులూ, సిద్ధాంతాలూ, హద్దులూ, అడ్డుబాట్లూ ఆప్యాయత ఉన్నవాళ్ళ మధ్య ఆగవేమో! అందుకనే ఇది నీకు రాయకుండా ఉండలేక పోయాను. మీ రిద్దరూ నన్ను క్షమించి, ఇది బాగా చదివి, దీన్ని పరిష్కరించడ మెలాగో ఆలోచించండి.

మన ముగ్గురి వ్యక్తిత్వాలతో సమానంగా పరదాగా విశాల హృదయంతో ఉండే మీ బావగారు ఈ మధ్య మారిపోయారా అనిపిస్తోంది. నేను ఎం. ఏ. పరీక్షకు కట్టిన ముహూర్తం మంచిది కాదేమో అనిపిస్తోంది. మొదట్నుంచి ఈయనకు ఇష్టం లేనప్పుడు నేను పరీక్షకు చదవడం తెలివి తక్కువ పనేమో అనిపిస్తోంది. కమ్మని సంసారంలో కలతలూ కల్లోలాలూ తీసుకు వచ్చిన ఈ చదువు నన్నెక్కడికి తీసుకెడుతుందనిపిస్తోంది ఇదంతా అవిద్యేమో అనిపిస్తోంది.

సరిగ్గా చదవడానికి కూచునేటప్పుడు సినిమాకు వెడదాం రమ్మని కూచునేవారు. శ్రద్ధగా పఠనం ప్రారంభించేసరికి షికారుకు పద అనేవారు పుస్తకం తీసి పారేసి లైటు ఆర్పేసేవారు ఇంతకన్న ఏం రాయను? నా చదువుకి ఎన్నివిధాల ఆటంకపెట్టాలో అన్ని పెట్టేరు. అయినా ఎలాగో చదివాను. పరీక్షకు కట్టేను నేను చదవడమే కాక ఆయన్ని చదివించాను. ఇద్దరం సరదాగా వెళ్ళి పరీక్షలు రాసి వచ్చాం, అంతే

ఇక్కడితో నా చదువు అయిపోయిందని అనుకోడానికి నా మనస్సెంతమాత్రమూ అంగీకరించడం లేదు. మామూలు ‘వెర్రిబాగుల యిల్లాలు’ చేసే కబుర్లూ కాలక్షేపాలూ, వంటా పైపనీ, మహా అయితే సినిమాలూ, షికార్లూ, పిలుపులూ, పేరంటాలూ ఇవే అన్నీ అనుకొని నేను తృప్తి పడలేనని మీకు తెలుసు ఆంగ్ల సారస్వతం అన్ని మూలల్నుంచీ నన్ను ఆకర్షిస్తోంది. ఆద్యంతాలూ రుచి చూస్తేగాని నిన్ను వదిలేది లేదని చెబుతోంది ఇందులోకి దిగకపోతే అది వేరే విషయం. ఇదిలా సగంలో వదిలెయ్యడం నావల్లకాదు. ఏమయినా సరే.

రైల్లో మాకు పరిచయమైన రుక్మిణమ్మగారి గురించి మీకు చెప్పేననుకుంటాను. ఆవిడ దగ్గిర్నుంచి ఉత్తరం వచ్చింది పరీక్షలకు కట్టడానికి ఇంకా పదిరోజులే టైముందని జ్ఞాపకంచేస్తూ అన్నివిధాలా ప్రోత్సహిస్తూ ఆమె రెండు అప్లికేషను ఫారమ్సు కూడా పంపింది. దగ్గిరికి తీసుకెళ్ళి చూపిస్తే మీ బావగారు ఆ ఉత్తరంతోపాటు ఆ ఫారమ్సు కూడా చింపేశారు, ఇప్పటివరకు వెలగబెట్టింది చాలు, ఇక అనవసరమంటూ. ఆయన అలా చేస్తారని నేను కలలో కూడా అనుకోలేదు. దీనినిబట్టి నేను ఎం. ఏ పూర్తిచెయ్యడం ఆయనకెంతమాత్రం ఇష్టంలేనట్లు స్పష్టమౌతోంది.

ఈ పరిస్థితుల్లో నేనేం చేయాలి? చదువుతున్న చదువుని నట్టేట్లో వదిలిపెట్టి ఆయన ప్రతి మాటకూ తాళంవేసి ఆత్మార్పణ చేసుకొని నిర్జీవమైన బ్రతుకు నేను బతకలేను వారి మాట కాదని కనీసం ఆరు నెలలైనా కుస్తీపట్టి ఎదురు గాలిలో పడవ నడిపి ఎలాగో గట్టెక్కి సుఖ శాంతుల్ని నాశనం చేసుకోవడమూ నా వల్లకాదు. నన్నిలా ఆలోచించేలా తయారుచేసిన నువ్వే యీ ప్రశ్నకు ఉత్తరం చెప్పుకోవాలి.

నీ చెల్లెలు,

మంజుల.

ఉత్తరం కవరులో పెట్టి ఎడ్రసు రాస్తుంటే సరికొత్త భావన ఒకటి నన్నొక మూపు మూపింది. ఎప్పుడూ నేను ఉత్తరం రాసి ఆయనకిస్తే కవరులో మడచిపెట్టి కవరంటించి పైన ఎడ్రసు రాయడం వారికి అలవాటు నాకు తెలిసినంత వరకూ మా కుటుంబాల్లో యిల్లాగే జరుగుతూండడం మామూలు ఎంత భర్త దూరం చదివిన భార్య అయినా ఎడ్రసు సరిగా రాయలేని దుస్థితిలో ఉండదు. మరి భర్తచేతి కెందుకివ్వాలి? దానికి మా పనిమనిషి రంగమ్మ ప్రవర్తనే జవాబు చెబుతుంది.

పెద్ద సందుకెళ్ళి దాని చేతిలో రెండ్రూపాయిలు పోటిచ్చాను ఓమారు. ‘మళ్ళీ నీ మొగాడి చేతిలో పెట్టకు, పులుసులో పడేస్తాడు. వెడుతూనే గాజుల దుకాణంలో గాజులు వేయించేసుకో, పసుప్పచ్చని గాజులంటే పడి చస్తావు’ అన్నాను.

‘అమ్మో, ఎంతమాట సెలవిచ్చినారు తల్లీ, ఒడితో సెప్పకుండానే!’ అంది అది కుంకుడు గింజల్లాంటి కనుగ్రుడ్లను నల్లద్రాక్ష పళ్ళంత చేసి.

‘అదేమే, నేను నీకు యిచ్చాను, యిది నీ డబ్బు నీ యిష్టం మధ్య వాడితో చెప్పేదేమిటి?’

‘అమ్మగోరూ పదేను సంవచ్చరాల నుట్టి కాపురం సేస్తన్నాం ఆడేం తెస్తాడో, నానేం తెస్తానో ఓ పిడతలో పోడేసి ఒవళ్ళం కావల్సిందాళ్ళ తీసుకుని వాడీసుకుంటాం. ఆడిదనిగాని నాదనిగాని ఒక్కనాడనుకో నేదు. ఇయ్యాల మాత్రం ఆ బేదబుద్ధి ఎందుకు తల్లీ?’ అరమరికలేని, సగ మెరికలేని, అరకతరకలూ అవకతవకలూ లేని ఆ ముచ్చటైన కాపు

[illegible]
జీవితం జన్మలో మరిచిపోలేనివి. "దీనిమీద కాస్త ఎడ్రసు రాసి పోస్టులో పడేయ్యండి' అని భార్య భర్తకు ఇవ్వడంలో అంత చక్కని భావమూ ఇమిడిఉండదని నా ఉద్దేశం 'ఇది మీరు చూసినా నాకేం బాధలేదు, మీకు తెలియని రహస్యాలు నాకేం ఉన్నాయి గనుక ?' అని అందులో సారాంశం. అది చూడకుండానే భర్త అంటించి అడ్రసు రాస్తాడు, ఎందుకని ? 'నేరే నే చూసే దేమిటి ? నన్ను కాదని నువ్వెప్పుడేం చేశావ్ గనక ?' అని అందులో తాత్పర్యం. పరస్పరం సానుభూతి, విశ్వాసమూ ఉన్న సంసారంలో ఆ ఎరాగ పరిమళం వ్యాపించక ఏం చేస్తుంది ? కాని ఎటువంటి ప్రేమ ప్రవాహానికైనా అహంకారపు ఆనకట్ట కట్టనంతవరకే ఆ తరువాత ఏమున్నా స్వాభావిక సౌందర్యం మాత్రం ఉండదు. అంతే.

ఆ వీధి చివర పోస్టుబాక్సు ఉంటే నేనే వెళ్లి పడేసి వచ్చాను. ఉత్తరం రాయగానే మనసు తాత్కాలికంగా ఎంతో తేలిక అయినట్లనిపించినా ఆ భావం ఆట్టేసేపు నిలబడలేదు. అసలే వాళ్లు నానా చికాకుల్లోనూ ఉన్నారు పైగా కష్టంలో ఉన్నారు ఇదో పెద్ద సాధించలేని సమస్యలా వాళ్ల ముందుంచి వాళ్లను మరింత ఇబ్బంది పెట్టే సందుకు నొచ్చుకున్నాను ఇంతకీ ఇలాంటి వాటిని ఎవరి మటుకు వారే పరిష్కరించుకోవాలి.

[illegible]
అన్నీ పోతుంది.

ప్రక్కింటి శశిరేఖ అంటుంది : 'మొదట్నుంచ మొగాడు ఇలాగే ఆడదాన్ని పైకిరాకుండా అణచి పెట్టేశాడు. సినిమాహాల్లో ఏదోవంతు జాగా, బస్సుల్లో ఓ రెండు సీట్లూ, రైల్లో ఒకటి, రెండు పెట్టెలూ ప్రత్యేకించి మోసపుచ్చడం తప్ప మనసా పురుషుడు స్త్రీ సమానత్వాన్ని అంగీకరించింది ఎప్పుడు గనక ! ఏమయితే అయింది. నువ్వు నీ చదువు ఆపకు మంజూ ? ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు చదువుతావు ? నువ్వు ప్యాసయ్యావని అతగాడు అసూయపడడం అతి సహజం ఇవన్నీ లెక్కపెట్టుకు కూచుంటే ఇంక మనం పైకొచ్చే దెప్పుడు !'

దానికి సరిగ్గా వ్యతిరేకంగా ఉంటుంది శకుంతల చెప్పేది. 'మువ్వు చదవడం ఇష్టంలేదని మీవారంత స్పష్టంగా చెబుతున్నపుడు ఇంకా కొనసాగించడం దేనికి మంజూ, నాకు బోధపడక అడుగుతాను ! చదివి సాధించేది ఏముంది ? మీ యిద్దరూ ఇలా అస్తమానూ తగవులు పడుతూంటే మీ అమ్మాయి మనస్తత్వం ఎంత దెబ్బతింటుందో ఆలోచించారా ? భర్త పెడదారులు తొక్కినా కన్న బిడ్డలకోసం త్యాగంచేసి ఎంతటి కష్టమైనా కడుపులో పెట్టుకోడం మనవాళ్ల సాంప్రదాయం. భగవంతుడు చల్లగా చూసి మీ రిద్దరూ కలిసి

[illegible]
తాడుగాని. నేను అన్నానని కాదుగాని, అప్పుడున్న ఏమయినా తేడాపాడాలు తీవ్రంగా వస్తే పాప భవిష్యత్తు ఏమౌతుందో కొంచెమైనా ఆలోచించావా ?

మధురిమను దగ్గిరగా తీసుకున్నాను. ప్రేమతో ముంగురులు సవరించాను. భయాందోళనల దాన్ని ముద్దు పెట్టుకున్నాను. అది ఆ నిద్దర్లోనే ఒక చెయ్యీ ఒక కాలూ నామీద వేసింది. అలా ఆలోచనలలో ఎప్పుడో నిద్రపట్టేసింది. తెల్లారుఝామున ఎవరో తలుపు కొడితే తీశాను. అన్నయ్య ! ఆశ్చర్యపోయాను అనుకోకుండా వచ్చినవాణ్ణి చూసి.

వాడి స్నేహితుడి చెల్లెలి పెళ్లిట, అక్కడికి రెండువైళ్ల దూరంలో ఏదో పల్లెటూర్లో. దానికి హాజరు వేయించుకుని ఇస్తూ దార్లో నన్నోసారి చూసిపోదామని వచ్చాట్ట.

రాగానే పడుకున్న మనిషి తొమ్మిది గంటలకు లేచాడు. అప్పటి కప్పుడే ఆయన క్యాంపుకు ఎక్కి వెళ్లిపోయారు.

వాడు కాఫీ తాగుతూ అడిగేడు :

'ఏమే ఎలా ఉంది చదువు ? ఇప్పట్నుంచి చదువుతోనే చిక్కిపోతున్నావు. చాలా బాధపడిపోతావు. ఏం మాటాడవేం ?'

గతుక్కుమన్నాను. అంత వివరంగా రాసినదాన్ని మనిషి ఎదుటపడితే ఒక్క ముక్క చెప్పలేకపోవడం నాకు ఆశ్చర్యం కలిగించింది



'మొదలెట్టావా ?'

'ఏం లేదురా ఇంకా ఏం మొదలెట్టలేదు.'

'ఏడిసినట్టుంది. ఇంకా ఆలశ్యంచేస్తే పరీక్ష వెళ్ళేక్కినట్టే. ఉండు నీకు ఒకటి ఇద్దామనుకున్నాను.' వాడు సంచీలోంచి సెవ్‌సన్స్ హిస్టరీ ఆఫ్ ఇంగ్లీషు లిటరేచరు తీసి యిచ్చాడు.

'దీనికోసం నిండాడే ప్రయత్నించాను దొరకలేదు. మొన్న మొన్ననే లైబ్రరీకి కొత్త కాపీలు వచ్చాయి. ఎలాగయితే నేం సంపాదించాను. అనవసరంగా టైం వేస్టుచెయ్యక యివాళ నేను వెళ్ళగానే మొదలెట్టు !'

'అదేమిటి, యివాళే వెళ్ళిపోతావుట్రా ?'

'లేకపోతే ఏకంగా ఉండిపోడానికి గాని వచ్చాననుకొన్నావా ? నేను లేచేసరికి నీ కూతురు బడికి పారిపోయిందాయె. మీ ఆయనేమో ఆఫీసుకి వెళ్ళి పోయాడాయె. వాళ్ళు రానిచ్చి, ఓసారి కళ్ళతో చూసి, నీచేతి వంట ఒకసారి రుచిచూసి చీకటి పడకుండా రైలెక్కేస్తాను.'

'ఏం రాత్రికి యిల్లు చేరుకుంటే గాని ఆ మహాతల్లి రానియ్యదా ఏం ?' అన్నయ్య నవ్వేడు.

'రోజురోజుకీ అలా బొత్తిగా నీరసపడిపోతున్నావేంరా ?'

'ఏం లేదే.'

'ఏమో మనసుపట్లాలేవు. చిన్నారికోసం బెంగా?'

'బెంగపెట్టుకుని ఏం చెయ్యాలి గనక !'

అన్నయ్య నిరాశగా అన్నాడు. ఈ టాపిక్ ఎందుకు తెచ్చేనా అని నాకే అనిపించింది వాడిచ్చిన పుస్తకాన్ని చూస్తూంటే అందులోంచి రెండు కాగితాలేవో యివతల పడ్డాయి. క్రిందికి వంగి నేనే వాటిని తియ్యబోతూంటే అన్నయ్య తీసి నాకిచ్చేడు.

'అన్నట్టు మరిచేపోయాను సుమీ !'

'ఏమిటి ?'

'బాగుంది. ఈ కాగితాలు యిద్దామనేగా ముఖ్యముగా నీ దగ్గరికి వచ్చాను ? నీ అశ్రద్ధ నాకు బాగా అనుభవమే కదూ ! బెనారస్ హిందూ యూనివర్సిటీలో పనిచేసే మా ఫ్రెండుకి అప్పుడే సెల్లా ల్లో రాశాను. మొన్ననే రెండు అప్లికేషన్ ఫారమ్సు పంపించాడు. నీ కొకటి, మీ ఆయన కొకటి.'

నా విషయంలో అన్నయ్య ప్రత్యేక శ్రద్ధకి నా కళ్ళు చెమర్చాయి. అందులో గత దినం రుక్మిణమ్మగారి ఉత్తరమూ, ఆ తరువాతి సంఘటనా, అన్నయ్యకు నేను రాసి పడేసిన కవరూ గుర్తుకొచ్చి నా మనసు కొట్టుకుపోయింది. ఆ ఉత్తరం వాడికి చేరకపోతే ఎంత బాగుండును !

'ఒరే అన్నా, చిన్న పొరపాటు జరిగిందిరా' అన్నాను మెల్లిగా.

'ఏమిటి అది ?'

'మరేంలేదూ, నిన్న నీ పేర కవరొకటి రాసి పోస్టు చేశాను. అందులో తెలివితక్కువగా ఏమేమో రాశాను. పెద్ద విశేషాలేం లేవు. ఇప్పుడు మనం అనుకున్నవే అనుకో. నువ్వెలాగా వచ్చేశావు కనుక ఆ ఉత్తరం నీకు అందడం అనవసరం. పోస్టువాడు వచ్చి సరిగ్గా పదింటికి ఆ ఉత్తరాలు తీస్తాడు. ఈవీధి చివరనే లైటు స్థంభం ప్రక్కనే ఉంది పోస్టు డొక్కు. నువ్వెళ్ళి ఆ కవరు తెచ్చెయ్.'

అన్నయ్య చేతి వాచీ చూసుకున్నాడు. చటుక్కున లేచి బయలుదేరాడు. ఒక పావు గంటలో

ఆ కవరుతో సహా ప్రత్యక్షమయ్యాడు.

'పోస్టుమేన్ యిచ్చాడా ?' అన్నాను.

'ఆఁ ఏముంది ముఖ్యమైన విషయం ఒకటి మరచిపోయామని వాడి చేతిలో ఓ రూపాయి నొక్కితే సరి.'

ఆ కవరు దారిలో అన్నయ్య విప్పి చదకపోవడం నా అదృష్టం.

'ఇలాతే ఆ కవరు' అన్నాను చెయ్యిజాచి.

''అంత మలువుగా ఇస్తాననుకున్నావా, దీనితో పనుంది'' అన్నాడు. నా గుండెలు దడదడ కొట్టుకున్నాయి అన్నయ్య వ్రతం వేసుకు కూచుని కవరు కవరు పొలంగా చిన్నచిన్న ముక్కలుగా చింపి చిత్తు కాగితాల బుట్టలో పారేశాడు ఆ బుట్టలోనే ఆయన చింపి పారేసిన అప్లికేషను ఫారమ్సు కూడా ఉన్నాయి. అన్ని కాగితం ముక్కలూ ఒకలాంటివే అనుకుని పొట్టలో దాచుకుంటుంది, వాటిలో ఉన్న అపారమైన తేడా వెర్రిబుట్ట దానికేం తెలుసు !

అన్నయ్య అసాధారణమైన సభ్యత నన్ను మరొకసారి ముగ్ధురాల్ని చేసింది. అందులో ఏముందోనని అణుమాత్రం ఆతృతయినా ప్రకటించలేదు. దాని ప్రసక్తి మళ్ళీ తేనేలేదు !

భార్య : ఏమండీ ! ఈ పుస్తకం రాయడంలో నేను సహాయం చేశానని రాశారే ! ఆ సమయంలో నేను ఇక్కడ లేనే !

భర్త : నువ్వు ఊళ్ళో లేకపోవడమే గొప్ప సహాయం.

సి. ఉపేంద్రజోగ్ (మద్రాసు)

'ఇంట్లో సొమ్మేమైనా ఉందా ?' తెల్లబోయా అర్థంకాక.

'ఏమాత్రం ?'

'ఓ అరమై ఉంటే యియ్య' లోపలికెళ్ళి పెట్టె తలుపు తీశాను చీర మడతలో నాలుగు పది రూపాయల నోట్లు మాత్రమే ఉన్నాయి. తెచ్చి యిచ్చాను.

'దేనికి ?'

'తెలివితక్కువ ఉత్తరాలు రాసి శ్రమ యిచ్చినందుకు జరిమానా' మరింత తెల్లబోయాను.

'అలా తెల్లబోతావేం, వెర్రి మొద్దూ ! పరీక్షకు ఫీజు కట్టఖ్ఖర్లేదూ, ఇంకా ఆలశ్యం చేస్తే ఎప్పుడందుతుందనుకున్నావ్ ? మీ ఆయనదికూడా కట్టేద్దామనుకున్నాను, కాని సొమ్ము లేదన్నావుగా! రేపు మరిచిపోకుండా కట్టించు. ముందెళ్ళి నీది కట్టి వచ్చేస్తాను— ఎంత, ముప్పైరెండు కదూ ?' నా మాటకూడా పూర్తవకుండా అన్నయ్య త్వర త్వరగా నడచి వెళ్ళిపోయాడు నేను వద్దని చెప్పడానికి సమయమూ, సందర్భమూ రెండూ కూడా కనబడలేదు.

పదినకి యిష్టమని కొయ్య చేగోడీలు పట్టుకుంటూ వాడు వచ్చాడు. మరో అరగంటకి ఆయన వచ్చాను. వారు మామూలుగానే పలకరించి అది

రోజులూ పెళ్ళి పోయిందని పరామర్శించారు. తానూ రాలేకపోయానని విచారం ప్రకటించారు. ఇంకా ఒకటి రెండు రోజు లుండమని బలవంతం చేశారు కూడా భోజనా లయాక వాడు నాచేత అప్లికేషన్ ఫారం పూర్తి చేయించాడు.

'బావా ! నీ అప్లికేషను ఫారం కూడా పూర్తి చెయ్యి. ఇవాళ సప్తమి మంచిది. నీది కూడా పూర్తి చేసి యిస్తే డబ్బు కట్టి రిజిష్టరుచేసి నేనలా స్టేషనుకు వెళ్ళిపోతాను. నా కెలాంటి సెంటిమెంట్సు మీద ఆట్టే నమ్మకంలేదు గాని నా చేత్తో నేనే పంపాలని ఉంది.' నే నక్కడ లేనుగాని పక్క గదిలో ఉన్నాను. ఆయన జవాబుకోసం ఒళ్ళంతా చెవులు చేసుకు వింటున్నాను.

'మీ చెల్లెలిమాట నాకు తెలీదు. నన్ను మాత్రం వంకపకు. నీకు పుణ్య ముంటుంది.'

'అదేమిటి, ఒకసారికే మోహం మొత్తిపోయిందా యేం ? నువ్వు రాకపోతే ఒక్కర్తే ఎలా వెడుతుంది ?'

'ఏమో, నాకేం తెలీదన్నానుగా నా జోలికి మాత్రం రాకు. ఇంక ఆ పుస్తకాలతో నేను మాత్రం కుస్తీ పట్టలేను.'

అన్నయ్య ఇంక సంభాషణ పొడిగించలేదు., ఆ మాటలలో నిశ్చయమూ, కఠినత్వమూ చూచి.

'సరే నే వెడుతున్నాను. దానిది మాత్రం యివాళ పంపేస్తున్నాను. ఇంకా ఎదిరోజులు టైముంది. అప్లికేషన్ ఫారం కూడా టేబిలుమీద విడిచిపెడుతున్నాను. మళ్ళీ ఆలోచించు. అవకాశాలు జారవిడుచుకుంటే మళ్ళీ కలసిరావు.'

ఆయన వూఁ ఆఁ అని కూడా అనలేదు. నే నిచ్చిన పొట్లాం సంచిలో పెట్టుకుని అన్నయ్య గబగబా నడిచి వెళ్ళిపోయాడు. వాడలా గుమ్మం దిగేడో లేదో ఆయన భళ్ళున తలుపు వేసేసి నా దగ్గిరకి చరచరా నడిచివచ్చారు.

'నేను చెప్పడం, నువ్వు వినడం అనేది ఇంక లేదన్నమాట !' ఇదివరకు ఒకసారి చూశాను, నేను జవాబు చెప్పకుండా వూరుకుంటే చాతకానిదాన్ని ఆయన మాటని ఆమోదించినదాన్ని, దోషురాల్ని అవుతున్నాను. అదీగాక ఆయనన్న మాట లన్నిటినీ సహించి వూరుకుంటే నా మనస్సు పడే బాధకి అంతులేకుండా పోతోంది. అందుచేత ఇక వూరుకో దల్చుకోలేదు, ఏమైనా సరే.

'ఒకరు చెప్పడం ఇంకొకరు వినడం అనే విషయం మంచిదే గాని, చెప్పే విషయం మంచిదా కాదా అని ఆలోచించకపోతే చెప్పిన విషయం ఆట్టే రోజులు నిలబడదు.'

'దేనికి నీ జవాబు ?'

'మీరు ఏ ఉద్దేశంతో అడిగారో దానికే '

'మాటమాటకీ జవాబు చెప్పడం కూడా మీ అన్నయ్య శిక్షణేనా ?'

'కాదు, మీ సహవాస భాగ్యం '

ఆయన తగ్గిపోయారు ఒదోలా చూస్తూ కుర్చీలో కూలబడ్డారు సిగరెట్ వెలిగించారు నేనా అవకాశాన్ని వృధాచెయ్యదల్చుకోలేదు

''తొందరపడ్డానేమో క్షమించండి. నేను తప్పుపని చేస్తే ఎత్తి చూపవలసిన పెద్దరికమూ, శిక్షిద్దవలసిన బాధ్యతా మీ కెప్పుడూ ఉన్నాయి క్రింది

[illegible]
ట్లని ఏడిపించడం ఎక్కడైనా ఉంది. నన్ను ప్రోత్సహించినవారా, విశాల దృక్పథంతో ఉత్సాహపరచినవారా మీరే నా చదువుకి అడ్డుపడితే నే నేమైపోతాను చెప్పండి!'

'నువ్వు సర్వ స్వతంత్రురాలివి. నీకు నేను చెప్పేదేముంది ?'

'ఎందుకింకా నన్నిలా చిత్రవధ చేస్తారు? ఇంకా నన్నర్థం చేసుకోలేరా? పొద్దుట ఆ రుక్మిణమ్మగారి ఉత్తరమూ అందులో దరఖాస్తు ఫారాలూ అలా చింపి పారేశారే, అప్పుడు నా మనసెంత బాధపడి ఉంటుందో కొంచెమైనా ఆలోచించారా ?'

'నేను చింపేస్తే ఏమైంది? నా తెలివితక్కువతనమే బయటపడింది. మరుక్షణంలో అన్నయ్యను పిలిపించుకున్నావు మూడో నిముషంలో ఫారం కూడా నింపించి పంపించావు నీకేమిటి అడ్డు ? ఎందుకిలా తయారయ్యావ్ ?'

'ఆ ప్రశ్న మిమ్మల్నే అడుగుదా మనుకుంటున్నాను. అంత తొందరపడి అపార్థం చేసుకోడం ఎప్పుడు నేర్చుకున్నారు ? రుక్మిణమ్మగారికిగాని మా అన్నయ్యకిగాని ఫారం పంపమని నేను రాయలేదు. ఆమాటే నాకు జ్ఞాపకంలేదు. ఇప్పుడు నేనలా చెప్పినా మీరు నమ్మకపోతే నేనేం చేసేది? అన్నీ అలా ఉంచండి. ఒక్క ప్రశ్న మిమ్మల్నడుగుతున్నాను సరిగ్గా, సూటిగా చెప్పండి నేను ఎం ఏ క్లాసులకి వెళ్ళడం మీ కిష్టముందా లేదా?'

'లేదు'

ఇంతవరకూ ఎప్పుడూ నేను వదిలిపెట్టుదల్చుకోలేదు

'ఎందుచేత ?'

ఆయన మాటాడలేదు.

'మీరలా వూరుకుంటే నేను ఒప్పుకోవలసి లేదు ఇష్టంలేకపోతే విడిపోయే బంధంకాదు మనది ఇన్నాళ్ళూ మనం ఇలా ఎదురుపడి మనసులో ఉన్నది చెప్పుకోడం అనేకవిధాల సంతోషించవలసిన విషయం. ఇంకా మనసులో పెట్టుకుని కుంగిపోవడం, నాన్చడం – అభిప్రాయ-భేదాలు కలిగిన తర్వాత చినికి చినికి గాలివానలు కావడం – ఇలాంటివి మనలాంటివాళ్ళు చూస్తూ వూరుకో వలసిన విషయాలు కావు మీ అభిప్రాయం స్పష్టంగా చెప్పండి నన్ను మీరు చదువుకోవద్దని చెప్ప డానికి కారణం ఏమిటి ?' ఆయన ఇటు తిరిగేరు.

'సరే చెబుతాను విను. మధ్యలో ఏమీ అడక్కు. ఈ విషయం ఎక్కడ ఎవరికి జరిగిందని అడక్కు అలా అంటేనే చెబుతాను'.

'సరే, చెప్పండి' ఆయన ప్రారంభించారు.

అతగాడు సెకండరీగ్రేడు ట్రెయినింగ్ ప్యాసై హైస్కూల్లో పనిచేసేవాడు అతనున్న ఇంటివారి నాలుగో అమ్మాయి ఇంటర్మీడియట్ ప్యాసై వూరికే ఉంది. ఒకపిల్ల వదిలినా చాలునని ఇంటి యజమాని కూతుర్ని ఒప్పించి ఒద్దికున్నవాణ్ణి ఒక శుభముహూర్తాన ఇంటల్లుణ్ణి చేసుకున్నాడు. అతడు ఇచ్చిన కొద్దిపాటి కట్నంతో అన్నీ కొనుక్కుని వాళ్ళిద్దరూ వేరింటి కాపురం పెట్టేరు కొన్నాళ్ళపాటు కులాసాగానే సాగిపోయింది. వింటున్నావా ?'

[illegible]
న్నాను, చెప్పండి.'

'ఆవిడ బియ్యేకి కడతానని కూచుంది ఒకనాడు. అతడుంరమాత్రం వీల్లేదన్నాడు మొదట నయానో, భయానో ఒప్పించింది. ఇంగ్లీషూ తెలుగూ, గ్రూపూ వేరే వేరే కట్టి ఎలా అయితేనేం రెండేళ్ళలో బియ్యే అనిపించుకుంది. అతడు కూడా చాలా తెలివైనవాడేగాని ....'

'అయ్యో పాపం కాదు మరి ?'

'చెప్పనియ్యి మరి .... అతడికి చదవడానికెక్కడా టైం ఉండేదికాదు. పిల్లలు లేకపోడం మూలాన ఇంటిపనులు అయిపోయాక ఏమీ తోచేదికాదు ఆమెకు అందుచేత శ్రద్ధగా చదివేది పైగా తెలివైనది, చురుకైనది- మొత్తం మీద గ్రాడ్యుయేటు అనిపించుకుంది

'వూరికే ఉండి ఏం చెయ్యాలి. బియ్యేటీ అయిపో' అంటున్నారండీ మా ఫ్రెండ్సంతా ఏం చెప్పనూ ?' అందొకనాడు ఆమె భర్తతో

'బియ్యే అయిన భార్య నిన్ను మామూలుగా గౌరవంగా చూస్తుందా ?' అంటున్నారిప్పుడే మా ఫ్రెండ్సంతా. వాళ్ళకి నేనేం చెప్పను ?' అన్నాడు.

'మీ ఫ్రెండ్సుకి కొంచెం కూడా జ్ఞానం లేనట్టుంది' అందామె.

'మరి మీ ఫ్రెండ్సుకో ?'

'సర్లెండి ఊహారి వూసు మన కెందుకు ? బియ్యేటీ వుళ్ళో, చదువేగా ! ఒక్క ఏడాదిలో అయిపోతుంది ఏమంటారు ? చదవనా, వద్దా' అందామె "

అని ఆయన నా మొహం చూశారు నే నంతకన్న పరీక్షగా ఆయన మొహంలోకి చూశాను. ఆయన మళ్ళీ ప్రారంభించారు.

'వద్దు ఎంతమాత్రం వద్దు' అతడు జవాబు చెప్పేడు 'సంసారం అనేది వ్యక్తిగత సమస్య అయినప్పటికీ సాంఘిక బాధ్యత కూడా. ఎక్కువ చదువుకున్న భార్య గల భర్తకు సంఘంలో ఉండే స్థానం ఎటువంటిదో భార్యలు కూడా కొంచెం వూహించాలి పరోక్షంగా చేసే ప్రచారాలకూ, ప్రత్యక్షంగా వినబడే విమర్శలకూ ఎంత ధీరుడైన భర్త అయినా విచలితుడు కాకుండా ఉండగలడా అన్న విషయం కట్టుకున్నవాళ్ళు ఆలోచించాలి. ఎంత ప్రేమించే భర్త అయినా ఎంత నవనాగరికుడైనా అతడూ మానవుడే అని, సాంఘిక కట్టుబాట్లకు అతడూ అతీతుడూ కానేరడని గ్రహించాలి.

ఇంతవరకూ ఆలోచించగల యువతీ, ఈమాత్రపు సహృదయమూ, సానుభూతి ఉన్న వ్యక్తి భర్తను మించి విద్యావతి కాగోరదు. ఇంతకూ భర్త అనుమతిస్తే తప్ప ఎక్కువ చదువుకుని ఆమె చేసేదేముంది ?—ఇంతకన్న నన్నెక్కువేం అడక్కు. నువ్వు చదువుకోవడమే కాదు, ఆ ప్రశ్న మళ్ళీ అడగడమే నా కిష్టంలేదు

అన్నాడు అతడు. ఇంతటి ఉపన్యాసం ఇచ్చిన తరువాత ఆ అమ్మాయి ఏం మాటాడలేదు. వారం రోజులు దాటకుండా బియ్యేటీలో చేరింది. అతనికి చాలా కోపం వచ్చింది. చాలా బుద్ధిమంతుడూ మర్యాదస్తుడున్నూ. లోలోపల కుంగి

[illegible]
లేదు. అలాగే మౌనంగా అన్నీ భరించాడు. మామూలుగానే స్కూలు వెళ్ళి వస్తుండేవాడు. మొత్తానికి ఆ ఏడాది గడిచిపోయింది ఆ అమ్మాయి బియ్యేటీ అయిపోయింది. పాపం, అక్కడితోనైనా వూరుకుందా మళ్ళీ ఓనాడు మొగుణ్ణి కదిపింది.

'ఏమండీ ఇంతవరకూ నన్ను ప్రోత్సహించారు, పాపం సహించారు. ఇక ఒక్కటే నేను కోరేది. ఒట్టి నా అపరాధమూ, అవమానకరమూ కాదు. ఈ వూళ్ళో, గర్ల్సు హైస్కూల్లో ఒక వేకెన్సీ ఉంది. పాపం నేన్నేళ్ళకు చన్నీళ్ళ ఆధారంగా ఉంటుంది మీరు ఒక్కరూ తెచ్చేదాంతో ఎలాగా ఇబ్బంది పడుతున్నాం' అతని సహనం పూర్తిగా దెబ్బతింది. నెమ్మదిగానూ, [illegible]గానూ అన్నాడు.

'అవును . [illegible] నే [illegible] పడలేను. ఇద్దరూ కలిసి విడాకులకు [illegible] చేద్దాం అటుపైన నీ ఇష్టం'.

ఆయన చెబుతున్నది ఆపుచేసి నన్ను ప్రశ్నించారు.

'ఆవిడ చెప్పిన జవాబేమిటో నువ్వు చెప్పగలవా? తరవాత వాళ్ళ సంసారం ఏమైందనుకుంటావ్ ? సుఖాంతమా, దుఃఖాంతమా ?'

'ఏదీ కాదు.'

'ఏదేం ?'


'మీరు చెప్పింది కథకాదు [illegible] అతడు ఎవరో నాకు స్పష్టంగా తెలుసు [illegible] చెప్పిన విషయాలు [illegible] పోతున్నాయి గనక'

ఆయన ముఖంలో [illegible] లేదు

'నిజంగా చెప్పండి [illegible] కున్నానని [illegible] మీరు భరించలేరా [illegible] లేకపోవడానికి మీరు ఇంతదాక చెప్పినవే [illegible] భావిస్తున్నారా ?'

'అవును' అన్నా రాయన [illegible].

'మీరింత తక్కువ వూహిస్తారని [illegible] నేను నమ్మలేను మీ సంస్కృతిని ఇంత [illegible] నేను వెల కట్టలేను భార్యాభర్తలు అన్నింటిలా



[illegible] అందరిలోనో, అంగులోనో, డబ్బులోనో, విద్యలోనో ఒకరు తక్కువా, ఒకరు ఎక్కువా అవేది సర్వ సామాన్యం. ఆ ఎక్కువ తక్కువలు గుర్తించకుండా సహనంతో ఒకళ్ల భావాలు ఒకరు అర్థంచేసుకుని సానుభూతితో కాపురం చేయడమే స్వర్గ సదృశ సంసారానికి సరైన సమీప మార్గం. భార్యలో ఆధిక్యతను గుర్తించక అది తన వ్యక్తిగత లోపంగా భావించడం పురుషునిలోని పామరత్వానికి నిదర్శనం. ఆ చాతకానితనాన్ని సంఘంమీద తోసెయ్యడం అతని జడత్వానికి నిజరూపదర్శనం.

'మీ రిప్పుడు చెప్పిన కథ మరెప్పుడూ నాకు గుర్తు వచ్చేలా ప్రవర్తించవద్దు. ఆ పరిస్థితుల్లో మిమ్మల్ని ప్రేమించలేను. మిమ్మల్ని ప్రేమించకుండా నేను జీవించలేను.' భరించలేని దుఃఖో ద్రేకాలు ముంచుకువచ్చి వెక్కివెక్కి ఏడ్చేశాను. ఆయన నన్ను ఓదారుస్తూంటే నా దుఃఖం మరింత ఎక్కువైంది.

'సుంజూ, నన్నుపార్థం చేసుకుంటున్నావు.

సంపెంగలూ సన్నజాజులూ

నువ్వు నాకు దూరమై పోతావనే నా బాధ. భౌతికంగా అంతరాలు పెరిగినకొద్దీ మానసికంగా దూరమై పోతామేమోనని నా ఆందోళన.'

'పోనీ, నేను ఈ యేడు మానేస్తాను. మీరు కట్టండి. మళ్లీ వచ్చే ఏడు మనిద్దరం చదువుదాం' అన్నాను ఆశగా కళ్ల నీళ్లు తుడుచుకుని.

'అది మాత్రం నావల్లకాదు. నువ్వే పూర్తి చేసెయ్యి.'

'మీరే అంటున్నారా ఆ మాట ?'

'అవును నేనే— కాని ఒక్కమాట నీలోని సౌందర్యాన్ని, సౌకుమార్యాన్ని యిప్పటికే నీ చదువు పీల్చి వేసిందేమో అని నా అనుమానం. ఎలాగో పూర్తి చెయ్యి కాదనను. నువ్వు ఏ పరిస్థితుల్లోనూ ఉద్యోగం చెయ్యడం మాత్రం నా కిష్టంలేదు. ఆ మేరకు మాట ఇయ్యాక తప్పదు.'

'అలాగే'

'ఒకటి మాత్రం నువ్వు గ్రహిస్తే నేను సంతో[illegible] ఏది ఉన్నా, లేకపోయినా నువ్వు చదువుకుని నేను చదవలేకపోయాననే అసూయ మాత్రం నా కెప్పుడూ లేదు నాలో మాధుర్యమూ, మార్దవమూ ఉన్నాయో లేవో చెప్పలేను గాని మనుషుల్ని బాసించే అమానుషత్వం మాత్రం నా కెప్పుడూ లేదు. నాకు తోచింది చెబ్తానంతే. అయితే ఒకటి. చదువు ధ్యాసలో పడి యీ దీనుణ్ణి మాత్రం మరిచిపోకు.'

'పదండి. పిచ్చెత్తినట్టుంది, ఇవాళ సినిమాకి వెడదాం.'

'ఈపాటికి సినిమా బిగిన్ అయిపోతుందే !'

'అయితే ఏమిటండి ఊసులాడుకోడానికి ఉల్లాసకరమైన ప్రదేశమూ, మెత్తని సీట్లూ, చక్కని చీకటి ఉంటాయని వెడతాంగాని మనలాంటి వాళ్లం సినిమా చూడ్డానికి వెళ్లిందెప్పుడు గనక!'

ఇద్దరం ఒకరి కళ్లల్లోకి మరొకరం చూసుకుంటూ తమాషాగా నవ్వుకొన్నాము. (సశేషం)

దీపావళి వచ్చింది-

27 వ పేజీ తరువాయి

సుఖాన్ని గట్టుకొని ఏ ఆడది బాగుపడి ఉండేది? సన్యాసిగా కావడమే మంచిదైంది. నావల్ల ఎవరికీ ఏ బాధ లేకుండా పోయింది.

చిన్మయానందం ఒక్కొక్కమాట ఒక్కొక్క వాడి బాణంలా పార్వతి హృదయంలో గ్రుచ్చుకొన్నది. ఆ బాధ వూహింపరానిది.

"అన్నట్టు పార్వతీ! సీతను ముకుందానికివ్వనని నెట్టు ఎట్టావటగా? వాడు నావలె కురూపిగాడే?"

"ఇప్పటికే చీలిన హృదయాన్ని మరింత చీల్చకు బావా! సీత మీకుగాక మరెవ్వరి కౌతుంది. దాన్నెవరికైనా ఇవ్వడానికి నే నెవర్ని? అది ముకుందాన్ని తప్ప మరొకర్ని చేసుకుంటుందా? చేసుకుని జీవిస్తుందా? వాడంటే దానికి పంచప్రాణాలు!"

"మరి అక్కయ్య ఈలా వ్రాసిందేమమ్మా!"

"పిన్నమ్మ వ్రాసిందంతా యథార్థమే. ఇదంతా మిమ్మల్ని రప్పించడానికి నేను పన్నిన నాటకము. ఈలా భీష్మించు క్కూచుంటేనప్ప మీరు రారని తెలుసు. మిమ్మల్ని రప్పించి క్షమాపణ వేడడానికి ఇంతకంటె మంచి యుక్తి తోచలేదు. తమ్ముని వివాహానకైనా మీరు రాకపోతిరి"

"కాదమ్మా! నీవు తిట్టినప్పటినుండి నే నెవరికీ ముఖం చూపించకూడదనుకున్నాను. విధి వైచిత్ర్యంగా నీవు మా కుటుంబంలోనే బడితివి. మీ నాన్నగారి పట్టుదలేమిటో, మా కుటుంబమే వారికి నచ్చింది. వెతుక్కుంటూ అదే పనిగా ఈ గ్రామానికి వచ్చారటగా?"

"ఔను. మీ హృదయం వారికి నచ్చింది. మీ కుటుంబంతో సంబంధం చేయాలనుకున్నారు. మీకు తమ్ముడున్నాడని కూడ తెలిసింది తీరా చూస్తే వారు నా సహాధ్యాయులే. 'అదృష్టవంతురాలిని' అనుకున్నాను"

"మరి మా నాగేశ్వరంతో అవమానం పొట్లాడుతుంటావటగదమ్మా"

"అమ్మ దొంగా! పిన్ని ఆగుట్టూ బయట పెట్టిందీ! రాసి. రాసి"

"వస్తే ఏం జేస్తేనేమిటి? కొట్లాడడం లేదేం వినిరా నాగేశ్వరం! పళ్ళునేమిరా మొద్దూ?"

సుభద్ర తమ్మునితో ప్రవేశించింది.

"మీ రందరూ మా మాటలు ప్రక్కనే ఉండి వింటున్నారన్నమాట" చిన్మయానందం చిరునవ్వు నవ్వాడు.

"ఔను బావా! మీ మనస్సు ఏనాడు నొప్పించానో, అప్పటినుండి నేను బాధ పడుతూనే ఉన్నాను "నీ మాటలకు ఆ ప్రాణి ఎంత తల్లడిల్లి పోయిఉంటుందో వూహించావా?" అనే మా నాన్నగారి మాటలు నాకు ఎప్పుడూ జ్ఞాపకం వచ్చేవి. మీరు కనిపించి క్షమించిఉంటే నాకు వూరట గల్గిఉండేది కాని మీ ముఖమేలేదు. సంస్కార హృదయం గాబట్టి చేసిన పనికి ఎంత నిబ్బరింతామనుకున్నా వీలుగాకుండ పోయింది. పైగా మిమ్మల్ని అవమానించిన తర్వాత మీ తమ్ముడ్ని వివాహమాడడముతో నా బాధ మరీ పెరిగిపోయింది. దాంతో మనస్సు చెడి గృహమును నరకప్రాయమును చేసుకున్నాను. భర్తతో కలహించింది నిజమే. పిన్నమ్మతో బాహా బాహి, కచాకచి అయింది నిజమే. నేనెంత శనిలా ప్రవర్తిస్తున్నా మీ తమ్ముడు మహా పురుషుడు, నా మాటలు పట్టించుకొనే వారుగాదు. పిన్నమ్మ ఉదార హృదయ. ఎంత అనుకున్నా నన్ను జూడంది ఉండేదిగాదు వారూ నా వలెనే మనస్సు వికలంజేసికొని ఉంటే నాకు పుట్టుగతులుండకపోయ్యేవి. మా నాన్నగారు చచ్చి ఏ లోకంలో ఉన్నారో చేతులెత్తి నమస్కరించాలి. మీలాంటి ఉదార కుటుంబంలో పడవేసి నాకు మోక్షం గల్గించారు"

"ఏమిటిరా నాగేశ్వరం! పార్వతివిధంగా మారిపోయింది. ఆశ్చర్యంగా ఉందే? ఈ సన్యాసిగాడేదైనా మంత్రించినాడా?"

అక్కమాటలు వింటున్న చిన్మయానందం ముఖంలో చిరునవ్వు తప్ప మరేమీలేదు.

"పిన్నమ్మా! నన్ను క్షమించు. తల్లిలాంటిదానివి. ఏమేమో అన్నాను. అవన్నీ మీరు మనస్సులో పెట్టుకోలేదు. నా అదృష్టము."

పార్వతి సుభద్ర పాదాలు స్పృశించింది సుభద్రకు ఆనంద బాష్పా లాగలేదు. పార్వతిని హృదయానికి "ఎంత మంచిదానవమ్మా" అంటూ హత్తుకుంది.

"నన్ను క్షమించరూ! దయ్యం పట్టినట్లు మీతో పోట్లాడేదాన్ని" అంది, పార్వతి నాగేశ్వరంతో. నాగేశ్వరానికి ఆనందంతో కన్నులు చెమరించాయి.

"పరాయివానికిమల్లే నన్ను క్షమించమంటావేంటి? నీవేం తప్పు జేశావని నిన్ను క్షమించేది?" నాగేశ్వరం పార్వతిని వూరడించాడు.

"ఇంతకు సీతను ముకుందానికి ఇవ్వడంలో మన 'పారు' అభిప్రాయం?" సుభద్ర మొదలెట్టింది.

"పిన్నమ్మా! నేను చచ్చేంతకాలం మీ చల్లని నీడన బ్రతుకుతాను. నాకు మరేమీ అక్కర్లేదు. అంతా మీ ఇష్టము ఇకమీదట నాకే బాధ్యతా వద్దు ఇవిగో బీరువా తాళం చెవులు. వీనికొరకు మావారి మనస్సు ఎంతో బాధ పెట్టాను. పాపిష్టి దాన్ని."

"అమ్మయ్యా! ఈ నాటిక మనింటిలో తుపాను వెలిసింది." సీత మాటలకు అందరూ నవ్వుకున్నారు. "కాదమ్మా! మీ ఇంటిలో నెలకొన్న తిమిరావళి విచ్చింది." చిన్మయానందం నవ్వాడు. నిజమే అన్నట్లు వీధిలో 'ఢాం' 'ఢాం' అనే శబ్దాలు విన వచ్చాయి చిన్మయానందం అదిరిపడ్డాడు.

"అట్లా అదిరిపోతావేమిరా? ఈదినం దీపావళి గదూ పిల్లలు కుంకలు మతాబులు కాల్చడం పగలే ప్రారంభించారు"

సుభద్ర మాటలు ముగియకముందే మరో మారు మతాబులు 'ఢాం- ఢాం' అన్నాయి.

"దీపావళి వచ్చింది—తిమిరావళి విచ్చిం అంటూ చిన్మయానందం సంతృప్తిగా నవ్వాడు ★

29-1-1965 శుక్రవారం మొదలు 4-2-1965 గురువారం వరకు.

మీ	మే	వృ	మి
	గు	రా	
శ	వారఫలం		
ర బు	మహేష్		
చం శు	కే		కు

మేషం :

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

ఈవారం వృత్తి వ్యాపారాల్లో ప్రోత్సాహకరమైన సంఘటనలు జరుగుతాయి. వ్యాపారంలో మీరు యిదివరకు ప్రయత్నించిన వ్యవహారాలు యిప్పుడు ఫలించగల సూచనలు ఉన్నాయి. వృత్తి ఉద్యోగాల్లో పాటివారిలో గౌరవం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగానే ఉంటాయి గాని ఇతరుల నిమిత్తం మీరు యిబ్బందికి గురి కాగలరు. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా కొంత వరకు లాభిస్తాయి. దూరప్రయాణాల్లో లాభం కంటే నష్టమే అధికంగా ఉంటుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయతగదు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉంటుంది. పాటివారితో మాట పట్టింపులు రావచ్చును. నూతన విషయాలను తెల్సుకొంటారు.

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగ 1, 2 పా.)

ఈవారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో ఆందోళన కలిగించే పరిస్థితులు ఏర్పడడంవలన తరువాత కొంత అభివృద్ధి సాధించినా కూడా ఈవారం సంతృప్తికరంగా ఉండదు. నూతన వ్యవహారాలు ప్రారంభించడానికి సమయంకాదు. వృత్తిలో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని మోసం చేసే ప్రమాదం ఉంది. కాబట్టి జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం. ఉద్యోగంలో మీ పరిస్థితి యథాతథంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. సాహిత్యరంగంలో మీ కృషికి ఆటంకాలు రావచ్చులు. ఆరోగ్యం అంత బాగా ఉండదు. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉండవు.

స్త్రీలకు—ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది కుటుంబ వ్యవహారాల్లో శ్రమ పెరుగుతుంది. శుభకార్య విషయాల్లోఅనుకూలవార్తలను వింటారు.

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు, 1, 2, 3 పా.)

ఈవారం వృత్తి వ్యాపారాలు బాగానే ఉంటాయి గాని విశేషమైన ప్రయోజనాన్ని ఆశించడానికి అవకాశం లేదు. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు రాగల సూచనలు ఉన్నాయి. వృత్తిలో పాటివారితో మాట పట్టింపులు రావచ్చును. ఉద్యోగంలో మీ పరిస్థితి ఇదివరకటికంటే బాగా ఉంటుంది. వారాంతంలో చేసే ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందక మీ కార్యక్రమాలను మార్చుకోవలసి వస్తుంది రాజకీయ వ్యవహారాల్లో నూతనోద్యమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువర్గంలో గౌరవం లభిస్తుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష.)

ఈవారం వృత్తి వ్యాపారాల్లో మీరు చేసే ప్రయత్నాలవల్ల వెంటనే ప్రయోజనం కలగకపోయినా ముందుముందు వాటివల్ల చాలా మేలును పొందగలరు. వ్యాపారంలో కొన్ని వ్యవహారాలు చేజారిపోతున్నా యేమీ చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలను, పూర్తిగా నెరవేరేవరకు నమ్మడానికి అవకాశంలేదు. వృత్తిలో మీ పరిశ్రమకు తగిన ప్రతిఫలాన్ని పొందగలరు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ఆర్థికంగా ఇంతవరకు ఉన్న ఒత్తిడి చాలవరకు తగ్గుతుంది. స్థిరాస్థి వ్యవహారాల్లో పెద్ద మార్పులేమీ రాకపోవచ్చును. ఆరోగ్యం బాగానే ఉన్నా మానసికాందోళన కలుగుతుంది.

స్త్రీలకు— సాంఘిక కార్యక్రమాలు సంతృప్తికరంగా ఉంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు. అలంకార వస్తువులు కొంటారు.

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఈవారం వృత్తి వ్యాపారాల్లో ఆదాయం మామూలుగానే ఉన్నా రావలసిన డబ్బు సమయానికి అందకపోవడం కొంచెం యిబ్బంది కలగవచ్చును. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగానే ఉంటాయి. నూతన వ్యాపారంలో నష్టం రావచ్చును. వృత్తిలో ప్రయోజనంగల సంభావణలు జరుపుతారు. ఉద్యోగంలో మీ పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. వారం మధ్యలో చేసే ప్రయాణాలు ఫలించకపోవచ్చును. సాహిత్య కళారంగాల్లో కృషిచేసేవారికి అనుకూలమైన సమయం. కోర్టు వ్యవహారాలు ఇదివరకటికంటె బాగా ఉంటాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది.

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా నెరవేరతాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

ఈవారం ధరలు

అపరాల ధరలు తగ్గవచ్చును. బెల్లం ధర నిలకడగా ఉండదు. వారం ప్రారంభంలో తగ్గినా, వారాంతానికి మరల పెరుగుతుంది. నూనె నువ్వుల ధరలు కొంచెం పెరిగి నిలకడగా ఉంటాయి. పసుపు ధర తగ్గుతుంది. చింతపండు ధర నిలకడగా ఉంటుంది.

కన్య :

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

వృత్తి వ్యాపారాలలో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా జరిగిపోయినా, మీరు ఇదివరకు జరిపిన వ్యవహారాలవల్ల ఆందోళన కలగడం వలన ఈవారం సంతృప్తికరంగా ఉండకపోవచ్చును. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాల్లో సామాన్యమైన ఫలితంతో సంతృప్తి పొందడం మంచిది. రావలసిన డబ్బుమీద ఆధారపడి యితరులకు వాగ్దానాలు చేయడం మంచిదికాదు. ఉద్యోగంలో మీ పరిస్థితి సామాన్యంగా ఉంటుంది. మీకంటే తక్కువవారే మిమ్మల్ని వ్యతిరేకించే సూచనలు ఉన్నాయి. కోర్టు వ్యవహారాల్లో వారాంతంలో కొంచం శ్రమ కలగవచ్చును. స్వల్ప అనారోగ్య సూచనలు ఉన్నాయి.

స్త్రీలకు—ఆరోగ్యం, వారాంతంలో బాగా ఉంటుంది. పుణ్యకార్యాలు చేస్తారు. ఉద్యోగినులకు మంచి సమయం.

తుల :

(చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ, 1,2,3 పా)

ఈ వారం వృత్తి వ్యాపారాల్లో తగినంత అభివృద్ధిని సాధించగలరు. కాని కార్యసాధన కోసం అప్పుడప్పుడు మీ అభిప్రాయాలకు విరుద్ధంగా వ్యవహరించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాల్లో అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి. వృత్తిలో ప్రయోజనంగల పరిచయాలు లభిస్తాయి. ఉద్యోగంలో మీ మంచితనమే కొన్ని యిబ్బందులకు కారణం కావచ్చును. సాహసముతో కూడిన వ్యవహారాలు స్వల్పంగా లాభిస్తాయి. స్థిరాస్థి వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది.

స్త్రీలకు—సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు. సంతానానికి కించిదనారోగ్యం చేయవచ్చును.

వృశ్చికం :

(విశాఖ 4-వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ప్రతి వ్యవహారమూ ఆదర్శప్రాయంగా నెరవేర్చడానికి ప్రయత్నించడం వలన అనవసరమైన వ్యయ ప్రయాసలకు గురికాగల సూచనలు ఉన్నాయి. వ్యాపారంలో యెవరినీ విశేషంగా నమ్మి వ్యవహరించడం మంచిదికాదు. వృత్తిలో పాటి

వారితో మాట పట్టింపులకు రావచ్చును. ఉద్యోగంలో మార్పుల కోసం ప్రయత్నం చేయడం మంచిది కాదు. ఆర్థిక వ్యవహారాలు వారం ప్రారంభంలో బాగా ఉన్నా వారాంతానికి కొంచెం ఇబ్బంది కలుగుతుంది. నూతన వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాల్లో మిత్రుల వల్లనే అపకారం జరగవచ్చును. శుభ కార్యాలు నిరాటంకంగా నెరవేరతాయి.

స్త్రీలకు—ఈ వారం అన్ని విధాలా అనుకూలంగా ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈ వారం వృత్తి వ్యాపారాల్లో ప్రోత్సాహకరమైన సంఘటనలు జరుగుతాయి. ఆదాయం అంతగా పెరుగక పోయినా, యేదో ఒక విధంగా డబ్బు యెప్పుడూ చేతిలో ఉండడం వలన అన్ని వ్యవహారాలూ ఒడుదుడుకులు లేకుండా జరిగిపోతాయి. వృత్తిలో ఇదివరకు ఉన్న పోటీ తగ్గినా, పూర్తిగా అనుకూలతను ఆశించడానికి అవకాశం లేదు. ఉద్యోగంలో ఇతరుల కారణంగా మీరు అధికారుల మందలింపులకు గురికాగల ప్రమాదం ఉంది. సాహసముతో కూడిన వ్యవహారాలు అంతగా ఫలించవు. వారాంతంలో సంతోషకరమైన వార్తలను వింటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి.

మకరం :

(ఉషా 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

గడచిన కొద్ది వారాలకంటే ఈ వారం అనుకూలంగా ఉంటుంది. కొన్ని వ్యవహారాల్లో మీరు ఊహించిన దానికంటే అధిక వ్యయం జరగడం వలన ఆర్థికంగా కొంచెం ఇబ్బంది కలగవచ్చును. వ్యాపారంలో ముమ్ముందు మీకు లాభించగల మార్పులు జరుగుతాయి. వృత్తిలో ప్రయాణాలు చేయడం వలన ప్రయాస మాత్రం మిగులుతుంది. ఉద్యోగంలో అధికారుల అభిమానాలను పొందగలరు. ఇంతవరకు మీకు ఆందోళన కలిగిస్తున్న వ్యవహారాలు పరిష్కరింపబడగల సూచనలు ఉన్నాయి. డబ్బు ఇచ్చి పుచ్చుకోవడాల్లో చికాకులు రావచ్చును. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు— ఈ వారం విశేషమైన అనుకూలతను ఆశించడానికి అవకాశం లేదు. బంధువులకు సహాయం చేస్తారు. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భా. 1, 2, 3పా)

వృత్తి వ్యాపారాల్లో మీరు పొందిన ప్రయాసకు తగిన ప్రయోజనం లభించదు. కొన్ని వ్యవహారాల్లో లాభం వచ్చినా, మరికొన్ని వ్యవహారాల్లో నష్టం రావడం వలన మీరు సాధించినది యేమీ ఉండక పోవచ్చును. మీరు స్వంతంగా చేసే వ్యాపారాల కంటే భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తిలో మార్పుల కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చును. ఉద్యోగంలో మీ పరిస్థితి యథాతథంగా ఉంటుంది. వారం ప్రారంభంలో సాహసముతో కూడిన వ్యవహారాలు కొంచెం లాభించవచ్చును. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

స్త్రీలకు, బంధువుల వ్యవహారాల్లో చికాకులు వస్తాయి. అధిక వ్యయం జరుగుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

మీనం :

(పూ. భాద్ర, 4 పా, ఉ. భా. రేవతి.)

అప్పుడప్పుడు వృత్తి వ్యాపారాల్లో కొద్ది చికాకులు వచ్చినా, మొత్తం మీద ఆదాయం పెరగడం వలన ఈ వారం సంతృప్తికరంగానే ఉంటుంది. భాగస్వాములతో భేదాభిప్రాయాలు యేర్పడడం వలన ముఖ్యమైన వ్యవహారాలు నిలిచిపోగల సూచనలు ఉన్నాయి. వృత్తిలో మీరు ఇదివరకు ప్రయత్నించిన వ్యవహారాలు ఇప్పుడు నెరవేరతాయి. ఉద్యోగంలో కొంచెం కార్యభారం పెరిగినా గౌరవం బాగా ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా లాభించగల సూచనలు ఉన్నాయి. స్థిరాస్తి వ్యవహారాల్లో కొత్త సమస్యలు తలయెత్తవచ్చును. ప్రేమ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉండవు.

స్త్రీలకు— ఈ వారం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరగవచ్చును. నూతన విషయాలను తెల్సుకొంటారు. ★

జన్మదినఫలం

జనవరి-29

ఆదాయం మామూలుగానే ఉన్నా వృత్తి వ్యాపారాల్లో సామాన్య వ్యవహారాలకు కూడా విశేషమైన ప్రయత్నం చేయవలసిన అవసరం తరచు ఏర్పడుతుండడంవలన ఈ సంవత్సరం అంత సంతృప్తికరంగా ఉండదు. వ్యాపారంలో మిమ్మల్ని ఎదుట పొగడుతూ చాటున దూషించే వ్యక్తులతో వ్యవహరించవలసి వస్తుంది. వ్యాపారంలో క్రమాభివృద్ధిని సాధిస్తారు. వృత్తిలో మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. కాబట్టి జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం. ఉద్యోగంలో చెప్పతగిన మార్పులు ఏమీ రాకపోవచ్చును. కాని మీకు వ్యతిరేకంగా కొన్ని ముఠాలు పనిచేయగల ప్రమాదం ఉంది. ఆరోగ్యం బాగానే ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగల సూచనలు ఉన్నాయి.

జనవరి-30

ఈ సంవత్సరం అన్ని విధాలా అనుకూలంగా ఉంటుంది. ఇంతవరకు కేవలం మీ ఆశయాలుగా ఉన్న వ్యవహారాలు యిప్పుడు కార్యరూపం ధరించడానికి అవకాశాలు లభిస్తాయి. వృత్తి వ్యాపారాల్లో నేరవగా ముందడుగు వేయవలసిన సమయం. వ్యాపారంలో కొన్ని వ్యవహారాలు మీ స్వాధీనం నుంచి తప్పిపోవచ్చును గాని వాటవల్ల నష్టం ఏమీ కలగదు. వృత్తిలో పోటీవారితో పోటీ పెరిగినా మీ కార్యక్రమాల్లో తగిన అభివృద్ధిని సాధించగలరు. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు వస్తాయి. వ్యాపారం భారీ ఎత్తున చేయడంవలన అప్పుడప్పుడు ఆర్థికంగా ఒత్తిడి రావచ్చును. ఆరోగ్యం బాగానే ఉంటుంది కుటుంబ వ్యవహారాల్లో భేదాభిప్రాయాలు రావచ్చును. విద్యార్థులకు క్లాసు రాగల సూచనలు ఉన్నాయి. రాజకీయ నాయకులకు, కంట్రాక్టర్లకు మంచి సమయం.

జనవరి-31

ఈ సంవత్సరం సామాన్యంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో భారీ వ్యవహారాలకు పూనుకోవడం మంచిదికాదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రావచ్చును. మీకు ఇంతవరకు సన్నిహితంగా ఉన్న వ్యక్తులే కొంతమంది మోసం చేయడానికి ప్రయత్నం చేస్తారు. కాబట్టి ముఖ్యమైన వ్యవహారాలు మీరు స్వయంగా చూడడం మంచిది. వృత్తిలో పోటీవారితో పోటీ అధికం కాగల సూచనలు ఉన్నాయి. ఉద్యోగంలో ఉన్న స్థానాన్ని నిలబెట్టుకొంటే చాలునవే పరిస్థితి కూడా అప్పుడప్పుడు ఏర్పడవచ్చును. కాని సంవత్సరాంతానికి కొంత మంచి జరుగవచ్చును. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది. మీ ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది కాని, సంతానానికి అనారోగ్యం చేయవచ్చును. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. విద్యార్థులు మొదటనుంచి శ్రద్ధగా చదవడం మంచిది.

ఫిబ్రవరి-1

ఆర్థికంగా అప్పుడప్పుడు ఒత్తిడి వచ్చినా ఏదో ఒక విధంగా వృత్తి వ్యాపారాల్లో తగినంత అభివృద్ధిని సాధించడానికి అవకాశాలు ఏర్పడడంవలన ఈ సంవత్సరం సంతృప్తికరంగానే ఉంటుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో ఆకస్మికంగా అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో నూతనావకాశాలు లభించడంవలన ఆదాయం పెరుగుతుంది. వృత్తిలో ఇంతవరకు మీపట్ల అసహనం చూపినవారు కూడా మిమ్మల్ని గౌరవిస్తారు. ఉద్యోగంలో అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. డబ్బుకు సంబంధించిన వాగ్దానాలు చేయడంవలన ముమ్ముందు యిబ్బందులకు గురి కాగలరు. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. బంధువర్గంలో గౌరవం లభిస్తుంది. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు.

ఫిబ్రవరి-2

ఈ సంవత్సరం జరిగే సంఘటనలు మీ జీవితంలో ప్రముఖపాత్రను వహిస్తాయి. వృత్తి వ్యాపారాల్లో వెంటనే విశేషమైన ప్రయోజనం లేకపోయినా మీ భవిష్య దభివృద్ధికి కావలసిన మార్పులు జరుగుతాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తిలో నూతనావకాశాలు, ప్రయోజనంగల పరిచయాలు లభిస్తాయి. ఉద్యోగంలో అనుకూలత లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు గత సంవత్సరం కంటె బాగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా లాభించవచ్చును. సాంఘిక కార్యక్రమాల్లో మీయెడల ఇంతవరకు ముభావంగా ఉన్నవారు కూడా యిప్పుడు గౌరవిస్తారు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు బాగానే ఉంటాయి. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు.


ఫిబ్రవరి-3

గడచిన కొద్ది సంవత్సరాలకంటే ఈ సంవత్సరం ప్రోత్సాహకరంగా ఉంటుంది. జీవితంలో ఇటువంటి సమయాలు చాలా అరుదుగా వస్తాయి కాబట్టి మీ భవిష్య దభివృద్ధికి అవసరమైన దీర్ఘకాలిక ప్రణాళికలు అమలుపరచడానికి అనువైన సమయం. వృత్తి వ్యాపారాల్లో ఆదాయంతోపాటు అంతస్తు కూడా పెరుగుతుంది. మీకు అంతగా యిష్టం లేకపోయినా, ఇతరుల వ్యవహారాల్లో జోక్యం చేసుకొనవలసిన, పరిస్థితి ఏర్పడుతుంది. వృత్తిలో ఇంతవరకు ఉన్న పోటీ చాలవరకు తొలగిపోతుంది. ఉద్యోగంలో ఉన్నతస్థానం లభించగల సూచనలు ఉన్నాయి. రాజకీయ వ్యవహారాల్లో బాధ్యతలో కూడిన పదవిని నిర్వహిస్తారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు అంత బాగా , ఉండకపోవచ్చును. విద్యార్థులకు కొంచెం శ్రమమీద క్లాసు రావచ్చును.

ఫిబ్రవరి-4

ఈ సంవత్సరం చాలా శ్రమమీద వృత్తి వ్యాపారాల్లో స్వల్పాభివృద్ధిని సాధించగల సూచనలు ఉన్నాయి. వ్యాపారంలో మీరు ఇదివరకు జరిపిన వ్యవహారాల్లో ఆందోళన కలిగించే పరిణామాలు కలుగవచ్చును. భాగస్వామిత్వాన చేసే వ్యాపారల్లో నష్టం రాగల సూచనలు ఉన్నాయి. వృత్తిలో ఎన్నో అవకాశాలు కన్పిస్తూ ఉంటాయి కాని అవి కార్యరూపాన్ని ధరించడం చాలా కష్టం. ఉద్యోగంలో ప్రయోజనంలేని శ్రమను పొందవలసి ఉంటుంది. కొన్ని వ్యవహారాల్లో మీ మంచితనమే మీకు చికాకులను కలిగించవచ్చును. కోర్టు వ్యవహారాల్లో అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి. ఆరోగ్యం ప్రస్తుతం బాగానే ఉన్నా, శరీర శ్రమతో కూడిన కార్యక్రమాలు పనికిరావు. శుభకార్యాలంగా ధన వ్యయం జరుగుతుంది. పుణ్య కార్యాలు చేస్తారు. విద్యార్థులు చాలా శ్రమమీద కృతార్థులు కావచ్చును. ★

మరణించని మానవుడు



హా హనుమంతరావు

భయంకరంగా ఉంది ప్రకృతి విజృంభించింది. ఆకాశంలో మేఘాలు రూపులు మార్చుకుంటున్నాయి. హోరుమని పెద్దగా గాలి వీస్తున్నది. దివాకర్ కిటికి లోంచి బయటకు చూస్తున్నాడు. ఉన్నట్లుండి కుండపోతగా వర్షం ప్రారంభించింది. దివాకర్ తలుపులు అన్నీ మూశాడు. దగ్గరలో పిడుగు పడినట్లు పెద్దగా శబ్దమయింది. అప్రయత్నంగా వణికిపోయాడు దివాకర్. అంతలో సన్నగా పిలుపు వినబడింది....

''టెలిగ్రాం. సాబ్.. టెలిగ్రాం..''

తలుపు తెరిచి టెలిగ్రం అందుకున్నాడు.

సంతకం పెట్టించుకొని వెళ్ళిపోయాడు మెసెంజర్.

వణికే చేతులతో కవరు విప్పి ఆదుర్దాతో చదివాడు.

''చెల్లెలు ప్రమాదస్థితిలో ఉంది. వెంటనే రావలెను— బావ''

ఒక్క మెరుపు మెరిసింది. పిడుగు వెంబడించింది.

''చెల్లీ.. సుధా..'' అన్నాడు బిగ్గరగా దివాకర్.

వాన జల్లు ఒక్కసారిగా గదిలోపలికి ప్రవేశించింది. గాలికి లైటు కదులుతున్నది.

''సుధా.. సుధా..'' అంటూ గొణుక్కున్నాడు. అతని నేత్రాలు వర్షిస్తున్నాయి.

''అన్నయ్యా.. ఒక్కసారి రావా ?.. ఎందు కన్నయ్యా నేనంటే అంత కోపం.. పోని నేను చని పోతే నాకోసం ఒక కన్నీటి చుక్కనైనా రాలుస్తావా? నా శవాన్ని చూడడానికైనా వస్తావా ?'' దీనాతి దీనంగా చెల్లెలి మొహం, దివాకర్ కళ్ళల్లో మెదిలింది.

నుదుటను పట్టిన చెమటను తుడుచుకున్నాడు. తలుపులు వేశాడు. వెళ్ళడానికి మనస్సంగీకరించడం లేదు. వెళ్ళకుండా ఉండలేడు. ఉదాసీనంగా నిట్టూర్చాడు.

అతని మస్తిష్కంలో ఏవో జ్ఞాపకాలు కదులుతున్నాయి. ఆ బలవంతమైన జ్ఞాపకాలకు దూరం కాలేక పోతున్నాడు. గత కొద్ది రోజుల క్రితం చెల్లెలు వ్రాసిన ఉత్తరం గుర్తుకు వచ్చింది.

అన్నయ్యా, నీకు హైదరాబాదు ట్రాన్సఫర్ అయినట్లు తెలిసింది. హైదరాబాదు వెళ్ళే టప్పుడు ఒకసారి ఇక్కడికి వస్తావుకదూ.... ఈసారి తప్పక రావాలి అన్నయ్యా.. నీకో శుభ వార్త చెప్పాలి.. నువ్వు తప్పక రావాలి.. వదినకు నమస్కారములు చెప్పు. పిల్లలకు ఆశీర్వాదాలు. నమస్కారాలతో, నీ ఆశీర్వచనాలకై ఎదురు చూసే— నీ చెల్లెలు సుధ.

''శుభ వార్త.. శుభ వార్త..'' అంటూ కసిగా ఆ రోజు ఆ ఉత్తరాన్ని చరిపి వేశాడు ఉన్మత్తుడిలా.

లైటు ఆరిపోయింది. దూరంగా కుక్క ఏడుస్తున్నది.. ప్రకృతి మరింత విజృంభించింది. అతనిలో అనేక ఆలోచనలు సుడులు తిరుగుతున్నాయి. శరీరమంతా చెమటలు పడుతున్నాయి–

''అమ్మా..'' అంటూ నుదురు నొక్కుకున్నాడు.

''బాబూ... దానికి ఇంక తల్లీ, తండ్రీ నువ్వే బాబూ..''

ఆ నాడు తల్లి ఆ నిర్ణయం అడిగినా అంటే మనఃపూర్వకంగా అంగీకరించాడు.

"దాన్ని పెంచి పెద్దదాన్ని చేసి ఒక గౌరవనీయ కుటుంబ కోడలుగా చేయవలసిన బాధ్యత నీపై ఉంది బాబూ—" అంటూ ఆరు సంవత్సరాల సుధను అప్పగించి కన్ను మూసింది తల్లి.

ఆ నాడు తల్లికి వాగ్దానం చేశాడు. కాని ఈ నాడు వాగ్దాన భంగం చేశాడు. కారణం ? సుధ చెయ్యరాని పని చేసింది. అందుకే తనకు కోపం.. ఈ ప్రపంచంలో ఎవరిని ప్రేమించనంతగా ప్రేమించి సుధను పెంచి పెద్ద చేశాడు. విద్యా బుద్ధులు నేర్పాడు. ఇంటర్‌లో ఫస్టుక్లాసు వచ్చిందంటే మురిసిపోయాడు, ఆర్థిక ఇబ్బందుల వల్ల బి.ఏ.లో చేరిపించాడు. చెల్లెలకు ఎటువంటి లోటు చెయ్యలేదు. సుధకు కూడా అన్నయ్య అంటే అపారమైన ప్రేమ. వదిన అంటే వల్లమాలిన అభిమానం.

దివాకర్ నయనాలు అశ్రుపూరితాలయినాయి. ఆ కన్నీటి వెనకాల ఏవో దృశ్యాలు కనబడుతున్నాయి.

* * *

"వదినా.. అన్నయ్య వచ్చిన తరువాత అన్నం తింటాను"

"మీ అన్నయ్య ఇప్పుడు వస్తారా ? రోజూ ఆయనతోటి తింటున్నాంగా.. ఇవాళ నాకు ఆకలేస్తోంది బాబూ—" అంది పార్వతి ప్రతిమాలే ధోరణిలో

"లేదు వదిన.. ఇవాళ అన్నయ్యతో చాలా విశేషాలు మాట్లాడాలి." అంది గోముగా సుధ.

"అప్పుడే తొమ్మిది అయింది. సినిమాకు వెళ్ళారేమో—"

"నువ్వు తిను వదినా—"

"నీ కాలేజి విషయాలు, మీ అన్నయ్య ఆఫీసు విశేషాలు వింటే గాని నాకు అన్నం సయించదు—

"ఆ—" అంది కళ్ళు పెద్దవి చేస్తూ సుధ...

* * *

తనకోసం సుధ ఉండేది. రోజూ ఎన్నో కబుర్లు చెప్పేది. తనంటే వల్లమాలిన ప్రేమ.. అభిమానం. కాని.. కాని. దివాకర్ మనస్సు మూగబోయింది. గాఢంగా నిట్టూర్పు విడిచి ఆలోచించాడు. అతనిలో పశ్చాత్తాపము అంత కంతకు ప్రబలుతోంది. సుధ తప్పుపని చేసి ఉండవచ్చు. అవి పెద్ద శిక్షలకు అర్హాలు కావచ్చు కాని ఈ నాడు తుది ఘడియలలో ఉంది. తనని చూడా లనుకుంటున్నది నిర్దయగా తాను ఇంతవరకు తప్పించు కున్నాడు.. కాని నేడు. సుధకు తాను, భర్త తప్ప దగ్గిర వాళ్ళు ఎవరున్నారు.. తాను వెళ్ళకపోతే "

అతని శరీరంలో రక్త ప్రసరణ ఆగిపోయింది. ఒక్క క్షణం నిర్జీవుడై పోయాడు. మొహంలో రంగులు మారాయి పిడికిలి బిగించాడు.. గాని చెల్లెలి మీది వాత్సల్యానికి దూరం కాలేకపోయాడు. కన్నీళ్ళు తుడుచుకున్నాడు వెళ్ళాలి తాను వెళ్ళాలని నిశ్చయించుకున్నాడు. గుప్పుమని లైటు వెలిగింది. కిటికీ తలుపులు తెరిచాడు. మేఘాలు గాలికి తేలి పోతున్నాయి. మిణుక్, మిణుక్ మంటూ నక్షత్రాలు మెరుస్తున్నాయి. ఇంటివాళ్ళు సినిమాకు వెళ్ళినట్లు న్నారు అంతా నిశ్శబ్దంగా ఉంది. హాల్లోంచి గోడ గడియారం గంటలు కొడుతున్నది.

* * *

తారురోడ్డును చీల్చుకుంటూ పోతున్నది రైలు. దివాకర్ మనస్సు "గతం" వైపు పరిగెడు తోంది. అతని కళ్ళముందర అనేక సంఘటనలు కదులుతున్నాయి.

* * *

"అమ్మా.. సుధా.. నీ అభిలాష, అభినందనీయమైనది కాదమ్మా—" అన్నాడు నెమ్మదిగా దివాకర్

"ఏమిటన్నయ్యా నువ్వు అనేది ?" అంటూ వేల చూపులు చూస్తూ ప్రశ్నించింది సుధ.

"నేను నిర్ణయించిన వరుణ్ణి చేసుకో తల్లీ—" అన్నాడు ప్రతిమాలే ధోరణిలో సౌమ్యంగా దివాకర్

"అన్నయ్యా—" నోరు పెగలలేదు. ఆమె నయనాలు శ్రావణ మేఘాలయినాయి.

"పోనీ సుధా నీ కిష్టమైన వ్యక్తిని మనవాళ్ళల్లో నిర్ణయించుకో అమ్మా.." అంటూ సుధ జుత్తు నిమిరింది పార్వతి.

"వదినా నువ్వు కూడా ఇలా అంటే నేనేమై పోవాలి—"

ఆమె కంఠం వణికింది. దివాకర్ కోపంగా అన్నాడు.

"ఆ నరసింహానికి ఏమి తక్కువ ?"

"అదే ప్రశ్న సుకుమార్ గారికి వేసుకోండి— అన్నయ్యా—"

కళ్ళు దించేసింది సుధ. రెండు క్షణాలు నిశ్శబ్దం..

"వాడి పేరు నా ముందర ఎత్తకు—" అన్నాడు ఈసడింపుగా దివాకర్.

"క్షమించు అన్నయ్యా.. ఆయనకేమి తక్కువో నాకు పాలుపోకుండా ఉంది.. పెద్ద చదువు. మంచి ఉద్యోగం.. గౌరవనీయమైన కుటుంబం.. పెద్ద ఆస్తి లేక పోయినా మనకు తీసిపోరు. పైగా—" అర్ధోక్తిలో ఆగిపోయింది సుధ

"ఇరువురు ఒకరిని ఒకరు ప్రేమించుకొని ఉండవచ్చు.. కాని అతనిది మనకులం కాదు తల్లీ ఈ వివాహం అంతా హర్షించ తగినది కాదమ్మా." అంటూ హితవచనాలు పలకసాగింది పార్వతి

"ఈ కులాలు, మతాలు, వర్గాలు, మనం ఏర్పరుచుకున్నవే కదా వదినా—"

సుధ మాటలకు అడ్డువస్తూ కఠినంగా అన్నాడు.

"నువ్వు అనవసరంగా మాట్లాడకు సుధా.. నిన్న కాక మొన్న కళ్ళు తెరిచావు. మాకు నీతులు చెపుతున్నావా ?"

పార్వతి భయపడింది. నెమ్మదిగా సుధ కళ్ళల్లోకి చూస్తూ

"సుధమ్మా.. అత్తయ్యగారు చనిపోతూ నిన్ను మాకు అప్పగించారు అప్పటి నుండి ఎంతో ప్రేమతో పెంచాము. మీ అన్నయ్యకు, మనకు, కుటుంబానికి ఎటువంటి కళంకము రాకుండ చెయ్యవలసిన బాధ్యత నీపై కూడా ఉందమ్మా.." అంటూ హృదయంత వచనాలు పలికింది.

"వదినా.. నన్ను క్షమించు.."

"నేను క్షమించినా, అమ్మా నిన్ను క్షమించదు సుధా.. క్షమించదు — పైగా పంతో క్షోభ పడుతుంది—"

"అన్నయ్యా.. నువ్వు నన్ను క్షమిస్తే, అమ్మ తప్పకుండా క్షమిస్తుంది"

"ఇంతకీ నీవు పట్టువదల వంటావు"

సుధకు మనసనే అరణ్య మయింది.

"అయితే వెంటనే ఇక్కడ నుండి వెళ్ళిపోయి వాడిదగ్గరే ఉండు.. అసలు నీకు అన్నయ్యలేడు.. నాకు చెల్లెలు లేదు."

"ఏమండి. ఆవేశ పడకండి.. మనం కొంచెం ఆలోచించాలి"

"పార్వతి నువ్వు అనవసరంగా ఈ విషయంలో శోక్యం కలుగ జేసుకోకు.. దానికి అన్నయ్యలేడు. వాడు చనిపోయాడు.. అందుకే అది నిరంకుశురాలై పోయింది. నేను మరణించాను పూర్తిగా మరణించాను.... నే నొక మరణించిన మానవుణ్ణి.." ఇంకా ఏదో అంటున్నాడు దివాకర్ పిచ్చిగా. సుధ కన్నీరు మున్నీరుగా ఏడుస్తున్నది.

పార్వతి ఏమి మాట్లాడలేక పోతున్నది.

గోడ గడియారంలోని ముళ్ళు పరిగెడుతున్నాయి.

క్యాలండరులో కాగితాలు చిరిగి పోతున్నాయి.

ఇప్పుడు సుధ, సుకుమార్ శ్రీమతి. దివాకర్ బద్ధవైరి.

చేతివేళ్ళు చురుక్కుమన్నాయి. ఉలిక్కిపడ్డాడు దివాకర్

సిగరెట్ క్రింద పడేశాడు. వేళ్ళు నొక్కుకున్నాడు.

అంతకన్నా చురుకైన మాటలే సుధమీద ప్రయోగించాడు తాను.

ఆమె, హృదయం చిన్నాభిన్నమైనట్లు బాధ పడేది.

పెండ్లి చేసుకుని ఆశీర్వదించమని వస్తే ఆ నాడు నిందించి పంపేశాను. సుధ కన్నీరు గాని, పార్వతి ఏడుపుగాని తన గుండెను కరిగించలేక పోయాయి..

కాని నేడు. అతని ఆలోచనలు ఆగి పోయినాయి.

విజయవాడ స్టేషన్‌లో రైలు ఆగింది.

ఇప్ప డెందుకో దివాకర్ తేలికైనట్లు ఫీల్ అవుతున్నాడు ప్లాట్‌ఫారం చివర వరకు వచ్చి ఆకాశంలో నక్షత్రాలు చూస్తూ ఆలోచిస్తున్నాడు. మానవుడు మారుతున్నాడు. పరిస్థితులు పరిసరాలు మారుతున్నాయి. తాను యుగధర్మం గ్రహించలేదు. మారుతున్న ప్రపంచాన్ని అందుకో లేదు...

కాని ఇప్పుడు.. దివాకర్ మనస్సులో మార్పు వచ్చింది. గబగబా మొహం కడుక్కున్నాడు. గడియారంవంక చూశాడు.. గుంటూరు బండి బయలు దేరడానికి ఇంకా గంట పైన ఉంది. టిఫిన్, కాఫీ సేవించాడు. గుంటూరు ప్లాట్‌ఫారం చేరుకున్నాడు. అనాలోచితంగా నడుస్తున్నాడు.

"అన్నయ్యా—" అంటూ నెమ్మదిగా ఒక పిలుపు వినబడింది. వెనక్కు తిరిగాడు దివాకర్. తూర్పు దిక్కున బాలభానుని కిరణాలు విచ్చుకుంటున్నాయి. ఆకాశం రక్త వర్ణం దాల్చింది.

"అన్నయ్యా. ఇక్కడ వేడిగా లేకపోతే తేవద్దు."

[illegible]
[illegible] "అదృష్ట" [illegible] అదృష్టవంతుడు అని అనుకున్నాడు దివాకర్.. తరువాత 'ఆమె'కేసి చూశాడు.

గుండ్రని మొహం.. పెద్ద పెద్ద కళ్ళు తలలో తురిమిన సన్నజాజి పూలు. గులాబీరంగు శరీరం కాళ్ళకు పసుపు. పిల్లవాడ్ని హృదయానికి హత్తుకుంటున్నది. అది ప్రథమ కాన్పు కావచ్చు ఆ కళ్ళల్లో ఏదో వెలుగు, గర్వం, చెంపల్లో కెంపులు తొణికిస లాడుతున్నాయి.

దివాకర్ నేత్రాలు చెమర్చాయి. తాను ఎన్నో ఊహించాడు. ఎన్నో కలలు కన్నాడు.. అవన్నీ కలలుగా మిగిలి పోయాయి. తన చెల్లెలు పెళ్ళి దివ్యంగా చెయ్యాలనీ, "మామయ్యా" అని పిలిపించుకోవాలనీ, బావగార్ని ప్రతి పండుగకు పిలవాలనీ ఎన్నో అనుకున్నాడు. కాని అన్నింటికి దూరమైపోయాడు.

కారణం తన మూర్ఖత్వం.... ఛాదస్తం.... సుధ, కాలేజిలో చదువుతున్నప్పుడు.. ఇంజనీరు సుకుమార్‌ని ప్రేమించింది. అది తనకు తెలుసు. సుకుమార్ మంచివాడని తెలుసు.. కాని లోకానికి భయపడ్డాడు ధైర్యం చేసి పెళ్ళి చేసుకుంది సుధ. తాను అభినందించలేదు.. అవమానించాడు . ఇప్పుడు అనుభవిస్తున్నాడు

అతని ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ విజిల్ మ్రోగింది. గబగబా రైలు ఎక్కాడు. అంతలో అతనికి, సుకుమార్ అన్న మాటలు గుర్తుకు వచ్చాయి.

"బావగారూ.. బిల్లు కొట్టారని సంతోషిస్తున్నారు కానీ, ఇది కదలాలి, ఎన్నిచోట్ల ఎంతసేపు ఆగాలో ఆ భగవంతుడికి కూడా తెలియదు.. తరువాత గుంటూరు చేరాలి—"

మరణించని మానవుడు

కంపార్టుమెంట్ అంతా మనుష్యులతో, బుట్టలతో, ఉమ్ములతో, చుట్టల పొగతో నిండిపోయింది.

దివాకర్ స్మృతి పథంలో ఇంకో సంఘటన మొదలౌతున్నది.. అప్పుడు తాను గుంటూరు నుండి విజయవాడకు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు. ఆ రోజు రైలు ఎక్కించడానికి వచ్చాడు.. అప్పుడు ఇలాగే బండి నిండా జనం. బుట్టలు.. అప్పుడు అన్నాడు "అయ్యా.. ఆరో పంచవర్ష ప్రణాళికలు పూర్తి అయితే గాని, మీరందరూ పడుకోడానికి, మీ వెంట తెచ్చుకున్న బుట్టలు, మూటలు సీట్లపై పరుచుకోడానికి వీలుండ"దంటూ వ్యంగ్యంగా చివాట్లు పెట్టాడు. తనకు సీటు సంపాదించాడు. అసలు సుకుమార్ సున్నిత హృదయుడు. తానే ఎంతో నిర్దయతో ప్రవర్తించాడు. సంస్కార రహితంగా అతని హృదయాన్ని గాయపరచాడు. రైలు కదిలింది.. దివాకర్ ఆలోచనలు వెనక్కు వెళ్ళాయి.

గుంటూరులో ఉన్నప్పుడు చెల్లెలు అప్పుడప్పుడు తనింటికి వచ్చేది. మౌనంగా వూరుకునే వాడు. తాను తిరిగి వెళ్ళేవాడు కాదు.. పార్వతిని వెళ్ళనిచ్చేవాడు కాదు . వాళ్ళకు దూరంగా ఉండాలని విజయవాడ మారాడు..

రైలు తన అలవాటు ప్రకారం కృష్ణ ఇవతల గట్టు దగ్గర ఆగింది. అది దుర్గంధ భరిత ప్రదేశం. దివాకర్ క్రిందకు దిగి, కృష్ణానది కేసి చూస్తూ ఆలోచిస్తున్నాడు.. విజయవాడ వచ్చిన తరువాత కూడా సుధ అప్పుడప్పుడు రావడం ప్రారంభించింది. అప్పుడు వైజాగు వెళ్ళాడు..

[illegible] హైదరాబాదు ట్రాన్స్‌ఫర్ అయ్యాడు.. అప్పుడు ఎందుకో చెల్లెలికి దూరం కావాలని ప్రయత్నించాడు.. కాని ఇప్పుడు.. తాను మారాలి.. తప్పదు తాను మారాలి.. సుధకు దూరం కాకూడదు.. తనకు సుధ, సుధకు తను తప్ప దగ్గిర వాళ్ళు రక్తసంబంధం ఉన్నవాళ్ళు ఎవరు ఉన్నారు. సుధకు దూరం కాకూడదు.

రిక్షా ఆగింది.

* * *

గబగబా కాంపౌండువాల్ దాటి లోపలికి ప్రవేశించాడు. వీధి తలుపు తాళంవేసి ఉంది. ప్రక్క భాగం వాళ్ళని అడిగాడు.

"ఏమండి సుకుమార్ గారు ఎక్కడికి వెళ్ళారు"

"ఇప్పుడే ఆసుపత్రికి వెళ్ళారు—"

"ఏ . ఆసుపత్రి ?"

"మిత్రప్రియ హాస్పటల్ — క్రొత్తపేట—"

ఇంటాయన ఇంకా ఏదో అడుగుతున్నాడు.

"థాంక్స్" అంటూ గబగబా రిక్షా ఎక్కాడు దివాకర్. రిక్షా పోతున్నది. "త్వరగా పోనియ్యమని" తొందర పెడుతున్నాడు.

ఓవర్ బిడ్జి మీద కష్టంగా తొక్కుతున్నాడు రిక్షావాలా

దివాకర్ మనస్సులో దేవుణ్ని ప్రార్థిస్తున్నాడు. చెల్లెల్ని రక్షించమని, తాను ఒక చాంధస్సుడననీ భగవంతుడ్ని వేడుకుంటున్నాడు. చర్చిలో గంటలు మ్రోగుతున్నాయి "హే భగవాన్ నన్ను క్షమించు.., క్షమించు" అంటూ మనస్సులో విలపిస్తున్నాడు.

"దిగండి బాబూ" రిక్షావాడి పిలుపుతో ఉలిక్కిపడి దిగాడు.

గేటు దగ్గరకురాగానే ఎడమ కన్ను అదిరినట్లయింది. గుండె బలహీనంగా కొట్టుకుంటున్నది. నెమ్మదిగా లోపలికి నడిచాడు.

ఒక కారు చుట్టూరా జనం గుమ్మిగూడి ఉన్నారు. సన్నగా ఎవరో ఏడుస్తున్నారు. ఎవరివో మాటలు వినబడుతున్నాయి.

"పాపం వాళ్ళన్నయ్య వస్తారని ఉంచారు—"

"హైదరాబాదు నుండి రావాలంటే మామూల్యమా ?"

"రాదలుచుకుంటే రాత్రికే రావచ్చు.. అసలు అతగాడికి రావడం ఇష్టం లేదు. ఎంత నిర్దయుడు"

"ఎన్నో ఉత్తరాలు రాశారుట—"


"అలాంటి వాళ్ళు బ్రతికున్న ఒకటే చచ్చినా ఒకటే—"

"చెల్లెలికి ఇంత బలవంతపు చావు తెప్పించి ఆ అన్నయ్య మాత్రం ఏమి సుఖపడతాడు—"

దివాకర్‌కు ఆ మాటలు శరాల్లా తగులుతున్నాయి.

గబగబా గుంపులో చొరబడి కారు కిటికీ లోంచి లోపలికి చూశాడు. ఒక్కసారి జేబురుమాలుతో మొహం తుడుచుకొని, గబగబా వరండాలోకి వెళ్ళాడు.

"నేను అదృష్టవంతుణ్ణి.. నా చెల్లెలు చని పోలేదు" అని అనుకున్నాడు. ఉన్న నాలుగు వరండాలు మూడుసార్లు తిరిగాడు. ఎవరు కనబడలేదు. మళ్ళీ ఇంకోసారి రెండో వరండాలోంచి వెళ్తూ



ఉంటే "బావగారూ" అంటూ సన్నగా పిలుపు వినబడింది. వెనక్కు తిరిగాడు దివాకర్.

స్తంభం ప్రక్కన నిల్చున్నాడు సుకుమార్. జుట్టు చెదిరిపోయింది. కళ్ళు ఎర్రగా ఉన్నాయి. చాలా దైన్యంగా ఉన్నాడు.

"గుర్తు పట్టలేక పోయాను క్షమించండి" అంటూ చేతులు కలిపాడు దివాకర్. ఉపహాసం చేసి అన్నాడు సుకుమార్

"మీకు శ్రమ కలిగించినట్లున్నాను—"

ఒక్కసారి సుకుమార్ కళ్ళల్లోకి చూసి కళ్ళు దించేశాడు దివాకర్

"మీరు వస్తారని వూహించలేదు—"

"నన్ను క్షమించండి బావగారూ.. సుధ.. సుధ ఎక్కడుంది—"

అతని నయనాలు అశ్రుపూరితాలయినాయి.

"ఒక అరగంట క్రితం పైన్స్ ప్రారంభ మయినాయి. కాన్పు చాలా కష్టమవుతుందని డాక్టర్ చెప్పింది—"

"మీరేం దిగులు పడకండి.. భగవంతుడు కాపాడు తాడు—"

సుకుమార్ మౌనంగా వూరుకున్నాడు.

"నన్ను క్షమించండి బావగారు. మిమ్మల్ని అనవసరంగా బాధ పెట్టాను.. నన్ను క్షమించండి" అంటూ చేతులు పట్టుకున్నాడు దివాకర్ "ఇప్పు డవన్నీ ఎందుకులెండి—" అంటూ మృదువుగా చేతులు విడిపించుకున్నాడు సుకుమార్.

రెండు నిమిషాలు నిశబ్దం రాజ్యమేలింది.

"గుడ్ న్యూస్. మొగపిల్లాడు. మిస్టర్ సుకుమార్. తల్లీ పిల్లాడు కుశాలా కాని—" అంటూ ఆగింది డాక్టర్.

"ఏమి డాక్టర్—" అంటూ ఆదుర్దాగా అడిగాడు సుకుమార్.

"అమె.. పాపం.. అమ్మా.. అమ్మా.. అన్నయా అన్నయ్యా.. అంటూ కలవరించింది.. వాళ్ళన్నయ్యను పిలిస్తే మంచిది"

"నేనే వాళ్ళ అన్నయ్యను.. ఇప్పుడు చూడ వచ్చా" అన్నాడు గంభీరంగా దివాకర్ అతని మొహంలో జీవంలేదు..

"ష్యూ ర్. ఇక భరవాలేదు.. కొంచెంసేపు ఆగాలి.." అంటూ వెళ్ళిపోయింది డాక్టర్ మిత్ర ప్రియం.

"బావా. నా సుధను నాకు దక్కించావు—" అంటూ దివాకర్ చేతిని నొక్కాడు సుకుమార్

"నేనింతవరకు నా చెల్లెల్ని అనవసరంగా దూరం చేసుకున్నాను.. కాని నేడు—" దివాకర్ కంఠం గాద్గదిక మయింది.

"బావగారు పెళ్ళి అయిన దగ్గర నుండి మీచెల్లెలు యమయాతన అనుభవించింది. అటు మీరు దూరమైపోతే, నన్ను విడిచి వెళ్ళలేక ఎంతో విలపించింది.. పెండ్లి అయిన తరువాత మీ మనస్సు మార్చు కుంటారని ఎంతో ఆశించింది.. కాని—"

దివాకర్ పిచ్చిగా చూస్తున్నాడు.

"మీరామె ఆశలు వన్నీ వమ్ము చేశారు.... ఎన్నో ఉత్తరాలు రాసింది. ఎన్నో కలలు కంది ... ఈ శుభవార్త మీకు తెలపాలని ప్రయత్నించింది.. కాని వీలుపడలేదు. మీరు హఠాత్తుగా విశాఖపట్టణం నుండి హైదరాబాదుకు ట్రాన్స్ ఫర్ పోయారు—"

అంతలో నర్సు టకటక బూట్లు చప్పుడు చేసుకుంటూ వచ్చి "సుధాదేవిగార్ని చూడవచ్చు" అంది.

* * *

తప్పు చేసిన వాడిలా స్టూల్ మీద కూర్చున్నాడు దివాకర్.

"అమ్మా.. సుధా. అమ్మా." అంటూ సుధ చేతులు స్పృశించాడు దివాకర్. బలహీనంగా కళ్ళు విప్పింది సుధ.

"అన్నయ్యా.. వచ్చావా ?" ఆమె నేత్రాలు ఆనందాశ్రువులతో నిండాయి

"వచ్చానమ్మా. వచ్చాను—" అన్నాడు కన్నీరు తుడుచుకుంటూ..

"నన్ను క్షమించు అన్నయ్యా—" అందామె బలహీనంగా.

"నిన్ను నేను క్షమించినా నన్ను క్షమించడు భగవంతుడు.."

"అన్నయ్యా నువ్వలా అనకన్నయ్యా "

ఒక బస్సులో వెనుక సీటులోని 28ఏళ్ళ యువకుడు ముందు సీటులోని 25 సంవత్సరముల తల వెంట్రుకలు నెరసిన యువకుణ్ణి చూసి ముసలివాడనే భావనతో:

"ఇది ఏవూరండి తాతగారూ !"

"ఇది మైదుకూరన్నయ్యా!"

ఆశీర్వాదం (కడప)

"మీరెక్కువ శ్రమ తీసుకోకూడదమ్మా.. విశ్రాంతి తీసుకోవాలి—" అంది నర్సు.

"సుధా, సంతోషంగా ఉండమ్మా. ఇక కలత లన్నీ తీరిపోతాయి.... మనకు మంచి రోజులు వస్తాయి—"

"సుధా. మీ అన్నయ్య చాలా మారిపోయాడు" అన్నాడు సుకుమార్ అతని నేత్రాలు మెరుస్తున్నాయి.

"ఏమండీ బాబు ఎలా ఉన్నాడు ?"

"అంతా వాళ్ళ మావయ్య పోలిక—" అన్నాడు సుకుమార్ నవ్వుతూ

"నేను అదే అనుకున్నాను. కాని అన్నయ్య బాధ పడతాడని—"

"అదేమిటమ్మా అలా అంటావు. మేనమామ పోలికలు రాకుండా ఎక్కడికి పోతాయి ? నా పోలికలు వచ్చినా, నా గుణాలు రాకపోతే అదృష్ట వంతుడే—" అతని కంఠంలో విషాదపు ఛాయ ప్రతిధ్వనించింది.

"అదేమిటన్నయ్యా అలా అంటావు నువ్వు వస్తావని కలలో కూడా అనుకోలేదు. కాని నా బాబు అదృష్టవంతుడు"

"మేము మీకు టెలిగ్రాం ఇద్దామనుకున్నాము. కాని మీ హైదరాబాదు ఎడ్రస్ తెలియదు. అందుకే వూరుకున్నాము కాని భగవంతుడు మిమ్మల్ని రప్పించాడు—" అన్నాడు కృతజ్ఞతా పూర్వక స్వరంతో సుకుమార్

"అయితే మీరు నాకు టెలిగ్రాం ఇవ్వలేదూ" అంటూ లేచి నిల్చున్నాడు దివాకర్. రెండుక్షణాలు నిశ్శబ్దం తాండవించింది.

"అప్పుడే వెళ్ళిపోతున్నావా అన్నయ్యా—" అంది సుధ బాధగా.

"అయితే ఈ టెలిగ్రాం ఎవరు ఇచ్చారు—" అంటూ జేబులోంచి టెలిగ్రాం తీశాడు దివాకర్ అతని మొహంపై రంగులు మారాయి టెలిగ్రాం పరిశీలించినపిదప, సుకుమార్ ఏదో స్ఫురించినట్లు "మీ ఎడ్రస్ ఏమిటి బావ—" అని అడిగాడు. చెప్పాడు దివాకర్

"క్షమించండి.. అయితే మా బావకని ఇచ్చిన టెలిగ్రాం మీకు అందిందన్న మాట.. ." అంటూ ఒక ఆగంతకుడు ప్రవేశించాడు ఆశ్చర్యంగా శ్రోతలందరు విస్తుపోయారు

"క్షమించండి మీ సంభాషణ గత కొద్ది నిమిషాల నుండి వింటున్నాను విన్న పాయింటాలు—" మధుసూధనం ఆగాడు.

"అవునురా మధూ నువ్వు చెప్పిన ఎడ్రస్ కు ఇచ్చాను." అన్నాడు సుకుమార్ సుధ ప్రశ్నార్థకంగా చూసి ముగిలిపోయింది.

"ఇక నన్ను చెప్పనియ్యండి ఆ ఇంట్లో నిన్ననే నేను ప్రవేశించాను. మీ బావగారి పేరు, నా పేరు ఒకటి అవడం, ఒకే ఇంట్లో ఉండడం వల్ల ఈ పొరపాటు సంభవించింది."

"అయితే చాలా అన్యాయం జరిగిందే" గత కొద్ది గంటల క్రితం జరిగిన సంఘటన దివాకర్ స్మృతి పథంలో మెదిలింది..

"అన్యాయం ఏమి జరగలేదు మొన్ననే మా బావ ఆ ఇల్లు ఖాళీ చేసి మద్రాసు వెళ్ళాడు"

అర్థం కానట్లు అందరు మధు కేసి చూశారు.

"మా బావ నా మీద దావా వేశాడు కుమార్. దావా వేశాడు.. ఇప్పుడే నోటీసు అందింది—"

"ఎందుకు వేశాడండి—" అన్నాడు ఆసాంతం చింతగా దివాకర్

"మామయ్య పోతూపోతూ దుర్వ్యసనాలకు నిలయమైన కొడుకుకు సగం, కూతురుకి సగం ఆస్తి రాసి పోయాడు"

శూన్యంలోకి చూస్తూ తిరిగి చెప్పసాగాడు మధుసూధనం.

"ఈ పెద్ద ఆస్తి అనేక తగవులాటలకు దారి తీసింది. తన ఆస్తి మొత్తం తగలేశాడు భార్యను వదిలివేశాడు చెల్లెల్ని ఆస్తి కోసం వేధించసాగాడు. కాని నేను ఒప్పుకోలేదు. ఆస్తిని దుర్వినియోగం చేయడం ఇష్టంలేదు. అసలే ఒడి దొంగిపోయింది. పైగా ఈ పరిస్థితులు బాగా ఆమెపై పనిచేశాయి. ఆమెకు అన్నయ్యంటే పల్లమాలిన అనురాగం ప్రేమ. అందుకే చివరి ఘడియల్లో కూడా అన్నయ్యను తలుచుకొంది"

ఇప్పుడు మధుసూధనం కళ్ళల్లో నీరులేదు.

"చూడండి.. కొంతమంది మనుష్యుల్లా పుట్టి జంతువుల్లా జీవిస్తారు.. వాళ్ళను జంతువులతో పోల్చకూడదు.. వాళ్ళు మరణించిన వాళ్ళుగా భావించాలి. వాళ్ళకు అభిమానాలు ప్రేమలు ఉండవు.. వాళ్ళ మాట, దోవతప్ప ఇంకోళ్ళ మాటకు విలువ ఇవ్వరు—"

అతని కంఠం గాద్గదిక మయింది.

మరణించని మానవుడు


"కొంత మంది ఎవరు లేక పోయినా బ్రతుకుతారు. కొంత మంది తమవారిలో ఏ ఒక్కరు లేక పోయినా బ్రతకలేరు."

మధుసూధనం లేచాడు. సుకుమార్ అతనిని వెంబడించాడు. ఇద్దరు ఏదో మాట్లాడుకుంటు న్నారు...

దివాకర్, సుధ చెయ్యి గట్టిగా పట్టుకుంటూ..

"నేను మరణించలేదమ్మా.. ఈ మానవుడు మరణించలేదు.. నేను మరణించని మానవుడ నమ్మా.." అంటున్నాడు విషాదంగా. సుధా సంతోషంగా కళ్ళు మూసుకుంది. ★





"ఆశాజీవులు" ఒక సన్నివేశం. కుమారి రమ, శ్రీయుతులు గురుప్రసాద్‌రావు, గోపాల్, పరంధాం, సూర్యనారాయణ యిందులో ఉన్నారు.

చక్కని ఇతివృత్తంతో కూడిన 'ఆశాజీవులు' నాటక ప్రదర్శనం

వెంకటేశ్వరయూనిట్ (మద్రాసు) వారు ఇటీవల స్థానిక సెయింట్ మేరీస్ హాల్లో "ఆశాజీవులు" అనే సాంఘిక నాటకాన్ని సర్వజనామోదకరంగా ప్రదర్శించారు.

ఈ నాటకంలో శ్రీయుతులు పి. పరంధాం, కె. గోపాల్, కె. వి. జయచంద్ర, ఎస్. కృష్ణమూర్తి, కె. గురుప్రసాదరావు, పి. డి. యస్. రామయ్య, దామోదరరావు, సంజీవి, సూర్యనారాయణ, రామకృష్ణ, కుమారి యల్. రమాదేవి, దుర్గాదేవి, అన్నపూర్ణ నటించారు.

ఆశాజీవిగా జీవిస్తూ తమ్ముడిపై ఎన్నో ఆశలుంచుకుని తన స్వార్థం చూసుకోకుండా డాక్టరీ చెప్పిస్తుంటాడు అభిరాం. సీతారామయ్య కలిగినవాడు, పలుకుబడి గల పెద్ద. ఆయన దగ్గర చిన్న ఉద్యోగం చేస్తుంటాడు అభిరాం. సీతారామయ్య కుమార్తె నిర్మల, అభిరాం తమ్ముడు భాస్కర్ పరస్పరం ప్రేమించుకుంటారు. సీతారామయ్య మేనల్లుడు జూదరి, త్రాగుబోతు, జులాయి అయిన రంగరాజు నిర్మలను తనదాన్నిగా చేసుకొని ఆస్తికంతకూ వారసుడవ్వాలనే దురుద్దేశంతో ఉంటాడు. పట్నంలో లీల అనే ఒక అమ్మాయితో కూడా సంబంధం పెట్టుకుంటాడు. ఆస్తిని హస్తగతం చేసుకోవాలనుకున్న రంగరాజుకు నిర్మలా, భాస్కర్‌ల ప్రేమగాథ తెలుస్తుంది. రంగరాజు పన్నిన పన్నాగంతో పతనమైపోయి, బుద్ధి చెప్పబోని వచ్చిన అన్నకు చెంప దెబ్బను బహుమానంగా ఇచ్చి పంపుతాడు. భాస్కర్ అలా అవమానించబడిన అభిరామం నిర్మలకు భాస్కర్ పరిస్థితి ఏ విధంగా ఉందో చెప్తాడు రంగరాజు. నిర్మల మనస్సు క్షోభిస్తుంది. వేరుదారి లేక బావతో వివాహానికి నిర్మల అంగీకరిస్తుంది. రంగరాజు పెళ్ళి శుభలేఖ లీల కంటబడుతుంది. ఆమె దెబ్బతిన్న పులిలా రంగరాజు మీద విరుచుకుపడి పోలీసులకి రిపోర్టు చేస్తానని బెదిరిస్తుంది. భాస్కరాన్ని వివాహం చేసుకోమని సలహాయిస్తాడు. భాస్కర్‌తో తాను చేసిందంతా నటనేనని నవ్వ చెప్పచూస్తుంది. కాని రంగరాజు వినిపించుకోకుండా ఆమెను తిరస్కరిస్తాడు. ఆవేశంతో తనని చంపమంటూ రంగరాజు చేతిలోని పిస్టల్ పేలేటట్లు చేస్తుంది. రంగరాజు పారిపోతాడు. తర్వాత వచ్చి భాస్కర్‌తో జరిగిన విషయమంతా చెప్పి ఇంతవరకూ సోదరునిగా భావించినట్లు చెప్తుంది.

ఈ సంఘటనతో భాస్కర్ మనసు వికలమవుతుంది. యదార్థాన్ని యెరిగింపి రంగరాజు బారి నుండి నిర్మలను రక్షించాలని, భాస్కర్ నిర్మల వద్దకు వస్తాడు. నిర్మలతో రంగరాజు ఖూనీకోరని చెప్తాడు. రంగరాజు కాదని బుకాయిస్తాడు. చివరికి సీతారామయ్య వచ్చి ఇనస్పెక్టర్ ఖూనీ చేసి వెళ్తున్న ఇంటి దొంగ రంగరాజుని పట్టుకుంటాడు. అనంతరం పోలీసులు వచ్చి పాత కధంతా బయట పెట్టి రంగరాజు చేతులకి బేడీలు తగిలిస్తారు. సీతారామయ్యగారు నిర్మలా భాస్కర్‌ల చేతులు కలపటంతో కథ సుఖాంత మవుతుంది.

నటీ నటులందరూ తమతమ పాత్రల నర్థం చేసుకొని సమర్థవంతంగ నటించారు. హీరోగా శ్రీ పరంధాం, హీరోయిన్‌గా కుమారి రమల నటన సహజంగా ఉంది. విలన్‌గా శ్రీ కె. గోపాల్ నటన, వాంప్‌గా కుమారి దుర్గాదేవి నటన హర్షణీయంగా ఉంది. సీతారామయ్యగా శ్రీ గురుప్రసాద్ హుందాగా నటించారు. శ్రీయుతులు కె. వి. జయ [illegible] ను గమనించకుండా చేశారు. అభిరాం కుమార్తెగా చిల్డ్ [illegible] నటన ముచ్చటగా ఉంది. శ్రీ దామోదరరావు [illegible] పాత్రకు సరిపోయారు. మిగిలినవారు వారివారి పాత్రోచితంగా నటించారు.

ఈ ప్రదర్శనకి సినీ దర్శకులు శ్రీ సి. యస్. రావు అధ్యక్షత వహించారు. సినీతారలు కుమారి శారద, శ్రీ హరనాథ్‌లు ప్రదర్శనకి హాజరయ్యారు.

నాటకంమధ్యలో అధ్యక్షులను, విశిష్టాతిథులను వేదికపై కాహ్వానించి ప్రేక్షకులకి పరిచయంచేశారు.

శ్రీ సి. యస్. రావు మాట్లాడుతూ, సినిమారంగ నాటకరంగంపై [illegible] విషయానికి సమాధానం చెప్తూ, నాటకరంగం సినిమారంగానికి తండ్రిలాంటిదని, తండ్రి ఎప్పుడూ తనకంటె తన కొడుకు గొప్పవాడు కావాలని ఆశిస్తాడని, కుమారుని చేతిలో ఓడిపోవాలని ఆ ఘాడు రావాలనే మనసులో కోరుకున్నాడని చెప్పి నాటకరంగానికి, సినీ కళాకారులు ఏవిధంగా తోడ్పడుతున్నదీ, సహాయ సానుభూతుల నందజేస్తున్నదీ తెల్పుతూ చక్కగా ఉపన్యసించారు. యువనటుడు శ్రీ హరనాథ్ మాట్లాడుతూ తనకు నాటక కళపై ఉన్న మక్కువ ఎక్కువేనని, కాని మద్రాసులో తెలుగు నాటకాలాడితే డబ్బులు రావని, తెలుగు నాటక రంగానికి కిక్కడ అదో శాపమని, ప్రేక్షకులు నిండుగా ఉంటేగాని నటీనటులు ఉత్సాహంగా నటించలేరని చెప్పారు. నటి కుమారి శారద ప్రేక్షకులకు, తను నాహ్వానించిన యూనిట్ వారికి కృతజ్ఞతలను తెలిపింది.

ఈ నాటకానికి దర్శకత్వం: శ్రీయుతులు చిట్టిబాబు-భక్తవత్సలం, సంగీతం: శ్రీ కె. వి. జయచంద్ర, రచయిత: శ్రీ పి. డి. యస్. రామయ్య. భవిష్యత్తులో వీరింకా కృషిచేసి ఇంకా మంచినాటకాల్ని ప్రేక్షకులకు అందించగలరని ఆశించవచ్చు.

—మాధవ్★



'పత్రికా' పఠనం ఆమె అలవాటు

కొత్తనటి మణిమాల పరిచయం

మోహన్ కుమార్

అందం, అవయవ సౌష్ఠవం, ఒడ్డూ పొడుగూ ఉండి—అభినయం, హావభావ ప్రకటన తెలిసిన కొత్త తారలు ఇప్పుడు చిత్ర పరిశ్రమకు అవసరం. అలాంటి వారికి నిర్మాతలు మంచి వేషాలు ఇచ్చి ప్రోత్సాహం చూపుతున్నారు కూడా. గతంలో కొత్తవారికి అవకాశాలు కల్పించాలంటే ఎన్నో ఆటంకాలు ఉండేవి. ఇప్పుడు అవేమీ లేక పోగా, పేరు మోసిన నటీనటులే కొత్త తారల పేర్లు సూచిస్తూండడం గమనించదగ్గది. మణిమాలకు మొదట్లో పెద్ద వేషాలు ఇచ్చేందుకు వెనుకాడారు. ప్రస్తుతం శివాజీ గణేశన్‌లాంటి ప్రసిద్ధ నటులు ఆమెను సమర్థిస్తున్నారు.

ఆంధ్రదేశంలో ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లాలో కోకా సాంబశివరావుగారిని ఎరుగనివారు అరుదు. ఆయన కొంతకాలం డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్‌గా పని చేశారు. వారు కర్నూలు జిల్లా ఆలూరులో ఉండగా మణిమాల జన్మించింది. 1945 జనవరి 16 న. మణిమాల అన్న పేరు అపుడు తలిదండ్రులు పెట్టినదే. మధ్యలో మార్చుకున్నదీ, చేర్చుకున్నదీ కాదు.

1950 లో శ్రీ సాంబశివరావు వ్యాపారరీత్యా కుటుంబంతో సహా మద్రాసు వచ్చారు. అప్పటికి మణిమాలకు అయిదోఏడు నిండబడుతున్నది. మద్రాసు వచ్చింతర్వాత సెంట్‌డోమినిక్స్ కాన్వెంటులో చేర్పించారు. చిన్నప్పటినుంచి మణిమాలలో అల్లరి చేష్టలు ఎక్కువ. ఎంత బాగా చదివేదో, అంత అల్లరీ చేస్తూండేది.

మంచి మార్కులు తెచ్చుకుంటూ, క్లాస్ తర్వాత క్లాస్ దాటుతూ ఉపాధ్యాయుల ఆదరాభిమానాలను పొందుతూండేది. కాన్వెంట్‌లో చదువుకునేప్పుడు సంగీతం కూడా నేర్పేవారు. అది రోజులో, తన చదువులో అంత ప్రాధాన్యత వహించకపోయినప్పటికీ దానిమీదకు మనసు మొగ్గింది. సంగీతంతోపాటు నృత్యం అభ్యసించాలనే అభిలాష కూడ అంకురించింది.

మణిమాల నృత్యం మొదట రామమూర్తి గారివద్ద నేర్చుకున్నది. అందులో కొంత నేర్పరి అయినాక పిదప నృత్య సరస్వతివద్ద అభ్యసించింది.



చక్కని రూపు రేఖలు

కాన్వెంట్‌లో ప్రదర్శించే ఆంగ్ల నాటకాలలో పాల్గొంటూ ప్రశంసలు అందుకుంటూండేది. అనేక బహుమతులూ వచ్చినవి.

1960 లో సెంట్‌డోమినిక్స్‌లో మెట్రిక్యులేషన్ పూర్తి చేసింది మణిమాల. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో అరంగేట్రం ఇచ్చింది. ఆ సభకు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు, సాహిత్యవేత్త శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు. మణిమాల అభినయం ఆయనను ముగ్ధుణ్ణి చేసింది. హృదయ పూర్వకంగా చేతులెత్తి ఆశీర్వదించారు.

చిత్రాలలో నటించాలనే కుతూహలం బయలు దేరింది ఆమెలో. మొదట 'షండ్మిపిలుపు' చిత్రం లోను, ఆ తర్వాత 'కులగోత్రాలు'లోను నటించేందుకు అవకాశాలు వచ్చినవి. వాటిలో మణిమాల నటించిందికాని, నటిగా ఆమె స్థిరపడేందుకు ఆ చిత్రాలు దోహదం చేయలేకపోయినవి.

మణిమాలనూ, ఆమెలోని ప్రజ్ఞనూ గుర్తించిన వ్యక్తి—అభ్యుదయ భావాలుగల యువ దర్శకుడు శ్రీ తిలక్ అపుడు ఆయన నిర్మిస్తున్న 'ఈడూ—జోడూ' చిత్రంలో రెండవ నాయికి వేషం ఇచ్చి ప్రోత్సహించడమేగాక, ఎంతో ఉత్సాహం కనపర్చారు.

ఆ చిత్రం నిర్మాణ దశలో ఉండగానే—ప్రఖ్యాత నర్తకి వైజయంతిమాలతో కలిసి టెలివిజన్ చిత్రంలో పాల్గొన్నది. నాట్యాలపై చర్చలతో కూడిన గోష్ఠి. ఆ చిత్రంలో ప్రధానాంశం అభినయమూ, భంగిమలూ అన్న అంశాలపై కూడ అందులో చర్చించారు.

ఈడూ—జోడూ చిత్రం విడుదలానంతరం ప్రేక్షకులనుంచి ఎన్నో ఉత్తరాలు—ఆమె నటనను ప్రశంసిస్తూ వచ్చినవి. ప్రివ్యూ వేసినపుడు చూసిన పెద్దలు కూడ బాగా నటించిందని అభినందించారు. చక్కని నటిగా పైకి రావాలని ఆశీర్వచనాలు పలికారు. వారందరి ఆశీర్వాద బలమే తను ఇవాళ నటిగా స్థిరపడేందుకు తోడ్పడిందని అంటుంది మణిమాల.

చిరుహాసం వెదజల్లే సన్నని పెదవులు, చకచకా వేగంగా తిరిగే పెద్ద కళ్ళు, పరిపుష్టి చెందిన శరీర సౌష్ఠవంతో అందంగా సన్నగా, పొడుగ్గా ఉండే మణిమాల మాట్లాడితే చిన్నపిల్ల మాట్లాడినట్లు ముద్దుగా, చక్కగా పలుకుతుంది.

తెలుగు, ఆంగ్ల, తమిళ, హిందీ భాషలు అనర్గళంగా మాట్లాడుతుంది, వ్రాస్తుంది. ఆమెకు ఇద్దరు సోదరులు. వారిరువురికీ నాట్యంలో ప్రవేశమూ, ప్రజ్ఞా వున్నాయి. మద్రాసు, ఆంధ్ర, ఉత్తర ప్రాంతాల్లో ఇప్పటికి డెబ్భయికి పైగా నృత్య

ప్రదర్శనలో ... రచించిన వ్రాసిన 'పంజరంలో పక్షులు' నాటకంలో ప్రముఖ పాత్ర ధరించి, నటనతో ఆ వేషానికి అందం తీసుకు వచ్చింది.

నేపథ్య గాయని జానకి మామగారైన డాక్టర్ చంద్రశేఖరం గారి వద్ద మోహో యాక్టింగ్ నేర్చుకొని, అందులోనూ ప్రావీణ్యం సంపాయించింది ఈ మధ్య మద్రాసులో "మ్యాచ్ ఫర్ ది బ్లైండ్ అండ్ డెఫ్" వారి సహాయార్థం ఏ. వి. యం. థియేటర్‌లో 'ఉపిక్ ఇట్' అనే ఆంగ్ల నాటకంలో ఏక పాత్రాభినయమూ, 'లార్డ్ హెలెన్ మహ్‌లో'



తీర్చిదిద్దిన విగ్రహం...

మోహో యాక్టింగా చేసి, కొంత విధి ప్రోచేసి ఇచ్చింది మణిమాల

క్రికెట్ మాచ్ అంటే ఎంతో ఇష్టపడుతుంది తీరిక వేళల్లో స్నేహితులతో ఆడుకోవడం, మంచి చిత్రాలు చూడడం, పుస్తకాలు, పత్రికలు చదవడం పట్ల ఎక్కువ ఉత్సాహం కనపర్చుతుంది ప్రస్తుతం ఒక తెలుగు చిత్రంలోను, రెండు తమిళ చిత్రాల్లోను నటిస్తున్నది

అవకాశం ఇస్తే కష్టపడి నటించి ఆ పాత్రకు రాణింపు తీసుకువస్తుంది కుమారి మణిమాల ఆమెకు చలనచిత్ర జగతిలో ఉజ్వల భవిష్యత్తు ఉన్నదనడం అతిశయోక్తి కాదు.

—ఫోటోలు: గంగాధర్.★

సరాగమాల

త్రిలోకినాధమూర్తి శుభ వ్రాసిన ఉత్తరం శ్రద్ధగా చదవటమే కాకుండా నా కోరినట్లు నా రా విమర్శను సహృదయంతోనే చేసినట్లు గ్రహించాను. ఆ తరువాత నాకు కొన్ని ఉత్తరాలు పాఠకులు వ్రాశారు. కొందరు శుభ వ్రాసిన దానిని ఖండిస్తూ, కొందరు సమర్థిస్తూ ఆ ఉత్తరాలన్నిటినీ ప్రచురిస్తే సరాగమాలలో మరొక రెండు వారాలు ఇంకో ప్రసక్తి ఉండటానికి వీల్లేకుండా పోతుంది. కాబట్టి ఆ ప్రయత్నం విరమించాను.

ఇక నేను చెప్పాలనుకొనేది సమాధానం. రెండేళ్ళ క్రిందట ఒకసారి పత్రికాముఖంగానే చెప్పుకున్నట్టే జరిగిందిగాని ఇప్పుడు మళ్ళీ వివరిస్తున్నాను. 'సరాగమాల' కేవలం నా అభిప్రాయాలనే ప్రతిబింబిస్తుంది. ప్రజల అభిరుచిని కాదు. సంగీత శాస్త్రజ్ఞుల నిర్ధారణమూ కాదు. రేడియో సిలోన్ బినాకా గీతమాల నిర్ణయాలూ కాదు. ఈ విషయం గ్రహిస్తే శుభ ఉత్తరంలోని ఆరోపణలు చాలామట్టుకు నిరాధారాలవుతాయి. ఇక కొందరు వ్యక్తులను మాత్రమే పొగడుతున్నానన్నదానికి సమాధానం: నేను ఇంతవరకు విమర్శించని వ్యక్తి భానుమతిగాని బ్రహ్మదేవుడుగాని ఉన్నారని నే ననుకోను. కావలిస్తే పాత పత్రికలను తిరగవేసి చూడండి. వీలారు చూడలేకపోతే నాకు వేరే ఉత్తరం వ్రాయండి. ఫలానా వ్యక్తి గురించి ఎప్పుడు విమర్శనగా వ్రాశారని. తేదీతో సహా ఇచ్చి మీ సందేహ నివృత్తి చేయగలను.

ఇక శుభగారి తక్కిన వ్యాఖ్యానాల సంగతి భానుమతిని విమర్శించిన వేళలు ఉన్నవి. 'విన్నావా' పాట నాకు నచ్చింది. 'కోరంక గూటికి' నచ్చలేదు. దీనిలో అసంబద్ధమేమున్నది? ఒకవేళ వారనుకున్నట్లు ఈ రెండవ పాటే ప్రజాదరణ పొందిన దనుకోండి. అయితేమాత్రం ప్రజాభిప్రాయానికి వ్యతిరేకమయిన అభిప్రాయం నాకు ఉండకూడదా. ఉన్నప్పుడు వెలిబుచ్చకూడదా?

శంకర్జైకిషన్ సంగీతం కల్లబొల్లి సంగీతం అన్నట్లు నాకు గుర్తులేదు కాని ఒక మాట నిజం ఈనాడు వారిని వెనకేసుకొస్తున్న పాఠకు లందరికంటె వారిపైన నాకే ఎక్కువ అభిమానం ఈ అభిమానానికి కారణం వారు ఈనాడు గుప్పిస్తున్న లయ ప్రధాన సంగీతంకాదు 'బర్సాత్' 'జాగ్' పాసి', 'పూజా', 'బసంత్ బహార్', 'దాగ్' 'సీమా', 'మయూర్ పంఖ్', 'పూనమ్', 'కాలీఘటా', 'కట్‌పుత్లీ', 'ఆవారా' చిత్రాల్లో వారు సమకూర్చిన మధుర సంగీతం అదే వారి శక్తి సామర్థ్యాల యెడ నాకు విశేష గౌరవం కలిగించింది

నా ఉద్దేశంలో వారి సంగీతం స్థాయి 'లవ్ మారేజ్' నుంచి దిగజారటోచ్చింది 'ఆస్ కా పంఛీ', 'హరియాలీ ఔర్ రాస్తా', 'జంగ్లీ', 'కిస్మత్ కా ఖేల్', 'అసిల్', 'ఏక్ ఫూల్ చార్ కాంటే' 'రూప్ కీ రాని చోరోంకా రాజా' ఇటువంటి చిత్రాల్లో సంగీతం దిగజారిందనే అభిప్రాయంగా ఉంది. పాత వరుసలు, సందర్భశుద్ధి లేకుండా వాద్య ఘోష్టిలో పాశ్చాత్య పోకడలు ఇంకా వివిధ రకాలైన విన్యాసాలు. వీటన్నిటిలో వెతికితే రెండో మూడో మంచి పాటలు దొరకవచ్చు. నేను కాదనను. నాకు తెలిసినపుడు ఆ మాట వ్రాస్తూనే ఉన్నాను. 'ఏ హీ హై తు సాంఝ్ ఔర్ సవేరా', 'మన్ మోహన్ కృష్ణమురారి' ఈ కోవకు చెందినవే. ఈ రెండు విధాలా సంగీతాభిరుచి కలిగి పరిశీలించాలంటే మరొకటి కూడా ఆలోచించవచ్చు. నేను మొదట చెప్పిన చిత్రాలు విడుదలయి పదేళ్ళపైగా అయింది. మరొక పదేళ్ళ తరువాత రెండవసారి నేను ఉదహరించిన చిత్రాల్లో పాటలను, మొదట ఉదహరించిన చిత్రాల్లో పాటలను విని చూడండి. నా మాటల్లో ఎంత నిజమున్నదో తెలుస్తుంది.

నిజమే ఈనాడు వారి కీర్తి పతాక ఎత్తుగా ఎగురుతున్నది. వారి కున్న ఆర్థిక స్తోమత ఈనాడు ఎవరికీ లేదు. నిజమే. వారి సంగీతం చిత్రం విడుదలవగానే ప్రజాదరణ పొందటంకూడా నిజమే. కాని ఆ పాటలు ప్రజల నోళ్ళలో ఎన్నాళ్ళు ఉంటున్నవి? నిర్మాతల వత్తిళ్ళ దృష్ట్యా అభిరుచులు వారి సంగీతపు స్థాయి దిగజారటానికి కారణం అంటే అది అర్థం లేని సమర్థన. అయితే 'సాంఝ్ ఔర్ సవేరా' లో పాటల రమ్యతకు కారణం హృషీకేశ్ ముఖర్జీ అన్నమాట అయితే కావచ్చుకాని సరాగమాలకు అది అప్రస్తుతం.

అఖరున శుభ వ్రాసిన మాట 'వాస్తవమైన ఔన్నత్యాన్ని, ప్రజాదరణనూ దృష్టిలో పెట్టుకొని' నన్ను రచన సాగించమన్నారు. వాస్తవమైన ఔన్నత్యం ఏది అని నిర్ణయించగల పెద్ద మనుషు లెవరు? నేనా! ప్రజలా! శుభా! ఈ ముగ్గురికీ ఆ సామర్థ్యం ఉండవచ్చు. ఉండక పోవచ్చు. కాని సరాగమాలకు సంబంధించినంత వరకు ఆ విషయ నిర్ణయించేది నేను. నేను వ్రాస్తున్నాను కాబట్టి ఆ అభిప్రాయాలకు బాధ్యుణ్ణి నేను కాబట్టి ఆత్మశుద్ధితో వ్రాస్తున్నాను. వ్రాయగలను అనే నమ్మకం నాకున్నది కాబట్టే.

చివరగా మరొక మాట మంచి పాటలు బాగా పేరు పొందిన వారు పాడినా నేను కొన్నిసార్లు ఉపేక్షించడం జరుగుతుంది చిన్నవారు ఒకే మారిరిగా పాడినా దానిని పొగడటం జరుగుతుంది. ఇది పెద్దవారి ఎడల ఉపేక్ష కాదు చిన్నవారంటే అపేక్ష మాత్రమే వారి గురించి ఎక్కువగా వ్రాస్తే చదువరులలో ఆసక్తి కలుగుతుందని ఇలా ఎక్కువ చేయుటం కూడా మాటికి అయిదు పంక్తులు మాత్రమే అది వారు కొత్తగా ఉన్నపుడే

సరాగమాలంటే ఇంత శ్రద్ధ చూపినందుకు శుభగారికీ, ఈ విషయంపై ఉత్తరాలు వ్రాసి తమ అభిప్రాయాలు వెలిబుచ్చిన ఇతర పాఠకు

[illegible] … అనిపిస్తుంది.

* * *

ఇటీవలం బి ఎన్ రెడ్డి అధ్యక్షతన తిరువళ్ళిక్కేణి తెలుగు మహాజన సమాజపు దశమ వార్షికోత్సవం జరిగింది. అప్పుడు బాలా త్రిపురసుందరి పాట కచ్చేరి జరగటం, ఎన్నాళ్లనుంచో వినాలనుకుంటున్న నాకు అవకాశం లభించటం రెండూ జరిగాయి.

సరాగమాల

బాలాత్రిపురసుందరి ఇరవై ఏళ్ల క్రిందట ప్రఖ్యాత నేపథ్య గాయకి. 'వాల్మీకి' చిత్రంలో గాయత్రిగాను, 'సీతారామజననం'లో అక్కినేని కెదురుగా సీతగాను చిన్న చిన్న భూమికల్లో కూడా నిర్వహించినది.

అవి 'వాల్మీకి' విడుదలయిన రోజులు (మొన్నటి చిత్రం కాదు. ఇరవై ఏళ్ల క్రిందటి) సంగీత [illegible] బాలత్రిపురసుందరి పాడిన 'రామనామము మధుర మధురమే', 'చిలిపికృష్ణ' పాటలు అక్షయ జనాదరణ పొందినవి. ఆ తరువాత 'సీతారామ జననం'లో 'రామలాలి', 'వెడలెను కోదండపాణి', మంగళలో 'రాజా మహారాజా', 'స్వాతంత్ర్యమునన్ను' (ఈ రెండు పాటలూ మాకాలి బందర్ పాడేది) 'తాశీల్దార్'లో 'మురిదాయె కాదా ఈరేయి', 'భార్య సోదరులారా రాదోయి' అనే కంఠాన వినూత్న సౌందర్యంతో అలరారినవి. ఆ తరువాత ఎందుచేతనో ఒక పదిహేనేళ్లు సినిమా ప్రపంచంలో ఈ కంఠం వినపడలేదు. విజయవాడ ఆకాశవాణిలో అప్పుడప్పుడు వ. పా. సా. గీతాలు ఆలపించటం వినబడేది ఆ రోజుల్లో.

మళ్లీ రెండేళ్ల క్రిందట మద్రాసుకి వచ్చిన తరువాత 'సోమవారవ్రత మహాత్మ్యము' అనబడు 'పార్వతి ప్రభావం'లో సత్యారావుతో కలిసి ఒక్క పాట వీధి భాగవతం పద్ధతిలో పాడరు. ఆడపాదడపా 'కాటమరాజుకథ' నాటకానికీ, రేఖా అండ్ మురళి ఆర్ట్సు వారి 'కాళహస్తి మహాత్మ్యా'నికి ఇప్పటిదాకా పాడరు.

మొన్నటి కచ్చేరిలో పాడిన పాటలన్నిటికీ నాకు నచ్చినవి మూడు. (1) మోగిచేసె వేలరా (2) జాగేల జేసేవు నవ మోహనా (3) మనలో మనకే తగవేలరా. మొదటిది పీటూరి రచన. కోదండపాణి సంగీతం. షణ్ముగప్రియ, వసంత, ఖరహరప్రియ రాగాలలో ప్రియరాగమాలిక. రచన జావళీ సరళ స్వరావళితో సుందరమైన సృష్టి యిది. ఈ కోవకు చెందినదే రెండవది. జారుకేసి రాగం. ఈ పాటలో 'తాలికోడి' అన్న దగ్గర బాలా త్రిపురసుందరి కంఠంలో తిరిగిన మలుపు అతి మధురం. మూడవది ఆరుద్ర సెండ్యాల సంయుక్త సృష్టి. కాటమరాజులోనిది. లలిత రాగంలో పాడిన అష్టపది 'రాధికా కృష్ణ' కూడా బాగున్నది. ఏమాత్రం బాగా లేనిది ఒకటే 'ఏమిటి కావలె కోరుకో' ఇటువంటి పాటలు పాడకపోవటమే.

వ. పా. సా. అంటే వడ్లమాని పార్థసారధి. వీరు వ్రాసిన పాటలు ఆకాశవాణిలో చాలా ప్రచారమైనవి. సుగంధీవారి 'గ్రామదేవతలు' చిత్రంలో వారివి రెండు పాటలు ఉన్నవి. వారి రచనే మొన్న బాలత్రిపురసుందరి పాడిన 'హిమము కురిసేవేళ తమము విరిసే వేళ' దీనికింత భావగర్భితంగా వరస చేసినది రాజారాం. అందువలనే ప్రతి పదానికి ఒక వింత అందం చేకూరింది.

ఇన్ని సంవత్సరాల తరువాత కూడ కంఠంలో ఇంత అధికారం ఉండటం మెచ్చుకోదగ్గ విషయమే. ఈ కంఠం మరల సినిమాలలో మెరుపు మెరుస్తుంది ఆశిద్దాం.

వి. ఏ. కె. రంగారావు ★



చిన్నది ఎంతటి సుందరి అయినా, అలంకరణ అన్నిటికంటె ముఖ్యం! పారిస్ నటి లియేన్ డేన్ ఒకానొక రిహార్సల్ కార్యక్రమానికి సంసిద్ధమవుతున్న దృశ్యం ఇది. అలంకరణకు సాయం చేస్తున్న వ్యక్తికూడా నటుడే!

వీరాభిమన్యు

సత్యా స్టూడియోలో రాజలక్ష్మీ ప్రొడక్షన్స్ వారి సెట్లోకి దర్శకులు మధుసూదనరావు గారితో పాటు అడుగు పెట్టేసరికి— నిర్మాతలలో ఒక రైన శ్రీ డూండీ కనిపించి పలుకరించారు.

అభిమన్యుడు వీరమరణం పొందిన తర్వాత అర్జునుడు వచ్చి దుఃఖంతో కుమిలిపోయే హృదయ విదారక దృశ్యాన్ని అత్యంత రమణీయంగా ఆవేశ చిత్రీకరించారు యువదర్శకులు శ్రీ వి మధుసూదనరావు.

ఈ చిత్రంలో ఎన్ టి రామారావు, కాంతారావు, శోభన్‌బాబు, రాజనాల, ధూళిపాళ, సత్యనారాయణ, పద్మనాభం, జూనియర్ ఏ వి సుబ్బారావు, దండమూడి రాజగోపాల్, కె వి యస్ శర్మ, కాంచన, ఎస్ వరలక్ష్మి, జి వరలక్ష్మి మొదలైన వారు నటిస్తున్న ఈ చిత్రానికి సంభాషణలు సముద్రాల రాఘవాచార్య వ్రాశారు. పాటలు : ఆరుద్ర, దాశరథి, కొసరాజు మొదలైన వారు రూపొందించారు. సంగీతం : కె. వి. మహాదేవన్, ఆర్ట్: యస్. కృష్ణారావు, కెమెరా : రవికాంత్, నిర్మాతలు : సుందర్‌లాల్ నహాతా, డూండీ. ఇంతవరకు ఈ చిత్రం పదమూడు రీళ్ళు తయారయింది. ఇన్‌డోర్ షూటింగు దాదాపు పూర్తి అయిందనీ, ఏప్రిల్ ప్రాంతాల్లో విడుదల చేయాలనుకుంటున్నామనీ శ్రీ డూండీ తెలియజేశారు.

శ్రీ కృష్ణపాండవీయం

డిశంబరు 21 నుంచి యన్. ఏ. టి. వారి భారీ పౌరాణికం "శ్రీ కృష్ణపాండవీయం" చిత్ర నిర్మాణం వాహినీ స్టూడియోలో ఆరంభించారు. ఎన్. టి. ఆర్., కె. ఆర్. విజయ ప్రధాన భూమికలు ధరిస్తున్నారు. రచన : సముద్రాల రాఘవాచార్య, సంగీతం : టి. వి. రాజు, కళ : కె. వి. యస్. శర్మ, నృత్యాలు : వెంపటి సత్యం, కెమెరా: రవికాంత్, నిర్మాత : యన్. త్రివిక్రమరావు.

ఆంధ్రమహావిష్ణు కథ

శ్రీ శంభూ ఫిలిమ్స్ వారి "ఆంధ్ర మహావిష్ణు కథ" కు గాను పింగళి నాగేంద్రరావు వ్రాసిన 'జయహే, జయహే, శ్రీకాకుళదేవా' అనే ప్రార్థన గీతం— డిశంబరు 21 న వాహినీ సౌండ్ రికార్డిస్ట్ వి. శివరామ్ రికార్డ్ చేశారు. పి. లీల పాడింది. సంగీత దర్శకుడు పెండ్యాల. వారి చిత్రంలో రాజస్థాన్ నుంచి తెల్లగుర్రం హొకదాన్ని తెప్పించి ప్రవేశ పెడుతున్న విషయం పాఠకులకు విదితమే! ఆ గుర్రం గత నెల 26 న వచ్చింది. శిక్షణ యిప్పిస్తున్నారు. ఫిబ్రవరి మాసం నుంచి షూటింగు ఆరంభం కానున్న యీ చిత్రంలో ఎన్. టి. రామారావు ప్రధాన పాత్రధారి. దర్శకత్వం ఏ. కె. శేఖర్.

రహస్యం

లలితా శివజ్యోతి వారి ఈస్ట్‌మన్ కలర్ చిత్రం "రహస్యం" షూటింగు ఈ నెలలో ఆరంభం కానున్నది. నాగేశ్వరరావు, కాంతారావు, ఎస్. వి. రంగారావు, రమణారెడ్డి మొదలైనవారు నట

చిత్రలహరి

స్తారు మాటలు సదాశివబ్రహ్మం, పాటలు మల్లాది రామకృష్ణశాస్త్రి, సంగీతం ఘంటసాల, కళ టి వి ఎస్ శర్మ, దర్శకుడు వేదాంతం రాఘవయ్య, నిర్మాత ఏ శంకరరెడ్డి హైదరాబాద్ శ్రీ సారథీ స్టూడియోలో ఈ చిత్రనిర్మాణం జరుగుతుంది

* * *

దేవిక కూడా ప్రజ్ఞగల నటే ! మరి తెలుగు చిత్రాలలో ఎందుకు వెనుకబడి పోయిందో తెలియని

[illegible] దర్శకత్వంలో జరుగుతున్నది ఎన్ టి రామారావు, దేవిక, కాంతారావు, ఎస్ వి రంగారావు మొదలైనవారు నటిస్తున్నారు రచన ఆత్రేయ, సంగీతం విశ్వనాథం రామమూర్తి, కెమెరా : ఎల్లప్ప నిర్వహిస్తున్నారు

తోడూ - నీడా

విజయభట్ మూవీస్ వారి "తోడూ—నీడ" షూటింగు కూడ త్వరితగతిన సాగుతున్నది ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వంలో నిర్మింపబడుతున్న ఈ చిత్రంలో భానుమతి, జమున, ఎన్ టి రామారావు ముఖ్య పాత్రధారులు సంభాషణలు జూనియర్ సముద్రాల, పాటలు ఆత్రేయ, సంగీతం కె వి మహాదేవన్



'నిలునామూ'లో గీతాంజలి

విషయం. తమిళ చిత్రరంగంలో సరోజాదేవి, సావిత్రిల తర్వాత దేవికదే అగ్రస్థానం. శివాజీ గణేశన్‌తో యిప్పుడు ఆమెకు ఆరు చిత్రాలకు పైగా ఉన్నాయి.

ఆదర్శగృహిణి పాత్రలు, బరువైన వేషాలు దేవిక చక్కగా పోషించి రక్తి కట్టిస్తుంది. రాణింపు తీసుకువస్తుంది. ఉన్నట్టుండి ఒక్కసారిగా తెలుగు చిత్రాలలో తగ్గిపోయింది ఆమె. ఇప్పుడు జెమినీవారి తెలుగు చిత్రంలో మాత్రమే ఉన్నది. ప్రత్యేకించి దేవిక పాథటిక్ సీన్సులో చక్కని నటన కనపరుస్తుంది. ఎందుకని తెలుగువారు యిలాంటి శక్తి సామర్థ్యంగల నటిని తమ చిత్రాలలో నియోగించుకోవటం లేదో— కారణం అనూహ్యంగా ఉన్నది !

జెమినీవారు— వారి హిందీ చిత్రం "జిందగీ" ఆధారంగా తెలుగులో ఒక చిత్రం నిర్మిస్తున్నారు. దీని

ఆకాశరామన్న

అరవైనాలుగులో చివరిరోజున భారీ ప్రొడక్షన్స్‌వారు కొత్త జానపద చిత్రం "ఆకాశరామన్న" గోల్డెన్ స్టూడియోలో ప్రారంభించారు. ముహూర్తానికి హాజరైన వారిలో పూర్ణా పిక్చర్సు అధినేత శ్రీ కామరాజు, శ్రీ సుబ్బారావు (పూర్ణా నేనేజరు), నటీమణుల్లో గీతాంజలి, ఆమె సోదరి స్వర్ణ, వాణిశ్రీ వీరిగాక మరికొందరు పెద్దలు ఉన్నారు.

విజయావారి 'సత్య హరిశ్చంద్ర' నటకాంచి విలన్ నటుడు రాజనాల వీరబాహు వేషంలో వచ్చి క్లాప్ కొట్టగా— పూర్ణాపిక్చర్స్ అధినేత శ్రీ కామరాజు స్విచ్ ఆన్ చేశారు. శ్రీ వై. వి. రావ్ వారిని పుష్పమాలాలంకృతులను చేశారు.

తొలి షాట్‌లో కాంతారావు, ప్రభాకరరెడ్డి, ఎల్. విజయలక్ష్మి, రాజ్‌బాబు కొందరు సహాయ



'పాండవవనవాసం'లో యన్. టి. రామారావు



'సుమంగళి'లో నాగేశ్వరరావు, సావిత్రి

చిత్రలహరి

నటీనటులు పాల్గొన్నారు. ఉత్తేజపూరితమైన పాట చిత్రీకరణతో షూటింగు ప్రారంభించారు.

ఆ పాట కాక, రికార్డు చేసినది మరొకటి— అంతకుముందు వినిపించారు. 'ఓ చిన్నవాడ ఒక్క మాట, ఉన్నాను చూడవోయి నీ ఎదుట— బొమ్మను నేగాను, పరువాల రెమ్మను' రచన వీటూరిది. మధుర మనోజ్ఞంగా ఉన్న గళం జానకిది. హమ్మింగ్ శ్రీనివాస్‌ది. 'వడుచుదనపు తోటలోని పువ్వును— ఈ భువిలో వెలసిన తొలి నవ్వును' వీటూరి సాహిత్యంలో సౌందర్యం తొణికిస లాడుతున్నది. చక్కటి భావం వెల్లి విరుస్తున్నది. కన్నె తొలి ప్రాయంలోని హృదయం అందంగా చెప్పారు వీటూరి. దానికి చక్కని బాణీ కూర్చి పరిమళం తెచ్చారు కోదండ పాణి.

ఈ చిత్రంలో ఇంకా రాజనాల, రామకృష్ణ, గీతాంజలి, వాణిశ్రీ ఉన్నారు. రాజశ్రీ కథ, మాటలు, పాటలు : వీటూరి, సంగీతం : కోదండ పాణి. నృత్యాలు : చోప్రా : కెమెరా : హెచ్. ఎ. వేణు దర్శకుడు జి. విశ్వనాథం, నిర్వహణ : ఎస్. భావనారాయణ.

ప్రేమించిచూడు

పద్మశ్రీవారి యూనిట్ రెండవ షూటింగ్ షెడ్యూలు కోయంబత్తూరుకు సమీపానికి గల ఆలియార్ డామ వద్ద జరుపుతున్నారు. ఇందులో నాగేశ్వరరావు, జగ్గయ్య, రాజశ్రీ, కాంచన వున్నారు. ఈ పదిరోజుల షూటింగ్ షెడ్యూలుతో యిప్పటికి మొత్తం నాలుగు పాటల చిత్రీకరణ పూర్తి అవుతుంది. ఈ చిత్రంలో యింకా రేలంగి, రావి కొండలరావు, లంకసత్యం, గిరిజ నటిస్తున్నారు.

సంభాషణలు : ముళ్లపూడి వెంకటరమణ, సంగీతము : వేణు, పాటల రచన : ఆత్రేయ, సి. నారాయణరెడ్డి, ఆరుద్ర, ముళ్లపూడి వెంకటరమణ. నృత్యాలు : తంగప్పన్, కెమెరా : పి. ఎల్. రాయ్. దర్శకత్వం : పి. పుల్లయ్య, నిర్మాత : వి. వెంకటేశ్వర్లు. శ్రీఫిలిమ్స్‌వారి ద్వారా యీ చిత్రం ఆంధ్రలో విడుదల అవుతుం

మంగమ్మశపథం

చంచల చేతిలో ఫర్మానా ఉన్నది. ఆమెకు దగ్గరలోనే నర్సయ్య నిలబడి ఉన్నాడు. ఫర్మానా చదివి చంచల అతన్ని లోపలికి తీసుకవెళ్లింది. కుమార్తె వద్దకు అతడు ఆత్రుతగా వస్తూ ''అమ్మా ! మంగమ్మా !'' అన్నాడు.

తండ్రిని చూసి, అవ్యక్తానందంతో ''నాన్నా!'' అంటూ లేచి వెళ్లి అతడిని కౌగలించుకున్నది మంగమ్మ.

నర్సయ్య హృదయం కుదిలిపోతున్నది. కుమార్తె స్థితి చూసి అతడి మనసు కరగి నీరవుతున్నది. ''అమ్మా !'' అన్నాడు.

తండ్రిని యింతకాలానికి తిరిగి చూడగలుగుతున్నందుకు, మంగమ్మకు ఓవేపు విచారమూ, మరోవేపు ఆనందమూ కలుగుతున్నది.

''ఎన్నాళ్లకు చూశాను, నాన్నా ! మళ్లీ ఈ

కన్నెతో చూస్తావా లేదో అని [illegible]
బాగున్నావా నాన్నా !" అడిగింది

"చావురాక, చావలేక ఈ నిర్భాగ్యుడు ఇంకా బతికే ఉన్నాడమ్మా !" ఇంక అంతకన్నా ఎలా చెప్పాలో, తన మనసులోని వేదన ఎలా వివరించాలో—ఆ తండ్రికి అర్థంకాలేదు

"అలా అనకు నాన్నా ! సముదాయించినా, పాయ పడినా—ఈ లోకంలో నీకన్నా నాకెవరున్నారు!" అన్నది మంగమ్మ తండ్రి హృదయాన్ని కలత పెడుతున్నందుకు తనను తనే నిందించుకుంటున్నది

"లేదమ్మా ! అన్నివిధాలా భగవంతుడు నన్ను పరీక్షిస్తున్నాడు తల్లీ" అన్నాడు నరసయ్య

చంచల వారి మాటలన్నీ వింటున్నది ఆమె అక్కడ ఉండి తమ పలుకులు ఆలించడం మంగమ్మకు సుతరామూ యిష్టంలేదు ఏదో మిష మీద ఆమెను లోపలికి పంపితేగాని, తనూ, తండ్రీ మనసు విప్పి మాట్లాడుకునే అవకాశం ఉండదు అందుకనే ఆమెతో 'అమ్మా, చంచలా ! నాన్నకి కొంచెం ఫలహారం తెచ్చిపెడతావా ?" అడిగింది మంగమ్మ.

చంచల తల వూపుతూ బయటికి వెళ్ళింది.

దుఃఖభారంతో కుమిలిపోతున్న నర్సయ్యను చూసి "వూరుకో నాన్నా ! ఆడపిల్ల ఏనాటికైనా కన్నవారికి దూరం కావాల్సిందే ! కనీసం అన్నయినా నీ దగ్గర ఉండి, ఈ కష్టకాలంలో నీకు అండగా ఉంటాడనుకున్నాను" అనది.

అలాంటి అదృష్టం లభిస్తే తనకు అంతకన్న కావలసిన దేమున్నది ? .... ఈ క్షణాన ఈ చింత తన హృదయంలో నిలిచివుండేది కాదు. అందివచ్చిన కొడుకు ఆ తీరయితే, అష్టయిశ్వర్యాలతో సుఖభోగా లనుభవిస్తుం దనుకున్న కుమార్తె స్థితి ఈ తీరున ఉంది. అందుకే అతడి మనసు క్షోభ పడుతున్నది.

"అంతటి అదృష్టమా ? నా బతుకంతా ఎండమావుల్ని వెంటాడటమే మిగిలింది. అందివచ్చిన వాడు ఆతీరు. ఆడపిల్లయినా సుఖపడుతుం దను కుంటే నీ బ్రతుకే కారాగారం అయిపోయింది. భగవంతుడు నా రెండు కళ్ళు పీకివి, రెక్కలు విరచి బ్రతకమంటునాడమ్మా !" అన్నాడు నర్సయ్య.

"బాధపడకు నాన్నా !" అంటూ ఓదార్చ బోయినది మంగమ్మ. కాని, అతడిబాధ చల్లారేదా?..

"ఈ పెద్దతనంలో నాకు మిగిలింది బాధే నమ్మా ! పంతాలకు పోయి నువ్వుని బ్రతుకు పాడు చేసుకున్నావ ?" అదే నర్సయ్యను కలచివేస్తున్న విషయం.

వారికి చేరువలో—చీనుబిజారు నొకటి గోడ లోపలికి పోతూ కనిపించింది మంగమ్మకు. అది చూడగానే మెరుపులాంటి ఆలోచన తట్టిందామెకు. గా మొహం ప్రకాశవంతమైనది. ఉత్సాహం.. తండ్రికి "నాన్నా ! అటు చూడు ఆ చీనుబిజారులు మన యింటికీ, యిక్కడికీ బలాంటి సొరంగం తవ్వించు. బయటపడే బాట దొరికితే—మాట నిలుపుకునే మార్గం అదే దొరుకుతుంది" అన్నది.

నర్సయ్యకు కూడా ఆమె అభిప్రాయం నచ్చింది. అదే మార్గం అనుకుని "బలాన్నా! ప్రభువులిచ్చిన పైకం అంతా వెచ్చించి, సొరంగ మార్గం తవ్విస్తాను అహోరాత్రులు పనిచే సయినా పూర్తి చేయిస్తాను!" అన్నాడు

తండ్రి మొహంలో పట్టుదల, కార్యదీక్ష మంగమ్మకు కనిపించినవి ఇప్పుడామెకు ధీమా వచ్చింది "శపథ నిర్వహణకు అదే తొలి అధ్యాయం" అన్నది, ఆనందంతో మంగమ్మ

—ఈ సన్నివేశం డి వి ఎస్ ప్రొడక్షన్స్‌వారి "మంగమ్మశపథం" చిత్రంలోనిది జమున, ఎన్ టి రామారావు, రాజశ్రీ, ఎల్ విజయలక్ష్మి, రేలంగి, గిరిజ, వాణిశ్రీ, రాజనాల, రమణారెడ్డి, బాలకృష్ణ, అల్లు రామలింగయ్య, మిక్కిలినేని మొదలైనవారు నటిస్తున్న ఈ చిత్రానికి సంభాషణలు సముద్రాల (జూనియర్) సమకూర్చారు గీతాలు సి నారాయణరెడ్డి, కొసరాజు వ్రాశారు సంగీతం టి వి రాజు, కళ తోట, నృత్యాలు వెంపటి సత్యం, ఎడిటింగ్ జి డి జోషి, ప్రొడక్షన్ ఇన్‌ఛార్జి ఎన్ చిట్టిబాబు, కెమెరా అర్ సంపత్, దర్శకత్వం బి. విఠలాచార్య, నిర్మాత డి. వి ఎస్ రాజు

* * *

గీతాంజలి చక్కని నటి వేషాన్ని అర్థం చేసుకుని పాత్రపోషణ చేస్తుంది అందుకనే ఆమె పైకి వచ్చింది. గీతాంజలి యిప్పుడు ఎల్ వి. ప్రసాద్‌గారి ఈస్ట్‌మన్ కలర్ చిత్రం "ఇద్దరు" లో కథానాయిక భూమిక పోషించుచున్నది తన నటనా ప్రాభవంచేత తమిళ నిర్మాతల దృష్టిని కూడా ఆకర్షించింది శాంతి పిక్చర్స్‌వారు నిర్మించు తున్న చిత్రంలో ఎం జి ఆర్ ప్రక్కన నాయికగా నటిస్తున్నది హిందీ చిత్రాలు మూడింటిలో నటిస్తున్నది అవి బాబా భాయ్ మిస్త్రీ దర్శకత్వంలో తయారవుతున్నవి సెట్‌మీద నటించబోయే సన్నివేశానికి ముందుగా ఇంటివద్ద రిహార్సల్ చేసుకుంటుంది గీతాంజలి సంభాషణలు చెప్పడంలో చక్కని నేర్పు కనపరుస్తుంది దర్పం, ఆడంబరంలేని కొద్దిమంది తారల్లో గీతాంజలి కూడా ఉన్నది అందువలనే అతి కాలంలో పైకి



విశాఖపట్టణంలో అక్కడి రచయితల సంఘం ఆధ్వర్యాన జరిగిన నృత్య ప్రదర్శనలో శ్రీ కోరాడ నరసింహారావు, కుమారి రాణి

చిత్రలహరి

రాగలిగింది. ఆలయా ఫిలిమ్స్‌వారి "పిలుపాపా" చిత్రంలో ఆమెకు కొత్త గెటప్ యిచ్చారు. దర్శకులు కె. హేమాంబరధరరావు. ఆమె నటించిన చిత్రాలన్నిటికన్నా— ఈ చిత్రంలో ఆమె పాత్రకు హెచ్చు ప్రత్యేకత, విశిష్టత ఉన్నవి. నటనతో పాటు గీతాంజలికి చక్కని అభిరుచి కూడా ఉన్నది. తీరికవేళల్లో మంచి సాహిత్యం చదువుతుంది.

సీతారాం

రిపబ్లిక్ అధినేత శ్రీ పి. సీతారాం పత్రికా రచయితగా, కథకునిగా, చక్కని ఫొటోగ్రాఫరుగా విశేష అనుభవం ఉన్న వ్యక్తి. ఆయన తీసిన ఎన్నో ఫొటోలు గతంలో ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఇన్‌సైడ్ కవర్లలో వచ్చినవి. ఫిల్మ్ క్రిటిక్‌గా ఆయన జీవితం ఆరంభమయినది. బొబ్బిలి యుద్ధం చిత్రంతో సీతారాం దర్శకుడిగా కూడ రాణించారు. ఆయన దర్శకత్వం వహించిన తొలి చిత్రం యిది. 'బొబ్బిలి' లాంటి చారిత్రక అంశాన్ని చిత్రంగా నిర్మించబూనడమే సాహసం! ఆ సాహసానికి బుద్ధికుశలతను జోడించి చక్కని ప్రమాణాలతో చిత్రం తీయడం, చెప్పడం—సీతారాం దర్శకత్వపు విలువలకు, ప్రతిభాసంపత్తికి గీటురాళ్లు. బొబ్బిలియుద్ధం ఆయన దర్శకత్వం వహించిన తొలి చిత్రమే గాదు, నటుడిగా వేషం వేసిన తొలి చిత్రం కూడా. వెంగళరాయుని భూమికలో జీవించి, ఆంధ్ర ప్రజల ఆదరాభిమానాలను అందుకున్నారు.

ఇప్పుడు శ్రీ సీతారాం ఒక షోక్ రొమాంటిక్ కాస్ట్యూమ్ చిత్రం నిర్మించే ప్రయత్నాలలో ఉన్నారు. కథమీద ఆలోచన జరుపుతున్నారు. సత్యం, శివం, సుందరం అనే చిత్రం తా మిప్పుడు తీయబోవుటంలేదని, అసలు నిర్మించే ఉద్దేశం కూడ లేదని చెప్పారు సీతారాం. వెనక రెండేళ్లకు ముందు ఆ సబ్జెక్టు గురించి అనుకున్నామని, ఈలోగా ఆ కథ హిందీ చిత్రం ఒకటి వచ్చేసిందని— అందువల్ల విరమించుకోవడం జరిగిందని అన్నారు.


ఇప్పుడు నిర్మించబోయే జానపదం— మామూలు జానపద చిత్రాల వరవడిలో గాక, ఒక నవ్య పంథాలో తీయదలచినట్లు చెప్పారు సీతారాం.

'సెఫైర్'

థియేటర్ చక్కనిదైతే అక్కడ చిత్రాలన్నీ ఆనందంగాను, హాయిగాను చూడగలుగుతామన్నది నిర్వివాదం. ఈసూత్రం మద్రాసులోని 'సెఫైర్‌కు' చక్కగా వర్తిస్తుంది.

'సెఫైర్' సికంపీ ఎయిర్‌కండిషన్డ్ థియేటర్‌లో యీనాడు ప్రపంచ ఖ్యాతిపొందిన 'క్లియోపాత్రా' ప్రదర్శించబడుతోంది. ఈ సంచికపైన కనిపించే ముఖచిత్రం కూడా 'క్లియోపాత్రా'దే!

మోహన్‌కుమార్ ★



మీకు నమ్మకం ఉందా?
CINTHOL
గోద్రెజ్ సబ్బులలో మేలైన దానిపేరు

సేవింగ్స్ బ్యాంక్ ఖాతా మొదలుపెట్టండి



నేషనల్ అండ్ గ్రిండ్లేస్

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్‌లో సేవింగ్స్ బ్యాంక్ ఖాతా ప్రారంభించడం అతి తేలిక. ఇందుకు అయిదే అయిదు రూపాయలు చాలు. దీనికి సాలీనా నూటికి 3 రూపాయలు వడ్డీ లభిస్తుంది.


నేడే మీకు సమీపంలోగల స్థానిక బ్రాంచికి వెళ్ళి పూర్తి వివరాలు తెలుసుకోండి. మీ బ్యాంకింగ్ సమస్యలు ఎలాంటివి అయినా సమర్థవంతంగా, సాదరంగా మీ సమస్యలు పరిష్కరించేవారు మీకు స్వాగతమిస్తారు.

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్ లిమిటెడ్

యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇన్‌కార్పొరేట్ చేయబడింది • మెంబర్ల బాధ్యత పరిమితం

బ్రాంచీలు: మద్రాసు: 3, నార్త్ బీచ్ రోడ్డు: 378 నేతాజీ సుభాష్ చంద్రబోస్ రోడ్డు. (లాయిడ్స్ బ్రాంచి); 8, ఆర్మీనియన్ స్ట్రీట్; 158, మౌంట్ రోడ్డు. హైదరాబాద్: అబీద్ రోడ్.

NGB.57 TEL



శ్రీ మొక్కపాటి నాగేశ్వరరావు

జనవరి 5 వ తేదీ అడయారు ఆంధ్ర మహిళా సభ కట్టడంలో ప్రముఖ వైణికులు శ్రీ మొక్కపాటి నాగేశ్వరరావుగారు కచ్చేరీ చేశారు. శ్రీ నాగేశ్వరరావు గారు వసంతవాడలో పుట్టారు, సంగీతం శ్రీ జొహతా రాజారావుగారివద్దా, మద్రాసు కర్ణాటక సంగీత కళాశాలలో శ్రీయుతులు శివానందం, కల్యాణకృష్ణ భాగవతార్, నారాయణ అయ్యంగార్ల వద్ద నేర్చుకున్నారు.

మద్రాసులో వీరివద్ద ఎందరో విదేశీయులు కర్ణాటక సంగీతాభ్యాసం చేస్తున్నారు. త్వరలోవిదేశాలకు పర్యటించి అక్కడ కచ్చేరీలు చేయబోతున్నారు

వేల్పులకు మార్పులు...

31 వ పేజీ తరువాయి

అచల, అవ్యయ, అనే పేర్లు వచ్చేయి. కాని వేదాల్ని పౌరుషేయాలుగా అంగీకరించినట్లయితే వేదకాలానికి ముందునుంచి ఉన్న లింగానికి, వేదాల్లో చెప్పబడిన యూపస్తంభం కారణం కాజాలదు.

సర్వాంతర్యామి అయిన భగవంతునికి ఒక రూపం అంటూ లేనందున అతనిని లింగరూపంలో కొలిచేరనీ, తరువాత యీ భావనే పురుష సూక్తంలోని సహస్రశీర్షా పురుషః సహస్రాక్ష స్సహస్రపాత్ అనే వర్ణనకు దారితీసినదని మరికొందరి అభిప్రాయం. లింగావిర్భావాన్ని గురించి చెప్పిన పురాణాలు—

శివపురాణం-

బ్రహ్మ, విష్ణువులు పరబ్రహ్మాయుగురించి ఓంకారము జపం చేయుగా, ఈశ్వరుడు వారలకు లింగరూపమున ప్రత్యక్షమయ్యెను. లింగ పూజా విధానము, ఫలితము కూడా ఇందు వివరింపబడినాయి.

స్కాందపురాణం-

ఈశ్వరుడు సుందర పురుషాకృతితో దిగంబరుడై దారుకా వనమందు తిరుగుచూ, మునిపత్నుల మనస్సులను చలింపజేయుగా, అప్పుడు మునులు లింగరూపములోనే ఉండమని శపించిరి. అంతట శివుడు తేజోలింగాకారమున ఆవిర్భవింపగా బ్రహ్మ, విష్ణు ఇంద్రాదులు లింగరూపములో ఉన్న శివుని పూజించిరి.

బ్రహ్మ, విష్ణువులు ఎవరికివారు తామే గొప్ప వారమని వివాదపడుచుండగా వారి మధ్యను ఈశ్వరుడు జ్యోతిర్లింగాకారముతో ప్రత్యక్షమయి నట్లు బ్రహ్మాండ పురాణంలో చెప్పబడింది. విష్ణువు, బ్రహ్మ జ్యోతిర్లింగముయొక్క ఆద్యంతాలు తెలిసికొనుటకు ప్రయత్నించుట శివుడు బ్రహ్మయొక్క శిరస్సు ఛేదించుట మొదలైన ఉపాఖ్యానాలు ఎన్నో ఉన్నాయి కాని స్థలాభావం చేత వాటిని ఉదహరించలేదు. (సశేషం)

[వ్యాసంతో బాటువేసిన చిత్రం: ముఖలింగం]



Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6&7 Thambuchetty Street Madras-1. Phone: 29766 & 23713. Chief Editor S. Sambhu Prasad.



అందానికి అలంకరణ దోహదం —ప్రభాకర్ మహోధిక్

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

